ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 212 పేజీలు : 10+4 వెల : 6.50



ఫ్యాక్టరీలో విషవాయువులు: ఐదుగురి మృతి 5లో

కర్ణాటకలో 'గృహలక్ష్మి' అమలు




రక్షాబంధన్ సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీకి రాఖీ కడుతున్న చిన్నారి

## బ్లూ మూన్.. సూపర్ మూన్




### ఆకాశంలో మరో అద్భుతం

ఒకే రోజు కనిపించిన అపురూప దృశ్యం మళ్లీ పద్నాలుగేళ్ల తరువాతే..

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఇప్పటి వరకు సూపర్ మూన్, బ్లడ్ మూన్, స్ట్రాబెరీ మూన్‌ల పేరిట నిండు పౌర్ణమి రోజున చంద్రుడు భిన్నంగా కనిపించడం గత ఏడాది పలుమార్లు చూశాం. కానీ బుధవారం నాటి అధిక శ్రావణమాస పౌర్ణమి రోజున బ్లూ మూన్‌తో పాటు సూపర్ బ్లూ మూన్ రూపంలో చంద్రుడు మరింత ప్రకాశవంతంగా, పెద్దదిగా కనువిందు చేశాడు. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ అరుదైన దృశ్యం కనువిందు చేసింది. సాయంత్రం ఆరు గంటల సమయంలోనే పౌర్ణమి చంద్రుడు ఆకాశంలో దేదీపమానంగా వెలుగులు చిమ్ముతూ కానవచ్చాడు. ఇంతకు బ్లూ మూన్, సూపర్ మూన్ అంటే ఏమిటో ఒకసారి పరిశీలిస్తే...సూపర్ మూన్ అంటే చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు, కాస్త నీలం రంగులో సాధారణం కంటే 14 శాతం పెద్ద దిగా 40 శాతం ప్రకాశవంతంగా కనువిందు చేస్తాడు. ఈ నెలలో రెండు ≫2

# 'గులాబీ'లో గుబులు!





## కాక రేపుతున్న 'ముందస్తు' జాబితా

### పలు సీట్ల విషయంలో తొలగని అనుమానాలు

### అభ్యర్థులను మార్చాలని డిమాండ్లు

### అసమ్మతిని ఆర్పేందుకు అగ్రనేతల యత్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు30:** తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం సిఎం కెసిఆర్ ముందుగానే బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం రాష్ట్రంలో టికెట్ల విషయం కాక రేపుతోంది. అధికార బిఆర్ఎస్ అసమ్మతి జ్వాలలు తీవ్ర స్థాయికి చేరాయి. మూడు ప్రధాన రాజకీయ పార్టీల్లోనూ వేడి పుట్టిస్తోంది. బిఆర్ఎస్‌లో దక్కని ఆశావాహులు అసమ్మతి రాగం ఎత్తుకున్నారు. మరికొందరు నేతలు ఏకంగా పార్టీ నుంచి జంప్ అవుతున్నారు. ఇంకొందరు అభ్యర్థుల విషయంలో స్థానికంగా కేడర్ నుంచి అసమ్మతి రేగుతోంది. టిక్కెట్లు రాని బాధ మరోలా ఉంటే, టిక్కెట్లు వచ్చిన వారిలో కొంత మంది స్థానికనేతల వ్యతిరేకత కారణంగా ఆందోళన చెందుతున్నారు. ముందస్తు టిక్కెట్ల ఖరారు మంచి జరిగిందా? లేదా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. టికెట్ లభించని ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ టికెట్‌రాకపోయినా తాను ప్రజా క్షేత్రంలోనే ఉంటానని స్పష్టం చేశారు. ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం ఉందని, ఎవరో వచ్చి ఏదో చేస్తారని అంతా అనుకుంటున్నారని, ఎవరూ రారని,ఏమీ జరగదని, నాపని ఇప్పుడేఅయిపోయిందని భావించకూడదన్నారు. ఎమ్మెల్యే రాజయ్య బుధవారం లింగాలఘనపురం మండలంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు. అయితే చెక్కులపంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్‌కు చెందిన నేతలు హాజరు కాలేదు. ఈనేపథ్యంలో నేతలతీరుపై రాజయ్య అవేదన వ్యక్తం చేశారు.

**నాగార్జునసాగర్‌లో బిఆర్ఎస్‌లో అసమ్మతి**


నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సిట్టింగ్‌లకు టిక్కెట్లు ఇవ్వడంతో స్థానిక నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నియమాకాన్ని వెనక్కి తీసుకోవాలని వాదిస్తున్నారు. ఎమ్మెల్యే నోముల భగత్‌పై అసంతృప్తి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. నాగార్జున సాగర్ సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చాలని స్థానిక బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల్లో,నాయకుల్లో ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తండ్రి పేరుతో ఎమ్మెల్యేగా గెలిచారని, ఆయనకు కార్యకర్తలతో ఎలా మాట్లాడాలనేది కూడా తెలియదని ఎమ్మెల్యే టికెట్ ఆశావాహి మన్నెం రంజిత్ విమర్శించారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో కొట్లాటలు జరుగుతున్నాయని, సమస్యలను పరిష్కరించడంలో నోముల భగత్ విఫలమయ్యారని అన్నారు. ఆయన వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని దుయ్యబట్టారు. సమస్యలను పరిష్కరించడంలో నోముల భగత్ విఫలమయ్యారని పేర్కొన్నారు. భగత్‌ను మార్చకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థిని ≫2

## 'ఇండియా' కన్వీనర్‌గా మల్లికార్జున్‌ఖర్గే!

### నేడు, రేపు ముంబయిలో కూటమి సమావేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రతిపక్ష పార్టీల మహాకూటమి 'ఇండియా' కన్వీనర్‌గా ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వ్యవహరించనున్నారు. ఈమేరకు అన్ని విపక్షాలు కూడా ఖర్గేపేరును ప్రతిపాదించి మద్దతుపలికాయి. ఈనెల 31, సెప్టెంబరు 1 తేదీల్లో ముంబయిలో మహాకూటమి మూడో సమావేశం జరుగున్నది. ఈ సందర్భంగా ఇండియా కూటమి కన్వీనర్‌గా ఖర్గే ఉంటారని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానాపాటోల్ చెప్పారు. కాగా ముంబయి సమావేశానికి మాజీ చీఫ్ సోనియా, రాహుల్ గాంధీలు కూడా హాజరవుతారని ఆయన చెప్పారు. ఇదే సమావేశంలో ఇండియా కూటమి అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారు. 30వ తేదీ ఎంవిఎ మీడియా సమావేశం నిర్వహిస్తుంది. 31వ తేదీ సాయంనత్రం 67.30 గంటలనుంచి ప్రతినిధులు, అతిథుల రావడంప్రారంభం అవుతుంది. రాత్రి 8 గంటలకు మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే ఆధ్వర్యంలో విందు ఏర్పాట్లున్నాయి. ఆ తర్వాత హాజరయిన నేతలందరూ కలిసి గ్రూప్‌ఫోటో ఉంటుంది. సెప్టెంబరు ఒకటవ తేదీ ఇండియా లోగో ను ఆవిష్కరిస్తారు. ఇండియా కూటమి కన్వీనర్‌గా ముందు బీహార్‌సిఎం నితీష్‌కుమార్ పేరు బయటకు వచ్చింది. ≫2



## టీచర్ బదలీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

### ఉపాధ్యాయ దంపతులకు అదనపు పాయింట్లు

### తుది తీర్పునకు లోబడే బదలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు30:** ఉపాధ్యాయుల బదిలీలకు హైకోర్టు పచ్చ జెండా ఊపింది. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న భార్యభర్తలు కలిసి ఉండేందుకు వీలుగా అదనపు పాయింట్లు కేటాయించడానికి అనుమతినిచ్చింది. అయితే టీచర్ల యూనియన్ల నేతలకు బదిలీల్లో ప్రాధాన్యమివ్వడం సమర్థనీయం లేదని పేర్కొంది. ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వకుండా బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే బదిలీలన్నీ తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేస్తూ... బదిలీల జీవోపై గతంలో ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను సవరించింది. దీంతో పదోన్నతులకు మార్గం సుగమమైంది. బదిలీలకు పచ్చజెండా ఊపిన హైకోర్టు... జీవోపై గతంలో ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను సవరించింది. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల కోసం జనవరిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల్లో యూనియన్ నేతలకు, ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్న టీచర్ దంపతులకు ప్రాధాన్యమిస్తూ వారి సర్వీసులకు అదనంగా పది పాయింట్లను కేటాయించారు. ఫిబ్రవరిలో వెబ్ కౌన్సిలింగ్‌లో బదిలీల కోసం 73,803 మంది టీచర్లు దరఖాస్తు చేసుకున్నారు. అయితే భార్యభర్తలు,యూనియన్ల నేతలకు అదనపు పాయింట్లను కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన హైకోర్టు... జీవోపై స్టే ఇస్తూ మార్చి 14న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో...బదిలీలతో పాటు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది. మధ్యంతర ఉత్తర్వులు ఎత్తివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటీషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్ ధర్మాసనం వద్ద బుధవారం సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. పిటీషనర్ల తరఫున న్యాయవాదులు చిక్కుడు ప్రభాకర్,పీవీ కృష్ణయ్య, ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ రామచంద్రరావు వాదించారు. నిబంధనల సవరణ చట్ట ప్రకారం జరగలేదని చిక్కుడు ప్రభాకర్ వాదించారు. నిబంధనల్లో మార్పులు జీవో ద్వారా చేయడానికి వీల్లేదని... అసెంబ్లీ ఆమోదంతో గవర్నర్ చేయాలని న్యాయవాది కృష్ణయ్య వాదించారు. భార్యభర్తల కేటగిరీ అమలు చేయాల్సి వస్తే ప్రైవేటు ఉద్యోగులకూ అమలు చేయాలన్నారు. బదిలీలకు సంబంధించిన నిబందనలు రూపొందించే అధికారం ప్రభుత్వానికి ఉందని... ఈనెల 5న అసెంబ్లీ ముందుంచామని అదనపు డాక్టరేట్ జనరల్ రామచంద్రరావు వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న టీచర్ల యూనియన్ల నేతలకు అదనపు పాయింట్ల కేటాయింపు సమర్థనీయంగా కనిపించడం లేదని అభిప్రాయపడింది. దంపతులకు అదనపు పాయింట్లు కేటాయించడానికి అనుమతినిచ్చిన ధర్మాసనం... భార్యభర్తలు కలిసి ఉండాలన్న ఉద్దేశంతో నిబంధన ఉందని పేర్కొంది. టీచర్ల యూనియన్లకు అదనపు పాయింట్లను పక్కన పెట్టి బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే బదిలీలన్నీ తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాలతో సుమారు 30వేల మంది బదిలీలతో పాటు, దాదాపు 9వేల మందికి పదోన్నతులు రానున్నాయి.



## 6న కాంగ్రెస్ గూటికి తుమ్మల?

### కూకట్‌పల్లి నుంచి బరిలో నిలపాలని కాంగ్రెస్ ఎత్తుగడ

### పాలేరుపైనే తుమ్మల ఆసక్తి

**హైదరబాద్,ఆగస్టు 30ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేత తెలంగాణ మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు తన అనుచరులతో సుదీర్ఘ మంతనాలు జరిపి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు దాదాపు మానసికంగా సిద్ధమైనట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 6న తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమక్షంలో లేదా రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరబోతున్నారని గాంధీభవన్‌లో పెద్ద ఎత్తున చర్చజరుగుతోన్నది. బిఆర్ఎస్‌పై కెసిఆర్‌పై తీవ్ర అసంతృప్తితో తుమ్మల నాగేశ్వరావు రగిలి పోతున్నారని కాంగ్రెస్ ≫2

### పోటీలో ఉన్నా..

నాయకులంతా ప్రజాక్షేత్రంలో ఉండండి

2లో

## రెండు వారాల్లో రుణమాఫీ పూర్తిగా జమ



### ఇప్పటికే వెయ్యి కోట్లు విడుదల

### ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని అమలు

**హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీ ప్రక్రియను పూర్తి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించి రుణ మాఫీకి సంబంధించిన చెల్లింపులను ప్రారంభించింది. ఇందులో భాగంగా లక్ష రూపాయలు, ఆపై రుణాలకు గాను తాజాగా 1,000 కోట్ల రూపాయలను జమ చేసినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా సెప్టెంబరు నెల 15వ తేదీ లోగా మొత్తం రుణ మాఫీని పూర్తి చేయనుంది. ఇప్పటికే 2018 డిసెంబరు 11వ తేదీ నాటికి రైతులు తీసుకున్న రుణాల్లో 99,999 రూపాయల వరకూ ఉన్న రుణాలను విడతల వారీగా మాఫీ కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తి చేసింది. ఇందులో భాగంగా 99,999 రూపాయల వరకూ అప్పులు ఉన్న వారందరికీ ఈ నెల 14వ తేదీన ఏక మొత్తంలో చెల్పింపులు పూర్తి చేసింది. 14వ తేదీ ఒక్క రోజునే రుణ మాఫీ నిమిత్తం 5,809 కోట్ల రూపాయల మేర చెల్లింపులు చేసింది. ఈ విధంగా విడతల వారీగా ఇటీవల వరకూ 16 లక్షల 66 వేల 899 మంది రైతులకు సంబంధించిన 7,753 కోట్ల రూపాయలకు పైగా రుణ మాఫీని పూర్తి చేసింది. ఇక ఇప్పుడు లక్ష రూపాయలు, ఆ పైబడి ఉన్న బకాయిలపై దృష్టి సారించింది. లక్ష రూపాయలు, ఆపైన రుణాలు తీసుకున్న వారిలో 11 లక్షల మంది రైతులు ఉన్నారు. వారందరికీ సెప్టెంబరు రెండో వారం లోగా రుణ మాఫీని పూర్తి చేయనుంది. ఇందుకోసం 11 వేల కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేశారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ఖజానాకు నిధులు పెద్ద ఎత్తున సమకూరుతున్నాయి. ప్రధానంగా భూముల వేలం, మద్యం దుకాణాల వేలం, ధాన్యం వేలం ద్వారా పన్నేతర ఆదాయం భారీగా ఖజానాకు చేరుతోంది. వీటి ద్వారా దాదాపు 22 వేల కోట్ల రూపాయలకు పైగా పన్నేతర ఆదాయం సమకూరుతోందని ఆర్థిక శాఖ అంచనా వేసింది. ధాన్యం వేలం ద్వారా దాదాపు 5 వేల కోట్ల రూపాయలు, భూముల వేలం ద్వారా దాదాపు 15 వేల కోట్ల రూపాయలకు పైగాను, మద్యం దుకాణాల వేలం నుండి మరో 2,200 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం రానుందని లెక్కకడుతోంది. పన్నేతర ఆదాయంలో ప్రధానంగా హైదరాబాద్ ఓఆర్ఆర్ లీజునకు సంబంధించి ఐఆర్‌బి సంస్థ 7,380 కోట్ల రూపాయలను ≫2

## కాళేశ్వరం-9కు చెన్నమనేని పేరు

### రాజేశ్వరరావు శతజయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ నిర్ణయం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు30:** కాళేశ్వరం ప్రాజెక్టు తొమ్మిదో ప్యాకేజీకి స్వాతంత్ర సమరయోధుడు,సీనియర్ రాజకీయవేత్త,దివంగత చెన్నమనేని రాజేశ్వరరావు పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఆయన చేసిన సామాజిక సేవను గుర్తిస్తూ గురువారం రాజేశ్వరరావు శతజయంతి సందర్భంగా మల్కాపేట జలాశయంతో పాటు ఈ పరిధిలోని కాల్వలకు ఆయన పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ≫2

## మళ్లీ భారీ వర్ష సూచన

### సెప్టెంబరు 1 నుండి ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం వర్షా భావ పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొంది. దీనికి తగినట్లుగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మించి నమోదవుతున్నాయి. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఇదే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం శుభవార్త చెప్పింది. సెప్టెంబరు 1వ తేదీ నుండి తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. 1వ తేదీ నుండి 3వ తేదీ వరకూ రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో పాటుగా, ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం, శనివారం, ఆదివారం మూడు రోజు పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అయితే ఈ నెల 31వ తేదీ గురువారం సాయంత్రం నుంచే కొన్ని ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.



## ల్యాండర్‌ను ఫొటో తీసిన రోవర్

### వారం రోజుల 'ప్రజ్ఞాన్' విజయయాత్ర

### ఇక మిగిలింది ఏడు రోజులే!

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** అంతరిక్షంలో భారత ప్రపంచ రికార్డుకు కారణమైన చంద్రయాన్-3 పరిశోధనలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇప్పటికే కొన్ని కీలక పరిశోధనలు చేశాయి. తాజాగా తనను మోసుకెళ్లిన విక్రమ్ ల్యాండర్ ఫొటోను ప్రజ్ఞాన్ రోవర్ తీసి భూకేంద్రాలలోని ఇస్రో శాస్త్రవేత్తలకు చేర్చింది. బుధవారం ఉదయం 7.35 గంటలకు రోవర్‌లోని నావిగేషన్ కెమెరా ఈ ఫొటోలు తీసినట్లు ఇస్రో ట్వీట్ చేసింది. రోవర్‌లోని కెమెరాలను బెంగళూరులో ఉన్న ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్ ల్యాబ్‌లో తయారు చేసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. రోవర్‌లోని ఈ కెమెరాలు ఇప్పటికే అక్కడి గోతులను గుర్తించి ప్రజ్ఞాన్ రోవర్‌కు ప్రమాదాన్ని తప్పించాయి. అంతేకాకుండా అత్యంత విలువైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించి విక్రమ్ ల్యాండర్ ద్వారా శాస్త్రవేత్తలకు సమాచారం పంపించి శభాష్ ≫2

బిజెపిలో చేరిన చెన్నమనేని వికాస్ దంపతులు 7లో



రక్షాబంధన్ సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో చిన్నారులకు చాక్లెట్స్ ఇస్తున్న రాష్ట్రపతి ముర్ము

## ప్రధానికి రాఖీ కట్టిన స్కూలు చిన్నారులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** అక్కాతమ్ముడు, అన్నా చెల్లెళ్ల అన్యోన్య బంధానికి గుర్తుగా ఉండే రక్షాబంధన్ కార్యక్రమంలోప్రధానిమోడీ బుధవారం స్కూలు చిన్నారుల చేత రాఖీ కట్టించుకున్నారు. తరగతి గదిలోకి వచ్చిన ప్రధానిమోడీకి చిన్నారులు తమ చిరునవ్వులతో స్వాగతం పలికారు. అనంతరం పవిత్ర రక్షాబంధన్‌ను మోడీ చేతికి కట్టారు. అంతేకాకుండాప్రధాని మోడీ అందరు చిన్నారులతో కలిసి గ్రూప్‌ఫోటో దిగారు. చిన్నారులు కట్టిన రాఖీపై ప్రధాని మోడీ చిత్రాలుకూడా ఉండటం విశేషం. ఈ చిత్రాలను భారతీయ జనతాపార్టీతమ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టుచేసింది. అంతకుముందే రాఖీపండుగ సందర్భంగా ప్రధాని దేశప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ ఒక పవిత్రమైన పండుగ. మన దేశ సంస్కృతికి ప్రతిరూపం. ఈ పండుగ ప్రజల జీవితాల్లో బంధాలు, అప్యాయత, సామరస్య భావాలను మరింత బలోపేతంచేయాలని ఆకాక్షిస్తున్నట్లు తన సందేశంలో వెల్లడించారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లోని ఉద్ధంపూర్‌లో సిఆర్పీఎఫ్ జవాన్లకు అక్కడి విద్యార్థినులు రాఖీలు కట్టారు. సాంబా జిల్లాలో బిఎస్ఎఫ్ జవాన్లకు పాఠశాల విద్యార్థినులు రాఖీలు కట్టారు.

# 'గులాబీ'లో గుబులు!

>> నిలబెడతామని ముక్తకంఠంతో తెలిపారు.

**అలంపూర్, కల్వకుర్తిల్లో తలనొప్పులు..** అధికార బిఆర్ఎస్‌లో టిక్కెట్ల పంచాయతీ ఆ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. పలు నియోజకవర్గాల్లో సీట్ల గొడవ ఎంతకీ తెగడం లేదు. అభ్యర్థుల జాబితాపై అసంతృప్తి గళాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి,అలంపూర్,కల్వకుర్తి అభ్యర్థులను మార్చాల్సిందేనని అసమ్మతి నేతలు తేల్చి చెబుతున్నారు. అలంపూర్‌లో విభేదాలు తారా స్థాయికి చేరగా, ఎమ్మెల్యే అబ్రహం అనుకూల,వ్యతిరేక వర్గీయుల పోటా పోటీ సమావేశాలతో పార్టీ కేడర్‌లో గందరగోళం పరిస్థితి నెలకొంది. కల్వకుర్తి సీటు విషయంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్,ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు వ్యతిరేకంగా సమావేశాలతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

**మైనంపల్లికి సన్ స్ట్రోక్ తప్పదా? ..** బిఆర్ఎస్ అధిష్ఠానం మల్కాజగిరి అభ్యర్థిగా మైనంపల్లిని మార్చడానికే సిద్ధమైనట్లు ప్రచార మాధ్యమాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. బిఆర్ఎస్ తరఫున మంత్రి మల్లారెడ్డి మర్రి రాజశేఖర్‌రెడ్డి,శంభీపూర్ రాజు.. వీరిలో ఒకరిని ఇక్కడి నుంచి పోటీ చేయిస్తారనే వాదనలు వినపడ్డాయి. ఈ వాదనలను వారిద్దరూ ఖండించినప్పటికీ మైనంపల్లిని తప్పిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే బిజెపిలో ఆయనకు చోట లేదని మాజీ ఎమ్మెల్సీ రాంచదర్‌రావు ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక కాంగ్రెస్ పార్టీ తండ్రీ కొడుకుల్లో ఒక్కరికి మాత్రమే సీటు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అదీకూడా మల్కాజగిరి నుంచి కాకుండా మేడ్చల్, మెదక్ నియోజకవర్గాల నుంచి అసెంబ్లీ టికెట్ కేటాయించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం. చివరికి సన్ స్ట్రోక్ తగిలి ఆయనే దెబ్బతింటారా? అనేది త్వరలోనే తేలనుంది.

## పోటీలో ఉన్నా..
### నాయకులంతా ప్రజాక్షేత్రంలో ఉండండి: తుమ్మల నాగేశ్వరరావు

**కూసుమంచి, ప్రభాతవార్త:** అభిమానుల అభీష్టం మేరకు రానున్న ఎన్నికల్లో పోటీచేసి తీరుతానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు. నాయకులంతా ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు. బుధవారం గండుగులపల్లిలోని తుమ్మల నివాసానికి కూసుమంచి మండలానికి చెందిన పలు పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా తరలివెళ్లారు. వారితో సుదీర్ఘంగా చర్చించిన తుమ్మల తాను పాలేరులో పోటీ చేసే విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. ప్రజాప్రతినిధులు,నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చిన ఆయన సందర్భం వచ్చినప్పుడు జెండా, ఎజెండా గురించి నిర్ణయించుకుందామని అన్నారు. అయితే బుధవారం తుమ్మలను కలిసిన వారిలోఅత్యధికశాతం కాంగ్రెస్‌కి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉండటం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

## జగన్ విదేశ పర్యటనపై నేడు తీర్పు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఏపి సిఎం జగన్, ఎంపి విజయసాయి రెడ్డిలు దాఖలు చేసిన పిటిషన్లపై నాంపల్లి కోర్టులో విచారణ గురువారానికి వాయిదా పడింది. వీరి పిటిషన్లపై బుధవారం సిబిఐ కోర్టులో వాదనలు ముగిశాయి. సెప్టెంబర్ రెండవ తేదీన లండన్‌లో వు ంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి కావాలని జగన్ కోరడం తెలిసిందే. ఈ నెల 28వ తేదీన జగన్ తరపున పిటిషన్ దాఖలయ్యింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వరాదని కోరింది. దీనిపై విచారించిన సిబిఐ కోర్టు అనుమతిపై నిర్ణయాన్ని గురువారానికి వాయిదా వేసింది.

మరోవైపు అధికార పర్యటన నిమిత్తం సింగపూర్ వెళ్లేందుకోసం అనుమతి ఇవ్వాలని విజయసాయి రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పైనా సిబిఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. విజయసాయి రెడ్డి విదేశీ పర్యటనకు సైతం అనుమతి ఇవ్వరాదని సిబిఐ కోరింది. దీనిపైనా తన నిర్ణయాన్ని గురువారం వెల్లడిస్తామని కోర్టు తెలిపింది.

# కాళేశ్వరం-9కు చెన్నమనేని పేరు

>> సిరిసిల్ల,వేములవాడ నియోజకవర్గాల పరిధిలో సాగు, తాగునీరు అందిస్తున్న మిడ్ మానేరు నుంచి అప్పర్ మానేరు వరకు జలాశయం,కాల్వలకు చెన్నమనేని రాజేశ్వరరావు పేరు పెడుతూ సిఎం నిర్ణయం తీసుకున్నారు. రాజేశ్వరరావు సామాజిక సేవలను స్మరించుకున్న కెసిఆర్... స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ తొలి తరం రాజకీయవేత్తగా నిరంతరం ప్రజల కోసం పోరాడిన గొప్పనేత అన్నారు. తెలంగాణ రైతాంగం కోసం ఆనాటి కాలంలోనే వరద కాల్వ కోసం ఎత్తిపోతల పథకాల కోసం పోరాడిన చరిత్ర ఆయనదని కొనియాడారు. సిరిసిల్ల వేములవాడ ప్రాంతాల నుంచి అత్యంత ప్రజాదరణ కలిగిన నేత, పలు దఫాలు ఎమ్మెల్యేగా గెలిచి ఆ ప్రాంత ప్రజల సాగునీరు తాగునీరు కష్టాలను తీర్చడానికి ఎత్తిపోతల పథకం కోసం చెన్నమనేని రాజేశ్వరరావు ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు. ఆయన ఆకాంక్షలను ప్రతిఫలించేలా స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు,ఎత్తిపోతల పథకాలను నిర్మించుకున్నామని కెసిఆర్ తెలిపారు. రాజేశ్వరరావు ప్రజాప్రతానిధిగా పనిచేసిన ప్రాంత ప్రజలకు కాళేశ్వరం పథకంలో భాగంగా నిర్మించిన 9వ ప్యాకేజీ ద్వారా సాగునీరు అందుతోందని తెలిపారు. మిడ్ మానేరు నుంచి ఎత్తిపోతల ద్వారా అప్పర్ మానేరు వరకు నీటి సరఫరా జరుగుతోందని సిఎం వివరించారు. ఈనేపథ్యంలో నాటి వారి కృషిని గుర్తిస్తూ,గౌరవిస్తూ మల్కపేట జలాశయంతో పాటు ఆ పరిధిలోని ఎత్తిపోతల పథకం మొత్తంగా తొమ్మిదో ప్యాకేజీకి 'చెన్నమనేని రాజేశ్వర్‌రావు' పేరు పెట్టినట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నది.

## రెండు వారాల్లో రుణమాఫీ పూర్తిగా జమ

>> ఇటీవల హెచ్ఎండిఏకు ఇటీవలే చెల్లించింది. ఇదే సమయంలో కోకాపేట్ నియోపోలిస్ లే అవుట్ రెండో దశ వేలం ద్వారా మరో 3,319 కోట్ల రూపాయలు, బుద్వేల్ భూముల వేలం ద్వారా ఇంకో 3,625 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా రానున్నాయి. ఇక మోకీల ప్లాట్ల విక్రయం ద్వారా మరో 121 కోట్ల రూపాయలు రానుండగా, మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. మద్యం లైసెన్స్‌ల ద్వారా భారీగా ఆదాయం సమకూరనుందని ప్రభుత్వం భావిస్తోంది. దరఖాస్తు రుసుముతో పాటు, మొదటి దఫా లైసెన్స్ ఫీజు కలిపి 2,200 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందని అంచనా వేస్తోంది. దీంతో పెండింగ్‌లో, నత్తనడకన సాగుతున్న సంక్షేమ పథకాలు వేగవంతం అవుతున్నాయి. ఇందులో భాగంగా రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పంట రుణాల మాఫీని తాజాగా మళ్లీ పట్టాలెక్కించింది. 99,999 రూపాయల వరకూ ఉన్న రుణాలను తాజాగా మాఫీ చేసింది. ఇదే విధంగా ఇప్పుడుఖాజానాకు వస్తున్న ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని లక్ష రూపాయలు, ఆపై ఉన్న పంట రుణాల మాఫీకి సంబంధించిన చెల్లింపులు చేసేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.



రక్షాబంధన్ సందర్భంగా బుధవారం రాజ్‌భవన్‌లో ఆర్మీ అధికారులకు రాఖీ కడుతున్న గవర్నర్ తమిళిసై

## తెలంగాణకు తోబుట్టువుని: తమిళిసై సౌందరరాజన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు30:** రాఖీ పౌర్ణమి సందర్భంగా బుధవారం రాజ్‌భవన్‌లో రక్షా బంధన్ వేడుకలు జరిగాయి. సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఖీ ఫర్ సోల్జర్స్ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్‌డ్ ఫోర్సెస్,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణకు తానొక తోబుట్టువునని, రాజ్‌భవన్‌లో ఈరోజు అందరికీ రాఖీ కడుతున్నానని తెలిపారు.అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలను తెలిపారు. తెలంగాణ రెడ్ క్రాస్‌ను చూస్తే ఎంతో గర్వంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్నా చెల్లెళ్లు మాత్రమే కాదు... ప్రజలంతా రక్షా బంధన్ జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎన్నో సంస్కృతులు,ఎన్నో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ... అంతా కలిసి మెలిసి ఉంటామని, అన్నా చెల్లెళ్ల అనుబంధం ఎంతో ఆత్మీయమైనదన్నారు. సోల్జర్స్ వల్లె మనం ఇప్పుడు ఇంత హాయిగా ఉన్నామని, రాఖీ కట్టి వారికి మన కృతజ్ఞతలు తెలుపుకుందామని తమిళిసై అన్నారు.

# ల్యాండర్‌ను ఫొటో తీసిన రోవర్

>> అనిపించుకుంది. చంద్రయాన్-3 ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టింది. ఆ ప్రాంతంలో కాలుమోపిన తొలి ఉపగ్రహం ఇదే. జూలై 14న శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన ఈ చంద్రయాన్ 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం చేసి చందమామ దక్షిణ ధ్రువాన్ని చేరుకుంది. అనంతరం నాలుగు గంటల వ్యవధిలో ఆరు చక్రాలతో ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ నుంచి బయటకు వచ్చి నెమ్మదిగా జాబిల్లి ఉపరితలానికి చేరుకుంది. అటుఇటూ తిరుగుతూ చంద్రుడిపై పరిశోధనలు ప్రారంభించింది. అక్కడి మట్టి స్వభావం, వాతావరణం, ఖనిజాలు వంటి విలువైన సమాచారాన్ని వెంటవెంటనే శాస్త్రవేత్తలకు అందించింది. ఇదిలావుంటే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి అప్పుడే వారంరోజులు పూర్తయింది. ఇందుకుగాను మరో వారంరోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ మిగిలిన రోజుల్లో విక్రమ్, ప్రజ్ఞాన్‌లు కలిసి మరింత పరిశోధనలు చేస్తారన్నది ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా మారింది. వారంరోజుల తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై సూర్య కిరణాలు ప్రసరించే అవకాశం లేదు. అప్పటికి ఇక మూన్‌డే అంటే మన కాలాన్ని బట్టి 14 రోజులు ముగిసిపోతుంది.

## 'ఇండియా' కన్వీనర్‌గా మల్లికార్జున్‌ఖర్గే!

>> అయితే తనకు ఎలాంటి వక్తిగత అభిషాల లేదని ఇండియా కూటమికి మరో వ్యక్తి కన్వీనర్‌గా ఉండాలన్నదే తన అభిమతమని చెప్పారు. కన్వీనర్‌పదవిపై ముందునుంచీ తనకు అభిలాష లేదని చెపుతున్నానని అదే ఇపుడు కూడా స్పష్టంచేస్తున్నట్లు తెలిపారు. ఇండియా భవిష్యత్తు వ్యూహాలను చర్చించేందుకే తామంతా ముంబయిలోసమావేశం అవుతున్నట్లుచెప్పారు. ఇండియా కూటమిలోకి మరికొన్ని పార్టీలు వచ్చేందుకు ఆసక్తితో ఉన్నాయని, ముంబయి కూటమి సమావేశంలోనే ఈ పార్టీలు రావచ్చని కూడా ఆయన చెప్పారు. ఇక సీట్ల కేటాయింపులకు సంబంధించి కూడా మూడో కూటమి సమావేశంలో చర్చిస్తామని, వీటితోపాటే అనేక ఇతర అజెండా అంశాలుకూడా ఉన్నాయని నితీష్‌కుమార్‌చెప్పారు. వచ్చే సమావేశంలో కూడా ఎన్నికలకు సంబంధించిన అంశాలపై విస్తృత చర్చ ఉంటుందన్నారు. ఖర్గేను కన్వీనర్‌గా నియమించడానికి ముఖ్యంగా దళిత ఓటు బ్యాంకు రాబట్టుకునేందుకేనని తెలుస్తోంది. అయితే ఖర్గే మాత్రం తననుతాను ఎప్పుడూ దళితనేతగా ప్రకటించుకోలేదు. అయితే ఉత్తర్‌ప్రదేశ్ లాంటి రాష్ట్రంలో దళితులు గణనీయంగా ఉన్నారు. రాజకీయంగా కూడా వారి ఓట్లు ఎంతోప్రభావితం అవుతాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు వీరంతా సాంప్రదాయ ఓటర్లుగానే నిలిచారు. ఇపుడు ఇండియా కూటమివైపు వీరిని మలిచేందుకే ఖర్గేను కన్వీనర్‌గా ఎంపికచేసినట్లు చెపుతున్నారు. ప్రాంతీయ పార్టీల నాయకులు ఆర్జేడీ లాలూప్రసాద్‌యాదవ్, జెడియు నితీష్‌కుమార్, ఎన్సీపి శరద్‌పవార్‌లు ప్రతిపాదించనున్నట్లు తేలింది. ఇద్దరు కో కన్వీనర్లను కూడా ఎంపికచేస్తారు. వీరిద్దరూ ప్రాంతీయ పార్టీలనుంచే ఎంపికవుతారు. కన్వీనర్‌తోపాటు ఈసమావేశంలో 11 మంది సభ్యుల ప్యానెల్‌ను కూడా ఎంపికచేస్తారు. వీరిలో నితీష్, లాలూ, టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ, ఎన్సీపి చీఫ్‌శరద్‌పవార్, ఆప్ అధ్యక్షుడు అరవింద్‌కేజ్రీవల్, డిఎంకె చీఫ్ ఎంకెస్టాలిన్ తదితరులుంటారని తేలింది. ఇండియా కూటమి జెండా, లోగోను కూడా ఈ సమావేశంలోనే ఖరారుచేసి విడుదలచేస్తారు. మొత్తం 60 మంది వివిధ రాజకీయ పార్టీలనాయకులకు ఆహ్వానాలు వెళ్లాయి. వీరంతా వస్తారని అంచనా.

## బ్లూ మూన్.. సూపర్ మూన్

>> పౌర్ణమిలు వచ్చాయి. మొదటిది ఆగస్టు ఒకటవ తేదీన రాగా రెండవది బుధవారం నాడు సం భవించింది. భారత కాలమానం ప్రకారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో బ్లూమూన్ తేజోమయంగా కనిపించింది. ఇది గురువారం ఉదయం వరకు కనిపిస్తు ందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. సాధారణంగా బ్లూ మూన్ వ్యవధి ఐదారు గంటలు మాత్రమే వుండగా బధవారం నాటి బ్లూ మూన్ దీనికి భిన్నంగా దాదాపు పది గ ంటల పాటు వుండడం విశేషం. ఇంత ఎక్కువ కాలంపాటు చంద్రుడు బ్లూమూన్‌గా వుండడాన్ని శాస్త్రవేత్తలు సూపర్ మూన్‌గా పిలుస్తుంటారు. నిండు పున్నమి రోజున 25%సూపర్ మూన్‌లు వుంటాయి. కానీ ఇందులో మూడు శాతం నిండు పున్నమిలే బ్లూ మూన్స్‌గా వుంటాయి. ఇందులో ఒకటి లేదా రెండు శాతమే బ్లూ మూన్‌తో పాటు సూపర్ మూన్‌లు వుంటాయి. బుధవారం నాటి బ్లూ మూన్ కం సూపర్ మూన్ ఇలాంటిదేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. బుధవారం నాడు ఆవిష్కృ తమైన బ్లూ మూన్ కం సూపర్ మూన్ 14 ఏళ్ల తరువాత అంటే 2037 జనవరి, మార్చి నెలల్లో పౌర్ణమి వేళ మళ్లీ సంభవించనున్నాయి. కాగా బ్లూ మూన్ రోజున చంద్రుడు ఎక్కువ ప్రకాశవంతంగా కనిపించినా కొంతమేర నీలం రంగు మినహా మిగతా విషయంలో పెద్దగా తేడా వుండదని శాస్త్రవేత్తలు అంటున్నారు. సగటున రెండు న్నర సంవత్సరాలకు ఒకసారి ఆకాశంలో బ్లూ మూన్ ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

**31-8-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
పూర్ణిమ ఉ.07-38
త.పాడ్యమి తె.05-12; శతభిషం రా.07-58
వర్జ్యం తె.01-56 ల 03-25
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వివాదాలు సమసిపోతాయి.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** స్వల్ప ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. స్వల్ప ధన లాభం పొందుతారు.

**వృశ్చికం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**కుంభం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మీనం:** ప్రతికూలతలుంటాయి. ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కాంగ్రెస్ గూటికి తుమ్మల?

>> వర్గాలు చర్చించుకుంటున్నాయి. శాసనసభ ఎన్నికలలో పోటీలో వుంటా అని ఇటీవల తుమ్మల అనుచరులతో పదేపదే అంటూ వస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి బయటికి వచ్చి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం పాలేరు ఈ రెండింటిలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ఇన్నాళ్ళు అందరు భావించారు. కాంగ్రెస్ మాత్రం కూకట్‌పల్లి నుంచి తుమ్మలనాగేశ్వరావును బరిలో నిలుపాలని యోచిస్తున్నది. కమ్మ ఓటర్లకు గాలం వేసేందుకు తుమ్మలను ఒక పావుగా వాడుకోవాలని కాంగ్రెస్ ఎత్తుగడ. ఈ ప్రతిపాదనకు తుమ్మల విముఖత వ్యక్తంచేశారని దీనితో ఆయన పోటీ చేయబోయే నియోజకవర్గం విషయంలో కాంగ్రెస్‌తో ఇంకా మంతనాలు సాగిస్తున్నారని భోగట్టా. బిఆర్ఎస్ తరుపున పాలేరు టికెట్టు దక్కక పోవడంతో తీవ్ర అసంతృప్తికి లోనైన తుమ్మల నాగేశ్వరావు భారీ అనుచరణగణంతో బల ప్రదర్శననునిర్వహించారు.

ప్రజలకోసమైనా పోటీ చేస్తానని తలవంచేదిలేదంటూ ప్రకటన సైతం తుమ్మల చేశారు. నాగేశ్వరావు ఏ పార్టీలోకి వెళ్ళుతారు ఎక్కడి నుంచి పోటీ చేస్తారు అనే విషయాలపై ఇంకా ఆయనవైపునుంచి స్పష్టత రాలేదు. గాంధీ భవన్ వేదిక మాత్రం తుమ్మల కాంగ్రెస్‌లోకి వస్తారు కూకట్‌పల్లి నుంచి పోటీ చేస్తారనే ప్రచారం వూపందుకొంది.

## 18నుండి తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 18వతేదీ నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణ జరగనుండగా 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనసేవతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఐదవరోజురాత్రి ఏడుకొండలవాడికి జరిగే గరుడవాహనసేవకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సెప్టెంబర్ 18నే తిరుమలకు విచ్చేస్తున్నారు.

ఈ ఏడాది అధికమాసం రావడంతో దేవదేవునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అర్చామూ ర్తిగా వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుం టున్న తిరుమల దేవునికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిదిరోజులుపాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం. సెప్టెంబర్‌మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారుచేశారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 986213
2nd Prize Rs.7000/- 16115
3rd Prize Rs.3500/-
04875 21819 29290 30513 34621
38988 42898 56895 84195 89628
4th Prize Rs.200/-
0188 1577 2373 2625 2810 6746 7625
9035 9357 9772
5th Prize Rs.100/-
0667 1384 1473 1476 2697 4364 6667
7432 8929 9684
6th Prize Rs.50/-
0008 1415 2739 4201 6064 7495 9232
0048 1538 2975 4347 6346 7674 9266
0084 1543 2979 4536 6399 7710 9397
0425 1609 3056 4613 6400 7834 9422
0447 1672 3059 4657 6439 8245 9701
0596 1828 3193 4746 6469 8280 9783
0630 1845 3249 4992 6512 8336 9846
0739 1965 3338 5026 6639 8354 9849
0745 2014 3371 5074 6861 8576 9967
0797 2111 3381 5220 6896 8690 9969
0933 2217 3490 5254 7070 8693
0943 2218 3533 5548 7189 8808
1046 2243 3537 5588 7295 8924
1047 2476 3687 5983 7309 9191
1157 2538 3888 6012 7316 9229

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 629600
2nd Prize Rs.7000/- 87255
3rd Prize Rs.3500/-
04708 07600 10749 18675 31737
41262 60958 85014 87709 95329
4th Prize Rs.200/-
0372 0645 1707 2889 3368 4043 5845
6676 6981 9943
5th Prize Rs.100/-
1179 2451 3633 4548 7095 8018 8410
8435 8765 9394
6th Prize Rs.50/-
0094 1275 2960 5255 6595 7886 9362
0105 1323 3178 5579 6677 7969 9404
0187 1443 3443 5594 6714 8081 9424
0219 1450 3786 5628 6827 8199 9432
0281 1552 3899 5773 6939 8438 9684
0406 1814 3930 5994 6987 8459 9746
0416 1972 3965 6230 7031 8462 9795
0434 2019 4214 6249 7042 8480 9847
0484 2042 4312 6257 7370 8645 9901
0704 2113 4350 6276 7380 8934 9987
0793 2203 4443 6277 7400 8965
0805 2214 4482 6283 7419 9025
0944 2377 4741 6308 7683 9159
1039 2402 4821 6401 7752 9186
1144 2542 5167 6503 7883 9280

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 795150
2nd Prize Rs.7000/- 93851
3rd Prize Rs.3500/-
00180 04625 10354 30778 32358
57653 60449 82215 87931 92728
4th Prize Rs.200/-
2623 2825 4753 4878 4968 5297 6028
7171 7985 8205
5th Prize Rs.100/-
1469 1905 2188 2520 2909 3252 6040
6684 7884 9014
6th Prize Rs.50/-
0198 1838 4005 4850 6689 8408 9436
0348 1898 4044 4940 6833 8411 9454
0602 2236 4047 4986 6850 8435 9486
0616 2402 4258 4990 6862 8546 9641
0805 2453 4260 5071 6878 8553 9658
0941 2546 4326 5074 6881 8661 9786
0959 2575 4328 5230 6995 8685 9792
0978 2602 4413 5320 7039 8785 9809
1266 2697 4429 5612 7071 8846 9821
1268 2841 4497 5667 7137 8849 9874
1279 3186 4586 5713 7192 8926
1444 3366 4605 5819 7254 8974
1522 3417 4656 5821 7385 9030
1573 3925 4732 5970 7907 9259
1616 3991 4778 6230 8047 9412

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 779409
2nd Prize Rs.7000/- 48304
3rd Prize Rs.3500/-
07014 42612 43161 46598 49557
61528 64299 66679 77444 95285
4th Prize Rs.200/-
0793 1604 2203 2956 3157 5452 5610
6520 6979 7094
5th Prize Rs.100/-
3155 4031 4630 5112 5133 8347 8568
8640 8668 9270
6th Prize Rs.50/-
0067 1555 3009 4003 4976 6895 8755
0181 1740 3058 4105 5175 7079 8935
0193 1760 3063 4118 5295 7183 9033
0267 1903 3093 4277 5325 7201 9435
0328 2004 3313 4284 5327 7397 9611
0350 2337 3518 4302 5357 7589 9650
0362 2628 3554 4316 5805 7846 9701
0655 2675 3584 4321 6035 7886 9799
0862 2693 3685 4379 6083 8127 9852
1068 2718 3767 4708 6111 8199 9907
1098 2768 3828 4766 6127 8253
1110 2785 3855 4788 6482 8273
1313 2869 3919 4849 6493 8551
1394 2889 3920 4866 6571 8694
1512 3002 3943 4923 6699 8697

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 376817
2nd Prize Rs.7000/- 55625
3rd Prize Rs.3500/-
10122 35857 51583 57318 62495
64202 68976 71897 75834 90593
4th Prize Rs.200/-
2318 4611 5064 5171 6032 6573 8543
9511 9573 9596
5th Prize Rs.100/-
0630 0974 4880 4911 5751 6307 6687
7236 8923 9288
6th Prize Rs.50/-
0022 1672 2823 4294 5923 7204 9101
0087 1774 2875 4361 5943 7544 9325
0244 1877 3138 4484 5999 7790 9327
0339 1905 3278 4644 6037 7868 9378
0380 2028 3395 4764 6192 8243 9492
0407 2139 3461 4788 6251 8257 9612
0694 2292 3560 5038 6609 8264 9639
0778 2327 3734 5045 6717 8507 9689
0819 2330 3907 5397 6735 8524 9798
0838 2374 4046 5404 6835 8555 9902
1139 2512 4096 5532 6847 8645
1348 2563 4127 5628 6925 8754
1423 2595 4172 5721 6958 8867
1434 2616 4198 5757 6971 8896
1652 2680 4230 5812 7022 9067

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 417581
2nd Prize Rs.7000/- 84202
3rd Prize Rs.3500/-
02850 03963 14058 16409 36074
53956 60097 70246 73918 92088
4th Prize Rs.200/-
1274 1837 2423 4256 4422 6736 6854
7280 8451 9115
5th Prize Rs.100/-
1111 3642 4246 4787 4996 6531 7842
8581 9412 9857
6th Prize Rs.50/-
0049 2109 3695 4939 5961 7290 8974
0300 2365 3714 5024 5976 7433 9013
0301 2486 3874 5234 5986 7791 9105
0677 2508 4032 5236 5987 7838 9198
0835 2638 4035 5376 6119 8066 9233
0976 2776 4102 5439 6235 8169 9310
1153 2788 4127 5548 6290 8230 9465
1171 2966 4309 5611 6307 8259 9515
1208 2997 4424 5711 6441 8284 9833
1583 3143 4474 5738 6588 8301 9942
1753 3333 4622 5769 6655 8316
1848 3343 4823 5789 7067 8613
1976 3517 4851 5854 7119 8666
2010 3589 4880 5922 7130 8735
2071 3672 4900 5924 7230 8902

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 311431
2nd Prize Rs.7000/- 14282
3rd Prize Rs.3500/-
01689 15265 21995 48195 52388
59179 77401 80492 87331 97924
4th Prize Rs.200/-
2269 3080 3349 4848 6343 7131 7884
8317 8449 9986
5th Prize Rs.100/-
0500 1278 2332 4395 4765 5301 7296
8254 9642 9885
6th Prize Rs.50/-
0111 1328 2358 3824 5447 6982 8908
0123 1457 2461 3930 5508 7104 9028
0163 1495 2562 4147 5534 7196 9074
0243 1597 2629 4334 5544 7202 9277
0650 1643 2945 4339 5573 7313 9725
0717 1736 3022 4469 5628 7419 9755
0720 1804 3099 4522 5651 7540 9827
0791 1806 3139 4712 5743 7769 9859
0805 1840 3176 4916 5779 7864 9877
0860 1945 3318 4959 5857 8019 9956
0886 2091 3491 4969 6050 8035
1023 2135 3562 5057 6252 8106
1064 2169 3610 5113 6309 8558
1161 2181 3705 5312 6515 8560
1305 2200 3781 5423 6866 8862

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 396212
2nd Prize Rs.7000/- 23765
3rd Prize Rs.3500/-
26786 30907 57172 68643 77733
79637 82470 84391 85082 95358
4th Prize Rs.200/-
1338 2846 3290 3700 4926 6079 6785
7095 7109 9303
5th Prize Rs.100/-
0208 0699 2156 2287 2512 4801 5821
8512 8611 9759
6th Prize Rs.50/-
0006 2031 3548 5049 6272 7304 8795
0255 2051 3655 5076 6350 7355 8833
0294 2052 3689 5131 6361 7518 8953
0337 2165 3692 5143 6381 7555 9115
0445 2222 3890 5267 6481 7614 9240
0681 2425 4027 5341 6646 7840 9357
0705 2477 4109 5404 6724 7851 9601
0820 2491 4240 5716 6749 7901 9696
1032 2554 4326 5723 6792 7961 9858
1360 2711 4382 5872 6870 8306 9949
1450 2742 4462 5943 7057 8402
1472 2896 4557 6126 7177 8407
1574 3087 4586 6145 7210 8539
1651 3110 4708 6203 7231 8659
1767 3157 5038 6265 7248 8758

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:30/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 724106
2nd Prize Rs.7000/- 35713
3rd Prize Rs.3500/-
06464 14191 20115 20214 37790
44399 49348 58451 60988 62878
4th Prize Rs.200/-
0764 0865 1256 1804 1831 3242 5421
6368 7890 9133
5th Prize Rs.100/-
0595 1002 1771 2313 3230 3795 4334
6980 7779 9010
6th Prize Rs.50/-
0193 2105 3182 4658 6089 6935 9008
0252 2191 3475 4734 6227 7066 9236
0416 2260 3522 4824 6236 7175 9281
0419 2284 3533 4826 6283 7363 9290
0523 2381 3564 4893 6289 7496 9316
0540 2451 3673 4900 6466 7562 9389
0566 2493 3880 5116 6486 7684 9536
0584 2511 3979 5159 6566 7846 9581
0872 2626 4095 5272 6592 7923 9917
1109 2787 4157 5415 6673 8139 9996
1192 2857 4195 5534 6709 8219
1245 2863 4208 5619 6765 8377
1444 2930 4325 5652 6824 8625
2008 3053 4375 5685 6834 8793
2087 3105 4411 5710 6858 8849

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 738438
2nd Prize Rs.7000/- 67509
3rd Prize Rs.3500/-
04431 18252 28978 32554 41145
49174 88799 90252 90644 95100
4th Prize Rs.200/-
2260 3316 3363 4342 6364 6744 7697
7922 8728 8912
5th Prize Rs.100/-
0845 4116 5027 5987 6058 7382 7443
7863 7930 9367
6th Prize Rs.50/-
0029 1368 3030 4326 6401 7528 9190
0045 1397 3082 4425 6404 7568 9391
0343 1469 3119 4514 6435 7856 9431
0530 1521 3359 4520 6556 7881 9446
0544 1576 3435 4757 6688 7889 9503
0604 1598 3469 4862 6725 7993 9622
0621 1627 3475 5008 6909 8290 9749
0702 1630 3516 5251 6969 8388 9859
0729 1708 3688 5253 7069 8401 9923
0857 2416 3778 5390 7074 8547 9955
0981 2443 3800 5863 7087 8590
1035 2511 3899 5934 7281 8630
1269 2595 4134 5941 7293 9007
1315 2820 4139 5967 7363 9033
1323 2859 4213 6282 7373 9053

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:30/08/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 475101
2nd Prize Rs.7000/- 86222
3rd Prize Rs.3500/-
18927 29114 31248 42517 53701
64318 64407 75641 86817 97313
4th Prize Rs.200/-
0690 1323 2386 2737 3181 3364 4621
5976 7073 8648
5th Prize Rs.100/-
0164 3267 3283 3527 6173 6644 7054
9688 9818 9892
6th Prize Rs.50/-
0051 1761 3386 5574 6754 7752 8948
0150 1898 3400 5876 6825 7753 9223
0356 1952 3617 5956 6837 7809 9370
0748 2000 4021 6134 6916 7842 9482
0759 2191 4309 6187 6922 8173 9624
0784 2342 4374 6243 7065 8384 9631
0830 2384 4711 6296 7080 8412 9634
1213 2696 4740 6324 7099 8441 9788
1215 2820 4955 6390 7213 8464 9799
1221 2950 5085 6400 7232 8507 9983
1246 3091 5208 6420 7409 8535
1428 3202 5219 6493 7432 8685
1454 3231 5238 6603 7457 8789
1472 3278 5284 6616 7563 8922
1504 3291 5326 6725 7640 8944

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 241765
2nd Prize Rs.7000/- 52991
3rd Prize Rs.3500/-
17615 28498 39104 39417 52352
74307 85331 85905 96180 96430
4th Prize Rs.200/-
0193 2721 3524 4249 5276 5556 7839
8217 9552 9787
5th Prize Rs.100/-
1298 2255 2466 2983 4549 6708 8423
8843 9532 9706
6th Prize Rs.50/-
0128 2010 3582 4764 6104 7359 9071
0178 2056 3594 4773 6170 7476 9368
0225 2194 3693 4826 6240 7556 9456
0284 2397 3698 4911 6338 7561 9492
0300 2622 3800 5001 6483 7604 9629
0328 2632 3835 5059 6500 7633 9645
0391 2747 3863 5270 6588 7804 9858
0573 2868 3893 5289 6658 7974 9954
0612 3122 3946 5335 6767 8464 9976
0854 3135 4297 5373 6866 8479 9981
0989 3190 4317 5452 6879 8728
1026 3264 4335 5466 7182 8837
1432 3308 4441 5487 7198 8889
1779 3372 4618 5764 7251 8992
1815 3580 4752 6025 7302 9031

# వ్యాపారం పేరిట మోసం.. ఇద్దరి అరెస్టు

### రూ. కోటి 20 లక్షల విలువైన 10 కార్లు స్వాధీనం



వెంకటేష్ (ఫైల్)



నాగరాజు (ఫైల్)

**హైదరాబాద్ (వనస్థలి పురం), ఆగస్టు 30, ప్రభాత వార్త :** వ్యాపారం పేరుతో కార్లను యజమానుల నుండి అద్దెకు తీసు కుని డబ్బులు ఇవ్వకుండా కార్లను తాకట్టు పెట్టిన వ్యక్తిని వనస్థలి పురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్మన్‌ఘాట్ దుర్గానగర్ కాలనీలో నివాసముండే శంకులొల్లు నాగరాజు (34) బైరామల్‌గూడలో శివప్రకాష్ ట్రావెల్స్ పేరున వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కార్ల యజమానులనుండి అద్దెకు కార్లను తీసుకుని ప్రతి నెలా డబ్బులు ఇసు_ుండేవాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో ఐపిఎల్, ఇతర వ్యాపారాలలో డబ్బులు పెట్టి పోగొట్టుకున్నాడు. అప్పులు కావడంతో యజమానులనుండి తీసుకున్న కార్లను వడ్డీ వ్యాపారాలు చేసే సూర్యాపేట బేతవోలు గ్రామానికి చెందిన బెక్కల వెంకటేష్ వద్ద వడ్డీకి డబ్బులు తీసుకుని కార్లను తాకట్టు పెట్టాడు. కార్ల యజమానులకు డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ విషయాన్ని మంచాల మండలం, లోయపల్లి గ్రామానికి చెందిన, చింతలకుంటలో నివాసముండే బట్టు జానయ్య వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. జానయ్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని వనస్థలిపురం పోలీసులు దర్యాప్తు చేసి నాగరాజును అదుపులోకి తీసుకుని విచారించి నాగరాజు, బెక్కం వెంకటేష్‌ను అరెస్టుచేసి 10 కార్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు రామారావు, శివలు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 10 కార్ల విలువ సుమారు 1 కోటి 20 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కేసులో సమర్థవంతంగా పని చేసిన ఎస్ఐ రాథోడ్, సిబ్బందిని వనస్థలిపురం ఎసిపి భీంరెడ్డి అభినందించారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

**O.A. No. 249 of 2023**

Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Mir Mujtaba Ali ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Mr. Mir Mujtaba Ali,** S/o. Mir Mustafa Ali, R/o. 18-7-198/A/3, Flat No. 301, Murad Mahal, Above Maher Ban Hotel, Chatrinaka, Yakatpura, Charminar, Hyderabad - 500065. **Also at: Mr. Mir Mujtaba Ali,** C/o. S. N. Motors, #23-1-489, Bibi Bazar X Road, Near IBP Petrol Pump, Hyderabad - 500065. **Also at: Mr. Mir Mujtaba Ali,** Alijah Kotla Bibi Bazar, Hyderabad- 500002. ...**Defendant/s**

Please take the Summons in the above **O.A. No. 249/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 39,36,338.46/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **29.09.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **29.09.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **18th Day of August, 2023.**
(By order of the Court)

**Signature of the Officer**
**Authorised to issue Summons**


## టిపిసిసి చీఫ్ రేవంత్ ఇంటికి కుటుంబసమేతంగా వెళ్లిన సీతాదయాకర్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇంటికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి బుధవారం వెళ్లారు. కుటుంబ సమేతంగా వచ్చిన సీతకు రేవంత్ సాదరంగా ఆహ్వానం పలికారు. త్వరలోనే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. మరోవైపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన అనేకమంది కాంగ్రెస్‌లో చేరినారు. బిఆర్ఎస్ బిజెపి నుంచి పార్టీలోకి వచ్చిన కార్యకర్తలను ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ హయాంలో మాత్రమే జరిగిందని గుర్తు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలని కొత్తవారికి రేవంత్ ఉద్బోదించిచారు. జూబ్లీహిల్స్ లో ఆయన నివాసం ఓవైపు సీతాదయకర్‌రెడ్డి రాక మరోవైపు కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం నుంచి పెద్ద ఎత్తున శ్రేణులు రావడంతో అక్కడ సందడిగా మారింది.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠాల ఆగడాలు ఆగడం లేదు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఈ తరహా ముఠాలు ప ట్టుబడడం, వేల సంఖ్యలో పేరెన్నికగల వర్శిటీల పేరిట వున్న నకిలీ డిగ్రీ, పిజి సర్టిఫికేట్లతో పాటు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ నకిలీ సర్టిఫికెట్లను పట్టుకోవడం, వ ందల సంఖ్యలో నేరగాళ్లు పట్టుబడినా ఈ దందా మాత్రం ఆగడం లేదు. ఈ క్రమంలో దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు మరో ముఠా పట్టుబడింది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా అనేక వర్శిటీలకు చెందిన 463 నకిలీ సర్టిఫికేట్లను, కొంత నగదును, నకిలీ సర్టిఫికేట్ల తయారీకి కావాల్సిన సామాగ్రిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను దక్షిణ మండల డిసిపి సాయి చైతన్య బుధవారం మీడియాకు వెల్లడించారు. ఎపిలోని గుంటూరుకు చెందిన వేమినేని నాగార్జున (33) అనే వ్యక్తి ది ల్‌సుక్‌నగర్‌లో అర్జున అకాడమి పేరిట 2018లో ఓ విద్యా సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ దూర విద్యను నిర్వహించే వర్శిటీల పేరిట విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీ సుకునేది. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీలకు సంబంధించి ఈ సంస్థ అడ్మిషన్లు తీసుకునేది. అయితే ఇందులో ఆశించిన మేరకు లాభాలు లేకపోవడంతో ఇతను దారిత ప్పాడు. ఇదే సమయంలో గుంటూరుకే చెందిన తనకు పరిచయం వున్న గోగిరెడ్డి జ్యోతి రెడ్డి (32)తో కలిసి నకిలీ సర్టిఫికేట్ల బాగోతానికి తెరలేపింది. ఈ సంస్థకు నాగార్జున ఎండిగా వుండగా జ్యోతి రెడ్డి మేనేజర్‌గా వుంది. వీరితో పాటు ఈ ముఠాలో మీడియేటర్‌గా మొగుళ్ల నరేష్ గౌడ్ (32) వున్నాడు. వీరికి తోడుగా నకిలీ సర్టిఫికేట్ల తయారీలో కీలకంగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన అరవింద్, ఢిల్లీకి చెందిన చిన్నయి బిశ్వాస్‌లు వున్నారు.

నాగార్జున, జ్యోగిరెడ్డి, నరేష్ గౌడ్‌లు నకిలీ సర్టిఫికేట్ల వ్యాపారం చూసుకుంటుండగా అరవింద్, బిశ్వాస్‌లు వీటిని కంప్యూటర్లు, స్కానర్ల సహాయంతో తయారు చేసేవారు. ఇలా వీరు ఆంధ్ర వర్శిటీ, చౌదరి చరణ్ సింగ్ వర్శిటి, అ న్నామలై వర్శిటి, సిక్కిం వర్శిటి, గురు జాంబేశ్వర్ వర్శిటి, సంగం వర్శిటి, మద్రాస్ వర్శిటి, ఓపిజెఎస్ వర్శిటి, జెఎన్‌టియు వర్శిటి, హరియాణా ఓపెన్ వర్శిటి, సిం బోయిసెస్, అంతర్జాతీయ వర్శిటి, మహామాయ టెక్నికల్ వర్శిటి, కళిం గ వర్శిటి, శివాజి వర్శిటి, విక్రం సింహపూరి వర్శిటి, సింగానియా వర్శిటి, బుందేల్‌ఖండ్ వ ర్శిటీ, చెన్నై సీనియర్ సెకండరీ స్కూల్, జాతీయ ఓపెన్ వర్శిటి, యుపిలోని ఒకేషనల్ విద్యా విభాగం, భారత్ సేవక్ సమాజ్‌లకు చెందిన నకిలీ సర్టిఫికేట్లను తయారు చేసేది.





నకిలీ సర్టిఫికేట్ల ముఠా అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ మండల డిసిపి సాయి చైతన్య. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి నరసింహారావు తదితరులున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు జప్తు చేసిన నకిలీ సర్టిఫికెట్లు

పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థుల నుంచి 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలు అంతకు పైగా తీసుకుని నకిలీ సర్టిఫికేట్లను ఈ ముఠా వారికి ఇచ్చేది. తమ సంస్థ మనుగడ కోసం టెలికాలర్లను నియమించుకుని నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులకు ఫోన్లు చేయించేది. ఇలా ఈ ముఠా నాలుగే ళ్లుగా ఈ గోల్‌మాల్ వ్యాపారం నిర్వహించసాగింది. కాగా దీనిపై సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కాగా వ్యవహరించి మంగళవారం నాడు దాడి చేసి ముఠా బండారాన్ని రట్టుచేశారు.

ముఠాకు చెందిన నాయకుడు నాగార్జునతోపాటు జ్యోతిరెడ్డి, నరేష్ గౌడ్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 463 న కిలీ సర్టిఫికేట్లతో పాటు రెండు లాప్‌టాప్‌లు, ఎనిమిది సిం కార్డులు, ఐదు సెల్‌ఫోన్లు, 40 లక్షల రూపాయల విలువ చేసే ఒక ఖాళీ ప్లాట్‌కు సంబంధించిన పత్రాలు, 12 వేల రూపాయల నగదు, ఒక మారుతీ కారు, ఇంకొంత సామాగ్రి జప్తు చేశారు. దీంతో పాటు వెయ్యి మంది విద్యార్థుల సెల్‌పోన్ నంబర్లు వీరి వద్ద లభ్యమయ్యా యి. పట్టుబడ్డ ముఠాను తదుపరి విచారణ నిమిత్తం మీర్‌చౌక్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలపండి

- అడ్డగోలు సంపాదనతో దిగజారిన రాజకీయాలకు తెరతీసిన సిఎం కెసిఆర్
- ఇతర పార్టీల్లోకి అమ్ముడుపోయిన వారిని గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమికొట్టండి
- మీడియాతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** అడ్డగోలు సంపాదనతో సంతలో పశువుల మాదిరి నాయకులను కొనుగోలు చేస్తూ దిగజారిన రాజకీయాలకు సీఎం కేసీఆర్ తెరతీశారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు తీర్పుతో బీఆర్ఎస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేక పవనాలు వీస్తున్న నేపథ్యంలో ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలనే దుర్బద్ధితో అవినీతి రాజకీయాలు చేస్తూ రాష్ట్ర స్థాయి నాయకులైతే రూ.100 కోట్లు తాలూకా స్థాయి నాయకులైతే పదుల కోట్లు మండల గ్రామ స్థాయి నాయకులకు లక్షల రూ॥లను ఎరవేస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారని, అధికార పార్టీలోకి పోయేవారందరు అమ్ముడుపోయినట్లేనని ఆత్మగౌరవం ఉన్నోడు, ప్రజల కోసం ప్రజల పక్షాన ఉంటారన్నారు. అమ్ముడుపోయిన నాయకులపై గ్రామాల్లో ప్రజలు తిరగబడుతూ తిరమికొట్టాలని ప్రజలకు జూపల్లి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికి ఆదర్శమంటూ ఉదరగొడుతున్న నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అపహాస్యం చేస్తున్నారని, ఇందుకోసమేన ఎంతో మంది విద్యార్థులు అమరులయ్యిందా అని ఆయన ప్రశ్నించారు.

ప్రజలు సంఘటితంగా శక్తిగా మారి ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించినదని పాలకులను ప్రశ్నించారు. అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు గురి చేస్తూ పార్టీల్లో చేర్చుకుంటున్నారని, సమయం వచ్చినప్పుడు అందరి భరతం పడుతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే అమ్ముడుపోయిన నాయకులను గ్రామాల్లోకి రానివ్వకుండా ప్రజలు తిరగబడి తరిమికొట్టాలని, యువకులు, మేధావులు, విద్యావంతులు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్పందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెష్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, జూపల్లి అనుచరులు తదితరులు ఉన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల
విభాగ కార్యాలయం, హైదరాబాద్

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

ఇ-నిట్ నం.28/SE/R&B/Elec/Hyd/ 2023-2024, తేది: 29.08.2023

హైదరాబాద్, న్యాయవిహార్ కాంప్లెక్స్ వద్ద గౌరవనీయ హైకోర్టు జడ్జిల నివాసములలో నిర్మింపబడిన బ్లాక్‌లలో ప్రతీ ప్యానెల్ బోర్డుకు రెండు మూలాల నుండి విద్యుత్ సరఫరా యొక్క విస్తరణ మరియు ప్యానెల్ బోర్డుల ఏర్పాటు మరియు రీప్లేస్‌మెంట్ పని. ECV: 59.17 లక్షలు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ, సమయం: 06.09.2023 మ.12.00గం.వద్ద. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in సంప్రదించ వలసిన ఫోన్ నం.9440818170.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), విద్యుత్ సర్కిల్, హైదరాబాద్.

DIPR.No.1482-DP/CL/Advt/1/2023-24 తేది: 30.08.2023



hmda
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.

**HMDA చట్టం 2008 యొక్క విభాగం 15(3) క్రింద బహిరంగ ప్రకటన**

(ప్రభుత్వ ఉత్తర్వు MS.No.143, MA & UD విభాగం, తేది: 02.08.2023)

G.O.Ms.No.33 MA & UD Dt:24.01.2013 ప్రకారం, సదరు సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1)కు అవసరమైనట్లు ప్రకటింపబడిన ఆమోదిత మాస్టర్ ప్లాన్ MDP-2031 లో ఉద్దేశించబడిన భూమి వినియోగానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2008 (2008 యొక్క చట్టం నం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ప్రభుత్వం ఇందుమూలముగా దిగువ పేర్కొన్న ముసాయిదా మార్పు చేస్తోంది. RR జిల్లా శంకరపల్లి మండలం, మోకీలా గ్రామంలోని సర్వే నం. 25 పార్ట్ మరియు 26 పార్ట్‌లోని స్థలం 5049.56 చ.మీటర్ల విస్తీర్ణం ఏదైతే ప్రస్తుతం Go.Ms.No.33 & UD, Dt:24.01.2023 ప్రకారం ఆమోదితమై శంకరపల్లి మండలం యొక్క ప్రకటింపబడిన మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్ MDP-2031 ప్రకారం నివాసిత వినియోగజోన్‌గా ప్రస్తుతం నిర్దేశించబడిందో అది ఇపుడు కమర్షియల్ వినియోగజోన్‌గా అధీకృతంగా నిర్దేశింపబడింది. పై దాని వివరాలు వెబ్‌సైట్‌లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వద్ద అందుబాటులో ఉన్నాయి.

సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున, HMDA.

DIPR No.5985-PP/CL/Advt/1/2023-24 తేది: 30.08.2023


## సెప్టెంబర్ రెండో వారం బిసి డిక్లరేషన్ సభ

### షాద్‌నగర్ వేదికలో పాల్గొననున్న కర్ణాటక సిఎం సిద్దరామయ్య

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** బిసి డిక్లరేషన్ బహిరంగసభ షాద్‌నగర్‌లో సెప్టెంబర్ 8లేదా9 తారీఖులలో జరుగుతుందని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే సామాజిక న్యాయం లభిస్తుందని వెనుకబడిన దళిత గిరిజనులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ కల్పించినదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వి.శంకర్, సంజీవ్‌ముదిరాజ్, ప్రదీప్‌గౌడ్ శ్రీహరి తదితరులుపాల్గొన్నారు.

# 'దళిత బంధు' ఎంపికపై హైకోర్టులో పిల్

### కౌంటర్ దాఖలు చేయాలని సర్కార్‌కు ఆదేశాలు

**హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన దళితబంధు పథకంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. దళితబంధు పథకంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం చట్ట విరుద్ధమని ప్రైవేట్ ఉద్యోగి తేజ తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ బుధవారం ఈ పిల్‌ను వేశారు. లబ్దిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం తొలగించాలని హైకోర్టును పిటీషనర్ కోరారు. ఈ విషయమై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తూ నిర్ణయించింది. కాగా దళితబంధు పథకం కింద ఒక్కో నిరుపేద కుటుం బాలకు 10 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం ఎటువంటి హామీ లేకుం డా పూర్తిగా చెల్లించనవసరం లేకుండా ఆర్థిక సాయం చేస్తోంది. ఈ పథకం కింద తొలి విడతలో 35 వేల మంది కుటుంబాలకు లబ్ది చేకూరింది. ప్రస్తు తం రెండో విడత సాయానికి కూడా ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఈ దఫా ప్రతీ నియోజకవర్గానికి 1,100 మంది చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని రాష్ట్రంలోని అందరు జిల్లా కలెక్టర్లకు సాంఘిక సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది. మరోపక్క దళిత బంధు పథకం రెండో విడత నిమిత్తం 2023-24లో బడ్జెట్‌లో 17,700 కోట్ల రూపా యలను ప్రభుత్వం కేటాయించింది. ఈ సారి దళిత బంధు పథకం లబ్దిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధులు ఎవరికి ఎంపిక చేస్తారో వారినే ఇందుకు అర్హులవుతారని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. అయితే దీనిపై హైకోర్టులో పిల్ దాఖలు కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# డిఎస్సీ పోస్టులు వేయకపోతే ప్రగతిభవన్ ముట్టడిస్తాం

### సిఎం కెసిఆర్‌కు కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** డిఎస్సీ నోటిఫికేషన్‌లో పోస్టుల సంఖ్య అసెం బ్లీలో ప్రకటించిన ప్రకారం 13,500 పోస్టులకు సవరించాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు బహిరంగలేఖనురాస్తూ భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చ రించారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి లేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అసలు ఏం జరుగుతోంది? నీళ్ళు నిధులు నియామకాల నినాదం నెరవేర లేదు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను వదిలే శారు. మిగులు రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చినారు. రాష్ట్రంలో వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. రిటైర్డు అవుతన్నవారి స్థానంలో కొత్తరిక్రూట్ మెంటు లేనే లేదు. అభ్యర్థుల వయోపరిమి పెరుగుతున్నది. అమరవీరుల త్యాగఫలితం ఇదేనా, సకల జనలు ఇందుకోసమే పోరాడినారా అని ఒక్కోసారి తెలం గాణలో జరుగు తున్న అంశాలను చూస్తే బాధవేస్తున్నదని ఆయన ముఖ్యమంత్రిని నిలదీశారు. 2020 డిసెంబర్‌లో అసెంబ్లీలో మీరు 13500 ఉపాధ్యయ పోస్టులు ఖాళీగా వున్నాయని తెలిపి ఇపుడు ఐదువేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వేయడం ఏంటని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఉన్నత విద్యామండలి ముట్టడికి ప్రయత్నిస్తే పోలీసులు విచక్షణరహితంగా దాడిచేశారని కొట్టారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

**O.A. No. 261 of 2023**

Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Mrs Sadhu Srisudhamai ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Mrs. Sadhu Srisudhamai,** W/o. Sadhu Venkata Sesha Kiran Kumar, Aged about 41 Years, Occ: Proprietor of M/s. Sri Tej Movers, # Flat No. 301, Emerald Blaock, My Hime Jewel, Near Gangaram Bus Stop, Madinaguda, Hyderabad - 500049. **Also at: Mrs. Sadhu Srisudhamai,** C/o. M/s. Sri Tej Movers, #4-43, Ground Floor, B K Guda Enclave, Miyapur, Hyderabad - 500049. ...**Defendant/s**

Please take the Summons in the above **O.A. No. 261/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 20,31,965.38/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **29.09.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **29.09.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **18th Day of August, 2023.**
(By order of the Court)

**Signature of the Officer**
**Authorised to issue Summons**


# విద్యుత్ శాఖలో పదోన్నతులపై సమీక్షించండి

### టిఎస్ విద్యుత్ సంస్థలకు హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో కల్పించిన పదోన్నతులను సమీక్షిం చాలని హైకోర్టు తెలంగాణ విద్యుత్ సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో 2014 జూన్ 2వ తేదీ నుండి కల్పించిన పదోన్నతులను సమీక్షించాలని స్పష్టం చేసింది. ప్రధానంగా ఎస్టీ, ఎస్సీ ఉద్యోగులకు సంబంధించి పదోన్నతుల్లో రిజర్వేషన్లు, పర్యవసానంగా రావాల్సిన సీనియార్టీలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. ఫలితంగా నష్టపోయిన బిసి, ఒసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాల్సి ఉంది. అందుకు సంబంధించి కోర్టు ధిక్కరణ కేసును బుధవారం హైకోర్టులో న్యాయమూర్తి అభినందన్‌కుమార్ షావలి ధర్మాసనం విచారించింది. విద్యుత్ సంస్థల తరపున న్యాయవాది వి ఉమాదేవి తన వాదనలు వినిపిస్తూ యాజమాన్యాలు 2019లో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యుత్ సంస్థల్లో దాదాపు 80 మంది సీనియర్ ఇంజనీర్లకు అధికారులకు పదోన్నతుల రివర్షన్‌కు సంబంధించి నోటీసులు ఇవ్వడానికి మరో ఆరు మాసాల గడువును ఇవ్వాల్సిందిగా కోరారు. పిటీషనర్ తరపు న్యాయవాది మహమ్మద్ అద్నాన్ వాదనలు వినిపిస్తూ ప్రతివాదులు కోర్టుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. ఇప్పటికే ఆరు మాసాల గడువు తీసుకుని ఎలాంటి చర్యలు చేపట్టలేదని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఇరువాదనలు విన్న ధర్మాసనం అక్టోబరు 6వ తేదీ లోపు పదోన్నతులను సమీక్షించి హైకోర్టుకు నివేదిక సమర్పించాల్సిందిగా విద్యుత్ సంస్థలను ఆదేశించింది.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-09-23): వనపర్తి; PU55GOL4978925, 5013875. వరంగల్; P592GOL4932394, 4937818, 4960599, 4993200, 5031548, 5050854, 5063461. వరంగల్ జిఎల్; P04IGOL4887753, 5049109, 5052701. (14-09-23): నర్సంపేట; P23DGOL4914335, 5014813. నిర్మల్; PU60GOL4883313, 4946862, 4966163, 5014514, 5024539. నిజామాబాద్; P561GOL4902004, 4911557, 4911380, 4929489, 4966652, 5007368. నిజామాబాద్ జిఎల్; PB94GOL4911062, 4923278, 4931746, 4977192, 4987421, 5035965, 5035355. పటాన్‌చెరు; PY29GOL4987198. పెద్దపల్లి; PZ33GOL4895033, 4986794, 5004802, 5051613. రామగుండం; P6W4GOL4983270, 5016115, 5049172, 5066009, 5061188. సదాశివపేట్; P91HGOL4894304, 4949293, 4983354, 5013842, 5049335. సహాద్‌నగర్; P22DGOL5042374. సంగారెడ్డి; P4D3GOL5031525, 5061463. సతుపల్లి; P94HGOL4897825, 4957556, 5025573. శంషాబాద్; PY30GOL4923583, 4924017, 4937111, 4983640. సిద్దిపేట్; PU57GOL4895367, 4911116. (15-09-23) ఆదిలాబాద్; PV97GOL4883188, 4887809, 4887447, 4903478, 4974092, 5022711. ఆర్మూర్ జిఎల్; PB56GOL4947201, 4957177, 5024688, 5042457. (16-09-23): భద్రాచలం; PX73GOL4895345, 4920916, 5016674, 5025595, 5043791. భోధన్; P90HGOL4923601, 4950160, 5023976, 5034222, 5050390. భోంగీర్; P93HGOL4950152. భూపాలపల్లి; PZ34GOL4993536, 5013435, 5031140, 5043298, 5063554. చౌటుప్పల్; P56MGOL4928095, 5062287. గద్వాల్; P4J7GOL4888513, 4907204, 4947416, 5064486. గజ్వేల్; P99CGOL5022974. హాలియా; P96UGOL4903200, 4919955, 5048641, 5062280. ఇబ్రహీంపట్నం; P19WGOL4895735, 4994185. జగిత్యాల; PU61GOL4883079, 4887417, 4923515. జమ్మికుంట; P6V1GOL4975889. జనగాం; PZ29GOL5043589. కాగజ్‌నగర్; P71MGOL4887165, 4903049, 5006937, 5058167. మహబూబాబాద్ టిఎల్; P89HGOL4977283. (20-09-23); కామారెడ్డి జిఎల్; P86QGOL4883532, 4904907, 4938013, 4939444, 4952716, 4951256, 4948918, 4957661, 4979096, 4976587, 4975271, 4984651, 4991781, 5003468, 5004769, 5018223, 5021922, 5027267, 5023058, 5033215, 5053023, 5062978. కరీంనగర్; P565GOL4975719. ఖమ్మం; P546GOL4918843, 4948803, 4949007, 4957649, 4993412, 5006608, 5005391, 5031943, 5048945. ఖమ్మం జిఎల్; PB54GOL4886686, 4903958, 4921371, 5040159, 5061270, 5061715. కోరుట్ల; PV44GOL4979495, 4984898. కొత్తగూడెం; P7B6GOL4975228, 5061253. మంచిర్యాల; P544GOL4957460, 4993775. మణుగూరు; P21QGOL4950853, 5026616, 5032205, 5061723. మెదక్ టిఎల్; P92HGOL5006864, 5032050. మిర్యాలగూడ; P7B7GOL4893664, 4984603, 5022134, 5044238. నాగర్‌కర్నూల్; P21DGOL5040853, 5051397. నల్గొండ; P558GOL4968163, 4993072, 5023108, 5034289, 5063122.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడవుతాడు.

- రవీంద్రనాథ్ ఠాగూర్

# పెచ్చుమీరుతున్న మృగాళ్ల అకృత్యాలు

మహిళలు నడిరేయి నిర్భయంగా తిరిగి రాగలిగినప్పుడే దేశానికి స్వాతంత్య్రం వచ్చినట్లు పరిగణించాలని మహాత్ముడు పదే పదే వ్యాఖ్యానించేవారు. దానిని పరిగణనలోకి తీసుకుంటే పవిత్ర భారతావనికి ఇంకా స్వాతంత్య్రం రానట్లేనని మనందరం భావించాలి. అఖండ భారతావనిలో కీచకపర్వానికి అంతులేకుండాపోతున్నది. అర్ధరాత్రేకాదు పట్టపగలు, సాయంత్రం ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడుపడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ అందులోనూ జనంమధ్యలో కూడా ఆడపిల్లలకు రక్షణ లేదనేది తెలియందికాదు. అలాని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఈ కీచకపర్వాలు ఆగడంలేదు. నిన్న హైదరాబాద్ నగరంలో ఓ మహిళ సామూహిక అత్యాచారానికి గురైన విషయం వెలుగు చూసింది. కూతురిపై అలిగి వెళ్లిన మహిళపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేయడంతోపాటు ముఖంపై బండరాయితో గుర్తుపట్టలేని విధంగా కొట్టి ప్రాణం తీశారు. ఇంట్లో నుంచి వెళ్లిన మూడు రోజుల తర్వాత నిర్మాణంలో ఉన్న ఒక భవనంలో ఆమెకుళ్లిన శవం గుర్తుపట్టలేని స్థితిలో కన్పించింది. ఓ చిన్న విషయంలో తల్లీకూతుర్ల మధ్య వివాదం రావడంతో తల్లి కోపంగా ఇంటినుంచి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో కూతురు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సమయంలో నిన్న మంగళవారం ఉదయం పోలీసులు మృతదేహాన్ని కనుగొన్నారు. గంజాయి మత్తుకు బానిసలైనవారేవరో ఈ దారుణానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. గతవారంలో జరిగిన మరొక సామూహిక అత్యాచారం కేసులో పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. హైదరాబాద్ లాల్‌బజార్‌కు చెందిన ఒక మైనర్ బాలికను తల్లిదండ్రులు చనిపోవడంతో ఆలనాపాలనా చూసేవారులేకపోవడంతో ఆ బాలికను, ఆమె ఇద్దరు సోదరులను వారం రోజుల కిందట మీర్‌పేట్ పరిధిలోని నందనవనంలో ఉన్నవారి సమీప బంధువుల ఇంటికి తీసుకొచ్చారు. బాలిక దిల్‌సుఖ్‌నగర్‌లో ఒక వస్త్రదుకాణంలో పనికి కుదిరింది. గంజాయికి అలవాటుపడిన నిందితుడు కోరిక తీర్చాలంటూ బాలికను వేధించేవాడు. ఆ బాలిక తీవ్రంగా మందలించడంతో కక్ష పెంచుకున్న ఆ కిరాతకుడు తన ఆరుగురు మిత్రులతో కలిసి ఈ నెల 21వ తేదీన పట్టపగలు బాలిక ఉంటున్న నివాసానికి చేరుకున్నారు. ఇంట్లో పెద్దలు ఎవరూ లేని సమయం చూసి నిందితులందరూ ఒక్కసారిగా కత్తులతో లోపలికి చొరబడ్డారు. బాలిక సోదరులను కత్తులతో భయపెట్టి బాలికను మరొక గదిలోకి తీసుకువెళ్లి ఒకరి తర్వాత ఒకరు అత్యంత కిరాతకంగా అత్యాచారం చేశారు. కొద్దిసేపటికి తేరుకున్న ఆ బాలిక సోదరుడికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి అందులో ఆరుగురిని అరెస్టుచేయగా మరొకరు పరారీలో ఉన్నాడు. దీనిపై రాష్ట్ర గవర్నర్ తీవ్రంగా స్పందించారు. నలభైఎనిమిది గంటల్లో ఈ సంఘటనపై నివేదిక అందించాలని ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపిని గవర్నర్ ఆదేశించారు. అంతకుముందు హైదరాబాద్‌లో ఒక బాలికపై ఆరుగురు కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఉదంతం తీవ్ర సంచలనం రేపింది. ఆ కేసు ఇంకాదర్యాప్తు దశలోనే ఉంది. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయ కేసు అనంతరం పటిష్టమైన చట్టం తీసుకురావడంతో ఈ నేరాలకు కొంతమేరకైనా ఫుల్‌స్టాప్ పడుతుందని ఆశించారు. ఆ తర్వాత ఒకటికాదు, రెండుకాదు వేల సంఖ్యలో ఇలాంటి నేరాలు జరుగుతున్నాయి. జాతీయ నేరవిభాగాల గణాంకాల ప్రకారం 2016–20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత 2020లో ఇరవైఎనిమిదివేలకు పైగా కేసులు చోటు చేసుకున్నాయి. యేడాదియేడాదికి పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో సామూహిక అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న ఈ అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో మరొకపక్క ఎంతో కృషి జరుగుతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు అనేక చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు చేపడుతున్నాయి. అయినా ఇప్పటికీ సమాజంలో లక్షలాది మంది మహిళలు, బాలికలు రకరకాల హింసలకు గురవుతున్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో షీటీమ్స్ లాంటివి పెట్టి కొన్ని ఫలితాలు సాధించినా తెలుగు రాష్ట్రాల్లో ఈ వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. అటుపెద్దలకు చెప్పుకోలేక, ఇటు ఆ వేధింపులు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ విషసంస్కృతి పెరుగుతుందనేందుకు ఈ సంఘటనలు అద్దంపడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందినా, విద్యావిధానంలో ఎన్నో మార్పులు వస్తున్నా, ఈ విషసంస్కృతికూడా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాలమత్తులో జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో ఇలాంటి నేరాలకు ఒడిగడుతున్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత అటు పాలకులపైనే కాదు సమాజంపై కూడా ఉంది. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

# యాచకరహిత భారత్ సాధ్యమా?


**ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనా స్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్ పబ్లిక్ ప్రదేశాల్లో రాసి పెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచకవృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి.**

నేదునూరి కనకయ్య

సమాజంలో ఆదుకోవడం (భిక్షాటన)సాంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో భిక్షాటన కొనసాగుతూనే ఉంది. ఆనాడు ధర్మం కోసం ప్రజారక్షణ కోసం ఉండేది. కానీ నేడు భిక్షమెత్తే విధానాలు మారిపోయాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు 'నోటుకు ఓటు' నినాదంతో భిక్షమెత్తుకోవడం కొత్త రూపురేఖలు మార్చుకుంది. హైదరాబాద్‌లో యాచక వృత్తి సర్వే 1956లో హైదరాబాద్ నగరాన్ని ఉమ్మడి ఎపి రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచకవృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచక రహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం భిక్షాటనపై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే జరిపింది. 1956లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో యాచకవృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక, సామాజిక, ఆర్థిక ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేతసర్వే చేసింది. 1956లో భిక్షాటన వృత్తిలో ఉన్నవారి సంఖ్య ఐదువేల మంది ఉండగా 2016 నాటికి ఇరవైఐదువేలకు పెరిగింది. గత60 యేళ్ల హైదరాబాద్ మహానగర మున్సిపాలిటీ పరిధిలో భిక్షగాళ్ల సంఖ్యలో పెరుగుదల 400శాతం ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృద్ధి రేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్‌లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం, వృద్ధాప్యం, పేదరికం, నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి పట్టణాలకు వలస వచ్చి వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థికఒత్తిడి, అప్పుల బాధలు తట్టుకోలేని వారు హైదరాబాద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని ఐఇఇ తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్‌హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్‌లో యాచక వృత్తిపై ఆధారపడిన వారు 10466 వరకు ఉన్నారు. వారి వార్షికాదాయం రూ.15కోట్ల వరకు ఉంటుందని వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం, నివాసం, తాగుడు, డ్రగ్స్, సినిమా మొదలైన వాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. భిక్షాటన వృత్తిలో ఉన్న 82 శాతం సమాజంలో బలహీన, వెనుకబడిన వర్గాల నుండి వచ్చినవారే అధిక సంఖ్యలో ఉన్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దేశం గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ దేశంలో భిక్షాటన ఒక వృత్తిగా కొనసాగుతుంది. భిక్షాటన నిషేధిత చట్టాలు కాగితాలకే పరిమితం కావడం వల్ల భిక్షాటన వృత్తి సామాజిక సమస్యగా పరిణమించింది. భిక్షాటన ఒక మాఫియాగా కొనసాగుతున్నట్లు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు రుజువు చేశాయి. దేశంలో భిక్షాటన పేరుమీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తుమందుఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని, వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేని వారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు. వర్ధమాన పేద దేశాలతోపాటు అభివృద్ధి చెందిన దేశాల్లో యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాలు ఉండి తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేనివారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959లో బాంబే భిక్షాటన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది. దేశంలో చట్టపరమైన నిషేధంఅమలు కాకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమవుతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కలప్రకారం నాలుగు లక్షల మందికిపైగా




యాచకులు ఉన్నారు. వీరిలో పురుషులు 2.21 లక్షలు మహిళలు, 1.91 లక్షలు ఉన్నారని తేలింది. పశ్చిమబెంగాల్‌లో 81వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలోఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసిపిల్లలను ఎత్తుకెళ్లి వారిని వికలాంగులనుచేసి దేవాలయాలు, మసీదులు చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. కొన్ని కేసులు కూడా నమోదైనాయి. పట్టణాల్లో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యధేచ్ఛగావిక్రయిస్తున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారంచేస్తున్నారు. యాచక మాఫియా నకిలీ ట్రాన్స్‌జండర్‌లతో హైదరాబాద్‌లోని ట్రాఫిక్ కూడళ్లలో భిక్షమెత్తించిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో ఉన్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో ఉన్న పురపాలక సంఘాలు భిక్షాటనలో ఉన్నవారికి నివాసం, ఉచిత వైద్యం, ఆహారం, ప్రాణరక్షణ మందులు, ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది. భిక్షగాళ్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం 'స్మైల్' పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో 20వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు. హిజ్రాల పట్ల సమాజంలో ఉన్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రదమైన జీవితానికి భరోసా, భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాచక వృత్తి నిషేధిత చట్టాలు అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే కానీ ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత వైఖరి అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరేకార్యక్రమాల కొరకు నిధులను మళ్లించిన సంఘటనలు చోటుచేసుకోవడం శోచనీయం. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరులో భిక్షగాళ్లు ఎక్కువ ఉన్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న 101 మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగళూరులో 720 మంది భిక్షాటనలో ఉన్నట్లు లీగల్ సర్వీసెస్ ఆథారిటీ గుర్తించింది. భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు 1098 టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసింది. బీహార్‌లో కూడా భిక్షాటనవృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. భిక్షాటన వృత్తి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలలో పేదరిక నిర్మూలన ఒకటి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలు చేసి హరిజన గిరిజన, మహిళా, మైనార్టీ వర్గాల సంక్షేమానికి పాటుపడాలి. మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం యాచకులకు వర్తింపచేసి వారికి ఉపాధిఅవకాశాలు కల్పించి పేదరికం నుండి వారికి విముక్తి కల్పించాలి. పట్టణాల్లో, మెట్రోనగరాల్లో యాచకవృత్తిలో ఉన్న వారిని గుర్తించి వారిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనలు దోహదపడే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలలో శిక్షణఇవ్వాలి. యాచకవృత్తిలో ఉన్నబాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాలలకు ఇంటర్మీడియేట్ వరకు విద్యాహక్కు ప్రకారం ఉచిత విద్య అందించాలి. యాచకుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి దోహదపడే వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టి వారికి వృత్తి విద్యను అందించి వారిలో ఉపాధి అవకాశాలు పెంపొందించాలి. ప్రభుత్వం, అధికారులు మున్సిపాలిటీ పరిధిలో నగరాలలో మెట్రో నగరాల్లో పోలీసు అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతానికి యాచకవృత్తి నిషేధం పునరావాసం కోసం ఒక నోడల్ అధికారాని నియమించి యాచకులు బెడదను అరికట్టాలి. యాచకులకు షెల్టర్లనెలకొల్పి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. మురికివాడల్లో నివసించే యాచకుల కొరకు ప్రభుత్వం ఉచిత నివాసం, వైద్యసౌకర్యం, రేషన్ సౌకర్యం కల్పించి వారికి నెలకు సరిపోయే ఆహార వస్తువులు బియ్యంపప్పు ధాన్యాలు సరఫరా చేయాలి. ప్రభుత్వం, పోలీసుశాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థనస్థలాల్లో బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో భిక్షాటనను నిషేధిస్తూ పెద్ద బోర్డులు, ఫ్లెక్సీలుపెట్టి ప్రచారం చేయాలి. సమాచారాన్ని ఇవ్వడానికి పోలీసుశాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌పబ్లిక్ ప్రదేశాల్లో రాసిపెట్టాలి. బలవంతపు భిక్షాటనలోకి దించినవారి మీద యాచకవృత్తి నిషేధ చట్టం ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, కఠిన శిక్షలు ఉన్నట్లు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాలి. ప్రభుత్వ యాచక వృత్తి నిషేధానికి కంటే ముందుగా యాచకవృత్తిలోకి వ్యక్తులు రాకుండా అడ్డుకొనే అంశాల పట్ల శ్రద్ధపెట్టాలి. ●



ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపుచెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.

తులసీదాస్



మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు. కానీ మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.

బెర్ట్రాండ్ రస్సెల్

# మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు!

కామిడి సతీష్‌రెడ్డి

ఎన్నికల సీజన్ వచ్చేసింది. ఆయాపార్టీల నాయకులు, యువత ఇప్పటికీ మద్యం జోష్‌లో ఊగుతూ ఉన్నారు. ఉమ్మడి వరంగల్‌జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ ఉన్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు, ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు, మద్యంమత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నారో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో రాత్రి పూట తాగి సీసాలు పగులగొట్టి, మలమూత్ర విసర్జన చేస్తూ అటు పాఠశాలల వాతావరణం కలుషితం చేస్తున్నారు. గది, కిటికీ అద్దాలు పగులగొట్టడం వస్తువులను దొంగలించడం కూడా చేస్తున్నారు. బాగా తాగి పరిమితి ఎక్కువై తూలుతున్నారు. వాకింగ్ ట్రాక్‌ల వద్ద, చెరువుల కట్టల మీద తాగడమే కాక సీసాలు పగులకొట్టి ఆ సీసా ముక్కలను చెరువులలో వేయడం, కట్టమీద వేదజల్లడం వల్ల వాకర్స్ ఇబ్బందిపడుతున్నారు. మద్యానికి బానిసైన కొంత మంది నిత్యం మద్యం దుకాణాల వద్ద కనిపిస్తు న్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూం అందుబాటులో ఉన్నా చాలావరకు వినియోగించుకోవడం లేదు. మందు కొను గోలు చేసి మద్యం దుకాణాల పక్కన, రహదారుల పక్కన తమకు అనువుగా ఉన్న స్థలాలను ఎంచుకొని ఆరుబయటేబాగా తాగేస్తున్నారు. పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం, మద్యంమత్తులో వాగ్వాదం పెరిగి ఒకరికొకరు గొడవపడడం, నానాహంగామా చేయడం సర్వసాధారణంగా మారింది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు, స్థానికంగా నివాసముండేవారు ఇబ్బందులుపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంత మంది దుకాణాల వద్ద అంతర్గత రహదారుల పక్కన చెట్ల కొమ్మలు, పొదల మధ్య, కెనాల్ ప్రాంతాల్లో కాస్త స్థలంచూసుకొని మద్యం తాగుతున్నారు. అధికారుల తనిఖీలు అంతగా కనిపించకపోవడంతో ఈ తతంగం యధేచ్ఛగా సాగిపోతోంది. అడిగేవారు లేకపోవడంతో మందుబాబులు మరింతగా రెచ్చిపోతున్నారు. పలుచోట్ల వెంచర్లుగా మారిన ప్రాంతాలు చదునుగా ఉండడంతో సాయంత్రమైందంటే అక్కడకు చేరి తాగుతున్నారు. ఆ మత్తులో కొంతమంది సరిగా నడవలేక ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. అదే సమయంలో తమ వాళ్లు ఎక్కడున్నారో, ఎప్పుడొస్తారో తెలియక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. పోలీసు అధికారుల తనిఖీలులేకపోవడం, పెట్రోలింగ్ వాహనాలు మద్యంషాపుల ముందు హారన్ కొట్టకుండా వెళ్లడం, సంబంధిత అధికారులకు నెలనెలవారిమామూళ్లు ముట్టడం వల్ల వారు దరిదాపుల్లోకి రావడం లేదనే ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలోని మద్యంషాపుల వద్ద ఉంది. అధికారులు స్పందించి మద్యంషాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. ●



# ప్రజావాక్కు

## ఎన్టీఆర్ స్మారక నాణెం

**ఉమ్మడి** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శతజయంతి సంవత్సరం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణెం విడుదల చేయడం తెలుగు వారందరికీ గర్వకారణం. ఎన్టీఆర్ తెలుగు చలనచిత్ర రంగంలో రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగువారి గుండెల్లో పూజ్యనీయులయ్యారు. ఆయన రాజకీయ పార్టీని స్థాపించి తక్కువ కాలంలోనే తిరుగులేని విజయం సాధించి ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. రాజకీయం అధికారం కోసం కాదు ప్రజాసేవకోసమే అంటూ పరితపించిన గొప్ప నాయకులు ఎన్టీఆర్. రూ.2 కిలో బియ్యం పేదలకు పక్కాఇళ్లు, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతులకు విద్యుత్ రాయితీ, మండలాల వ్యవస్థ తీసుకురావడం మొదలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశనం చేసి మహోన్నతులు ఎన్టీఆర్. ఆయన తెలుగుభాష ఉన్నతికి ఎనలేని సేవలందించారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## ఏమిటా విమర్శలు?

**తెలంగాణ** శాసనసభ ఎన్నికలలో ముఖ్యమంత్రికెసిఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేయడం తప్పన్నట్టుగా కాంగ్రెస్, బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. కెసిఆర్ పిరికివాడంటూ విమర్శిస్తున్నారు. బిజెపికి చెందిన నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్‌గాంధీ రెండు స్థానాల నుంచి పోటీ చేశారు. వీరికన్న ముందుఎన్టీఆర్ ఏకంగా మూడుస్థానాల నుంచి పోటీ చేశారు. ఇలా ఇంకా ఎంతో మంది నాయకులు రెండు లేదా అంతకన్న ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేశారు. అందుకు వారికేవో కారణాలు ఉండి ఉంటాయి. అలాగే కెసిఆర్‌కి కూడా ఓ కారణం ఉండి ఉంటుంది. సిట్టింగ్ స్థానంలో గెలవలేననే అనుమానంతో మరో చోటుకి పారిపోయాడని కెసిఆర్‌ను ప్రతిపక్షాలు విమర్శించడం అర్థరహితం.

-మిథునం, హైదరాబాద్

## విధుల నుంచి తొలగించాలి

**ఓటర్ల** జాబితా తనిఖీల్లో పలువురు వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువ లను అధికారులు కాపాడాలి.

-కె.నారాయణస్వామి, నల్గొండ జిల్లా

## అతని కంటె ఘనుడు

**చిరంజీవి** తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు. ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయారు. చిరంజీవి తమ్ముడు పవన్ కళ్యాణ్ తన పార్టీజనసేనను అతికష్టం మీద ఒక చోట గెలిపించుకుని తాను పోటీ చేసిన రెండు చోట్లా అతి దారుణంగా ఓడిపోయారు. అయితే ఏంటి? 2024 ఎన్నికలలో తన తడాకా చూపిస్తానంటూ బయలుదేరుతున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నారు. జగన్‌ను ఎలాగైనా ఓడించడమే తన లక్ష్యమంటున్నారు పవన్ కళ్యాణ్, తాను అనుకున్నది సాధించగలిగితే పవర్ పొలిటిషియన్ అవుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## హాస్టళ్లలో కూలీలు

**తెలంగాణ** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసిసంక్షేమ హాస్టళ్లలో పనిచేసే వంట మనిషి, వాచ్‌మెన్, స్వీపర్, ఉద్యోగుల నెలనెల జీతాలు తీసుకొని ఇంటి వద్ద ఉంటూ హాస్టళ్లలో వారికి బదులుగా మరొకరిని కూలీలను నియమించడం జరిగింది. వారికి వచ్చే నెలజీతం నుండి కూలీలకు నెలకు ఐదువేల రూపాయల వరకు ఇవ్వడం జరుగుతుంది. నెలకు ఒకసారి వచ్చి రిజిస్టర్‌లో సంతకాలుపెడుతున్నారు. అనారోగ్య సమస్యలు అనిచెప్పి పని చేయకుండా దర్జాగా తిరుగుతున్నారు. కనుక హాస్టళ్లలో ఉద్యోగులు తప్పకుండా ఉండి ఎవరి విధులు వారే నిర్వహించాలి. పనిచేయని ఉద్యోగులను డిస్‌మిస్‌చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో ఉద్యోగులు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదు. పనిచేయడం లేదు. ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

## మాతృభాషలకు ప్రోత్సాహం

**సిబిఎస్ఈ** అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రంనిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020 కూడా బలంగా చెబుతుంది.

-జి.అశోక్‌కుమార్, కరీంనగర్‌జిల్లా

# సమస్యల పరిష్కారంలో కాలయాపనేల?

మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తుండే వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిలా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వాల పనితీరుకు అద్దంపట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాబోయే నాలుగు నెలల్లో మన రాష్ట్ర ప్రభుత్వ గడువు, 10 నెలల్లో కేంద్ర ప్రభుత్వ గడువు తీరిపోయి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ అపరిష్కృత సమస్యల సాధనకు ఇదే చివరి సమయమని ఉద్యోగులు భావిస్తున్నారు. ఈ తరుణంలోనేఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన బాట పడుతున్నారు. ఆ మేరకు ఉమ్మడి ఐక్య ఉద్యమ కార్యక్రమాన్ని తీసుకొని దశలవారీగా ముందుకు వెళుతున్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్య, ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ యుఎస్‌పిసి పోరాట కార్యక్రమాలు చేస్తున్నది. సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు మాత్రం పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వాల పన్నులు, సెస్సుల బాదుడుకు తోడుగా పెండింగ్‌లో ఉన్న ఏ ఒక్క సమస్య కూడా నేటికీ పరిష్కారం కాకపోగా, ఒకటో తారీఖునే వచ్చే వేతనాలు నెల చివరి వరకు రాకపోవడంతో అది ఒక డిమాండ్‌గా చేయాల్సిన దుర్భర పరిస్థితులు దాపురించాయని ఆందోళన చెందుతున్నారు. ప్రతినెల మొదటి తేదీన వేతనాలు పడేలా ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న హక్కు గత కొన్నేళ్లుగా ఏనాడు, ఏ నెలలో పొందిన దాఖలాలు లేవు. ఉద్యోగులకు వేతనాలే ప్రధాన ఆదాయ వనరు. కావున ఆ పూచీకత్తుతో ఇంటికో, వాహనానికో, వ్యక్తిగత రుణమో, పిల్లల చదువుల కోసమో చేసిన అప్పుల, ఇఎమ్ఐలు చెల్లించకపోవడంతో బ్యాంకులో సిబిల్ స్కోర్ పడిపోతుంది. బయట అప్పు అడగలేక ఆత్మన్యూనతతో ఉద్యోగ, ఉపాధ్యాయులు కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా! తెలంగాణ ధనిక రాష్ట్రమని, మిగులు బడ్జెట్, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ ప్రచార గొప్పలే కానీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. ఇది వాస్తవం కాదా! ట్రెజరీల్లో ఆమోదం పొందిన వివిధ రకాల బిల్లులు నెలల తరబడి పెండింగులో ఉన్నాయి. అంతేకాదు ఉద్యోగుల జీవితకాలం పొదుపు చేసుకున్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ క్లైములు, పెన్షనర్ బెనిఫిట్స్, పిఆర్సీ బకాయిలు తదితర బిల్లులు రావడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి పిఆర్సి గడువు 30 జూన్ 2023తో ముగిసినా, పూర్తి స్థాయిలో ఆ ఒప్పందాలు అమలు జరగలేదు. గత పిఆర్సీలోనే 22 నెలల ఆర్థిక ప్రయోజనాలు నష్టపోయిన తీరు, మిగిలిన బకాయిలు రాని అనుభవంతోనైనా వెంటనే మధ్యంతర భృతి సాధించుకోవడంతోపాటు పీఆర్సీ కమిటీ వేసేలా ఒత్తిడి తేవాల్సి ఉంది. అధికారంలో ఎవరు ఉన్నా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిస్తున్న తీరు ఈ మధ్య ఎక్కువ అవుతుందని సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన



చెందుతూ, ఉద్యోగ సంఘాల నాయకులపై గుర్రుగా ఉన్నారు. గత కాలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల నిస్వార్థ సేవ, పోరాటాలు, త్యాగాల వల్ల సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా సంఘాల నాయకులు ఉదాసీన వైఖరి మూలంగా కోల్పోవలసి వస్తుందంటూ ఆవేదన చెందుతున్నారు. సంఘ నాయకులుగా, ఎమ్మెల్సీలుగా బాధ్యతల్లో ఉన్నవారు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన వాళ్లు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పణంగా పెట్టడం చూస్తుంటే బాధగా ఉందని పెన్షనర్లు, అనుభవజ్ఞులు నిర్ఘాంతపోతున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పాలన కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలకు పాల్పడినప్పుడు ఉమ్మడి ఉద్యమం చేసి సమ్మెకు పిలుపు నిచ్చి న్యాయమైన హక్కులను సాధించుకున్నారు. సమస్యలను పరిష్కరించుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీకాలంలో వారు అదేవిధంగా వ్యవహరిస్తే అదే తీరుగా ఉమ్మడి ఐక్యకార్యాచరణతో హక్కులను సాధించుకున్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని, మరువలేనిదని నాడు పలికిన ఉద్యమ నాయకులే నేడు పాలకులైన వేళ కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను చూస్తుంటిమి కదా అని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఒక్కతాటిపైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణతో సాగాల్సిన సమయంలో మీనమేషాలు లెక్కిస్తూ ఉదాసీనంగా ఉన్నారు. ఒకవైపు ప్రజాసేవ పేరుతో ఐదేళ్ల పాలకులైన వారికి పెన్షన్లు, మరోవైపు 30 సంవత్సరాల పైబడి ఉద్యోగ సేవలు అందించిన వారికి నో పెన్షన్ ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వమంటే? రేపో మాపో పిఆర్సీ, ఐఆర్ ప్రకటన అనే లీకులు ఇస్తూ కాలం వెళ్లదీస్తుంది నిజం కాదా? రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి. పిఆర్సీ కమిటీ వేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేయడంలో ద్వంద్వ నీతిని వీడాలి. ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి. గత ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి. బదలీలు, పదోన్నతులు, హెల్త్‌కార్డులు, ఇలా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న వేళ ఇన్నాళ్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన సేవల మూలంగా ప్రభుత్వాలని పేరు ప్రతిష్టలు, అవార్డులు వచ్చాయని మాటలు చెప్పడమే కాకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని సమస్యలు పరిష్కరించేలా వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి. అవి కార్యరూపం దాల్చాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రజల నుండి వేరు చేసేలా దేశంలోనే ఎక్కువగా జీతాలు ఇస్తున్నామనే ప్రచారం ప్రభుత్వాలకు ఏమాత్రం మంచిదికాదు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎమ్మెల్సీలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలి. పాలకులు బేషజాలకు పోకుండా వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ధర్నాలు, ర్యాలీలకు పోకుండా చర్చల ద్వారా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కనీస బాధ్యతను పాలకులకు మరువరాదు. ఫ్రెండ్లీ గవర్నమెంటే కదా మరి ఎందుకు ఇంకా ఆలస్యం. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

### పిఎస్ఎల్వి సి-57 రాకెట్ ద్వారా

# ఆదిత్య ఎల్1 ఉపగ్రహం ప్రయోగం

## నేడు శాస్త్రవేత్తల కీలక సమావేశాలు

## శనివారం మధ్యాహ్నమే ప్రయోగం

## సూర్య పరిశోధనల లక్ష్యంగా ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధం



షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్వి సి-57



పిఎస్ఎల్వి సి-57 రాకెట్ శీర్షభాగంలో అమర్చిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఒక వైపు చంద్రయాన్ ప్రయోగ విజయాన్ని ఆస్వాదిస్తూనే మరో వైపు ఆదిత్య ఎల్1 ప్రయోగానికి సిద్ధమైంది. సతీష్ థవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 11.50 గంటలకు పిఎస్ఎల్వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను ప్రయోగిస్తున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 59వ ప్రయోగం. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ ఆదిత్య ఎల్1ను మోసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. 1500 కిలోల బరువు ఉన్న సూర్య పరిశోధనల కోసం ఇస్రో రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్ షీల్డ్ మధ్య అమర్చారు. ఉపగ్రహం బరువు కొంచెం ఎక్కువగా ఉన్న కారణంగా ఈ రాకెట్‌ను ఎక్స్ఎల్ తరహాలో రూపొందించారు. సాధారణ పిఎస్ఎల్విలలాగే రాకెట్ క్రింది భాగంలో ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు ఉంటాయి. అయితే వీటి పొడవు కొంత ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ఎక్స్ఎల్ తరహాలో రూపొందించిన రాకెట్ పొడవు పెరుగుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికి పిఎస్ఎల్వి రాకెట్లలో రెండు తప్ప మిగతావన్నీ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యకు చేర్చి ఉన్నారు. ఈ సిరీస్‌లో ప్రతిష్టాత్మకమైన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే రాకెట్ 59వది. గురువారం ఎంఆర్ఆర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ప్రయోగ ఏర్పాట్లు పర్య వేక్షిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి ముందే షార్‌ను చేరుకొని ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని వీక్షించనున్నారు.

# తమిళనాడుకోసం రోజుకు ఐదువేల క్యూసెక్కుల కావేరి జలాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** కావేరి జలవనరుల యాజమాన్య అథారిటీ కర్ణాటక రాష్ట్రప్రభుత్వానికి తాజా ఉత్తర్వులు జారకీచేసింద.ఇ తమిళనాడులో ఉన్న పంటల సాగుకోసం తక్షణమే ఐదు వేల క్యూబిక్ అడుగుల జలాలను విడుదలచేయాలని ఆదేశించింది. అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న బిల్లిగుండులు రిజర్వాయరునుంచి వచ్చే 15 రోజులపాటు ఈనీటిని విడుదలచేయాలని సెప్టెంబరు 12వ తేదీవరకూ ఈ జలాలు తమిళనాడుకు ఎంతో అవసరమని తేల్చింది. న్యూఢిల్లీలో జరిగిన కావేరి జలవనరుల బోర్డు సమావేశం రెండు గంటలపాట ఎసాగింది. తమిళనాడు మినహా ఈ సమావేశంలో జలవనరులశాఖ అదనపు కార్యదర్శి సందీప్‌సక్సే నా ఇతర రాష్ట్రాలప్రతినిధులు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. సుదీర్ఘ చర్చల తర్వాత తమిళనాడు తమకు 24 వేల క్యూసెక్కుల కావేరి జలాలు అవసరమిన కర్ణాటక కేవలం మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామంటున్నదని వాదనలు వినిపించిన సంగతి తెలిసిందేజ. దీనిపై తాజాగా జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో తమిళనాడుకు రోజుకు ఐదువేల క్యూసెక్కుల జలాలను విడుదలచేయాని ఉత్తర్వులు జారీచేసింది. వర్షపాతం తక్కువగా నమోదుకావడం, భారీ వర్షాలు కూడా లేకపోవడం, కర్ణాటకలో ఉన్న రిజర్వాయర్లలో ఉన్న నీటిని సరఫరా చేయాలని సూచించారు. కర్ణాటక పరిధిలో ఉన్న నాలుగు డ్యామ్‌లలో ఉన్న కావేరి జలాలు ఎంతమేర నీటిని సరఫరాచేయగలవనేఇ అందచనావేయనున్నట్లు తెలిపారు. అయితే జలవనరుల శాఖనిర్వహిస్తున్న డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తుందని చెప్పారు. కావేరి బోర్డు రోజుకు 7200 క్యూసెక్కులు విడబుదలచేయాలని తమిళనాడుకు వచ్చే పదిరోజులపాటు ఈనీరు ఎంతో అవసరమని సూచించింది. అయితే కర్ణాటక మాత్రం నీటిని విడుదలచేయకుండా తన రిజర్వాయర్లలోస్టోరేజిని పెంచుకుంది. సాగునీటికి జలాల వినియోగం వల్ల తమిళనాడు రిజర్వాయర్లలో జలాలు అడుగంటుతున్నాయి. కర్ణాటక తాము మూడువేల క్యూసెక్కులు మాత్రమే ఇస్తామని వాదిస్తే కావేరి బోర్డు ఈప్రతిపాదనను తిరస్కరించింది.

# సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో భారత సంతతి మాజీ మంత్రి



**సింగపూర్, ఆగస్టు 30:** భారతీయ సంతతికి చెందిన సింగపూర్ వాసి తార్మాన్ షణ్ముగరత్నం సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో ముందున్నారు. సెప్టెంబరు ఒకటవ తేదీ జరిగే ఎన్నికల్లో ఇద్దరు చైనా సంతతికి చెందిన వాణిజ్యవేత్తలతో పాటు ఇపుడు తమిళసంతతికి చెందిన ముఖ్యుడు కూడా సింగపూర్ అధ్యక్ష ఎన్నికల రేసులో నిలిచారు. 66 ఏళ్ల తార్మన్‌తోపాటు 75 ఏళ్ల ఎన్జి కాక్‌సాంగ్ , మరో 75 ఏళ్ల ప్రతినిధి తాన్‌కిన్ లియాన్‌లు పోటీలో ఉన్నారు. పభుత్వ అధీనంలోని ఇన్వెస్ట్‌మెంట్‌కంపెకనీ చీఫ్‌ఎన్జీ కాక్‌సాంగ్ పనిచేసారు. ముగ్గురు వ్యక్తులమధ్యనే ఈపోటీ ఉంటున్నది. వారి ఎన్నికల ధరావతులు సింగపూర్ డాలర్ల రూపంలో 40,500 చొప్పున చెల్లించారు. ఈ ముగ్గురు కూడా డిపాజిట్లు కోల్పోని విధంగా అర్హత సాధించుకోగలుగుతారని అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుత అధికారంలోని పీపుల్స్ యాక్షన్‌పార్టీ ప్రభుత్వంలో తార్మన్ సీనియర్ మంత్రిగా కూడా పనిచేస్తున్నారు. అధ్యక్ష రేసులోకి వచ్చేందుకే తార్మన్ రాజకీయ,ప్రభుత్వ పదవులన్నింటికీ గత జులైలోనే రాజీనామా చేసారు. ఆ తర్వాతనే అధ్యక్షపదవికి పోటీకి వస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తు మొత్తం సవాళ్లతో కూడున్నదని ఈ పోటీలో తనకున్న అనుభవం, సామర్థ్యాలను అన్నింటినీజోడించి పనిచేస్తానని తార్మన్ చెప్పారు. జాతీయ,అంతర్జాతీయంగా కొన్ని దశాబ్దాల అనుభవం తనకు ఉన్నదని తార్మన్ చెప్పారు. తనకు అవకాశం వస్తే సింగ పూర్‌ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్థికవేత్తగాను, ప్రజాప్రతినిధిగాను, ఆర్థికరంగంలోని మానిటరీ అధికార సంస్థకు గాను ఆయన పనిచేసారు. 2001 రాజకీయాల్లోకి వచ్చేముందు కూడా ఆయన ఈ ప్రముఖసంస్థల్లో పనిచేసారు. డిప్యూటీ ప్రధాన మంత్రిగా 2011 నుంచి 2019 వరకు పని చేసారు. అంతేకాకుండా విద్యాశాఖ, ఆర్థిక మంత్రిగా కూడా పనిచేసారు. ఎన్నీ తనను తాను అభ్యర్థిగా చైనా భాషలోను, మాలై, తమిళ భాషల్లో పరిచయం చేసుకున్నారు.సింగపూర్ అధ్యక్షపదవికి ప్రాధాన్యత ఎంతో ఉంది. రాజకీయేతర పదవి అయినప్పటికీ అధ్యక్షుడు పలు కీలకవ్యవహారాల్లో ముఖ్యనిర్ణయాధికారిగా ఉంటారు. కీలక ప్రభుత్వ నియామకాల్లోను, జాతీయ ఆస్తుల పరిరక్షణ ప్రతినిధిగాను వ్యవహరిస్తుంటారు.

# కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌కు ఊరట

## సస్పెన్షన్ ఎత్తివేయాలని సభాహక్కుల కమిటీ నివేదిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పార్లమెంటు హక్కుల కమిటీ లోక్‌సభ పక్ష కాంగ్రెస్ నేత ఎంపి ఆధిర్‌రంజన్‌చౌదరిపై విధించినసస్పెన్షన్‌ను ఎత్తివేయాలని తీర్మానించింది. లోక్‌సభలో కాంగ్రెస్ సభా పక్షనేతగా వ్యవహరిస్తున్న చౌదరి వర్షాకాల సమావేశాల్లో స్పీకర్ సస్పెన్షన్ వేటువేసారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని ఆయన్ను సస్పెండ్‌చేస్తూ ప్రకటించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈ తీర్మానంప్రవేశపెట్టారు. ఆధిర్‌రంజన్ చౌదరి సభా సాంప్రదాయాలను పటించలేదని, సభా హక్కులను ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదించారు. దీనిపై స్పీకర్ ఆధిర్‌పై సస్పెన్షన్‌వేటు వేస్తూనే సభా హక్కుల కమిటీకి నివేదించారు. కమిటీ నివేదిక అందేంతవరకూ ఆధిర్‌రంజన్‌పై సస్పెన్షన్ కొనసాగుతుందని లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. బిజెపి ఎంపి సునీల్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఉన్న సభా హక్కుల కమిటీ ఈమేరకు సస్పెన్షన్ ఎత్తివేయాలని తీర్మానించింది. కమిటీలోని ఇతర బిజెపి సభ్యులు కూడా తీర్మానాన్ని సమర్థించారు. ఆధిర్ రంజన్‌చౌదరి ప్యానెల్‌ముందు హాజరయి తన వివరణ ఇచ్చారు. తాను ఎవ్వరినీ కించపరచాలనే ఉద్దేశ్యంతో ఆ వ్యాఖ్యలుచేయలేదన్నారు. మోడీజీ మణిపూర్ అంశంపై నీరవ్‌గా ఉన్నారని అన్నాను. నీరవ్ అంటే మౌనంగా ఉన్నారని అర్థమని, తన ఉద్దేశ్యం మోడీని కించపరచాలని కాదని ఆయన లేనిది ఆయన దర్బారులోకు తనను సస్పెండ్‌చేయాలని ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. ఆధిర్‌రంజన్ సస్పెన్షన్ అప్రజాస్వామికమని పేర్కొంటూ కాంగ్రెస్ ఉభయసభల్లోనే కాకుండా బయట కూడా పెద్ద ఎత్తున నిరసన ప్రకటించింది.

## చైనా మ్యాప్ వివాదం..

# మోడీ చెప్పేవి అబద్ధాలని యేళ్లుగా చెప్తున్నా: రాహుల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా విడుదల చేసిన మ్యాప్‌పై ప్రధాని మోడీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. చైనా దురాక్రమణ విషయంలో మోడీ చెప్పే మాటలు అబద్ధమని పునరుద్ఘాటించారు. 'లడఖ్‌లో అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించలేదని ప్రధాని మోడీ చెబుతున్నారు. కానీ ఆ మాటలు అబద్ధమని నేను కొన్నేళ్లుగా మొత్తుకుంటున్నాను. చైనా దురాక్రమణ గురించి లధఖ్ ప్రజలందరికీ తెలుసు. ఈ మ్యాప్ అంశం చాలా తీవ్రమైంది. వారు మన భూభాగాన్ని లాగేసుకున్నారు. ప్రధాని మోడీ దీనిపై ప్రకటన చేయాలి' అని రాహుల్ డిమాండ్ చేశారు. అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ చైనా రూపొందించిన మ్యాప్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇది సరిహద్దుల వివాదాలను మరింత రగల్చడమేనని అభిప్రాయపడింది. చైనా ఆధారాల్లేకుండా మ్యాప్‌నురూపొందించిందని స్పష్టంచేసింది. అసంబద్ధమైన వాదనల ద్వారా ఇతరుల భూభాగాలను తమవని చెప్పుకోజాలరు అని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. భారత్ కొన్నిరోజుల జి-20 శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో ఈ మ్యాప్‌ను విడుదల చేయడం విశేషం.

# ఆరు నెలల్లోనే రెట్టింపయిన పర్యాటకుల సంఖ్య

## దేశ పర్యాటక స్థలాలపై విదేశీయులకు పెరుగుతున్న ఆసక్తి



**న్యూఢిల్లీ,ఆగస్టు 30:** విదేశీ పర్యాటకుల రాక భారత్‌కు ఈ ఏడాదిలో గణనీయంగాపెరిగింది. గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది 106శాతం వృద్ధి నమోదయినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్యకాలంలోనే ఈ విదేశీయుల రాక పెరిగినట్లు గుర్తించారు. పర్యాటకరంగం వృద్ధికోసం భారత్ శాయశక్తులా కృషిచేస్తోంది. దేశీయంగాను, విదేశీ పర్యాటకుల సంఖ్యను మరింతగా పెంచుకోవాలనిచూస్తోంది. కొవిడ 19 మహమ్మారి కాలంలో పర్యాటకరంగం కుదేలయిన సంగతి తెలిసిందే. ఈఆరునెలల కాలంలోనే భారత్‌కు 43.80లక్షలమంది పర్యాటకులు వచ్చారు. అదుఏ గత ఏడాది తొలి ఆరునెలల్లో 21.24 లక్షలమంది మాత్రమే రాగా ఈసంఖ్య ఈ ఏడాది రెట్టింపయింది. దేశీయ పర్యాటక రంగంలో 2021లో 677 మిలియన్లమంది ఉన్నారు. ఈసారి 1731 మిలియన్లమంది వచ్చినట్లు తేలింది. జమ్ముకాశ్మీర్‌పరంగా ఈ ఏడాది1.9 కోట్లమంది సందర్శకులుగా వచ్చారు. ఇక వారణాసిలోనికాశీవిశ్వనాథుని దేవాలయానికి భారీసంఖ్యలో వచ్చారు. మొదటిదశ కాశీ కారిడార్ పనులను ప్రారంభించారు. ఐదులక్షలచదరపు అడుగుల విస్తీర్ణంలో కారిడార్ తొలి విడత ప్రాజెక్టుపూర్తయింది. ఇప్పటివరకూ ఈఏడాది 2.29కోట్లమంది సందర్శకులు వచ్చినట్లు వెల్లడిఅయింది. అయితే కాశీవిశ్వనాథ్‌కారిడార్ నిర్మాణం ప్రారభించినతర్వాత ఇప్పటివరకూ 10కోట్లమంది భక్తులు వచ్చారని అందరూ విదేశీ పర్యాటకులే ఎక్కువమంది ఉన్నారని సిఇఒ సునీల్‌వర్మ తెలిపారు.



# బైడెన్‌కు మతి భ్రమించింది.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు!

**వాషింగ్టన్, ఆగస్టు 30:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు పూర్తిగా మతి భ్రమించిందని ట్రంప్ విమర్శించారు. మీడియా కథనాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్‌కు మతి భ్రమించిందని, ఆయన చర్యల కారణంగా భవిష్యత్తులో మూడో ప్రపంచ యుద్ధం సంభవించినా ఆశ్చర్యం లేదంటూ వ్యాఖ్యానించారు. 'దేశానికి రక్షణ కవచంలా ఉండే సరిహద్దుల విషయంలో బైడెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల వద్ద ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం వల్ల దేశం ప్రమాదంలో పడే అవకాశాలున్నాయి. అంతేకాకుండా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డిఎజె), ఎఫ్‌బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) అంశంలోనూ, అదేవిధంగా ఆయుధాల సమీకరణలో బైడెన్ చర్యలు దేశ భవిష్యత్తుకు హాని కలిగిస్తాయి. బైడెన్ అనాలోచిత నిర్ణయాలు, చర్యలు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చు. ఆయన మానసిక పరిస్థితి ద్వారా విపత్తు సంభవించవచ్చు' అంటూ బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గత కొన్నాళ్లుగా ట్రంప్‌ను హ్యాష్ మనీ, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులు చుట్టుముట్టిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి 20 నిమిషాలు జైలు శిక్ష కూడా అనుభవించారు. పోలీసు రికార్డుల కోసం ఆయన ఫోటో కూడా తీశారు. అనంతరం పూచికత్తుపై విడుదలయ్యారు. అమెరికా చరిత్రలోనే మగ్‌షాట్ తీయించుకొన్న తొలి మాజీ అధ్యక్షుడిగా ఆయన నిలిచారు.

# ఎన్నికల హామీ 'గృహలక్ష్మి' అమలు.. కర్ణాటకలో 1.1 కోట్ల మందికి లబ్ధి



**మైసూరు, ఆగస్టు 30:** కర్ణాటకలో అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగానే ప్రతి కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళకు రూ.2వేల రూపాయలు నెలసరి సాయం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. గృహలక్ష్మి పథకం కింద ఈ నెలవారీ ఆర్థికసాయం పథకాన్ని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీలు పాల్గొని ప్రారంభించారు. ఈ పథకం వల్ల కర్ణాటకలోని 1.1 కోట్లమంది మహిళలకు లబ్ధిచేకూరుతుందని సిఎం సిద్ధరామయ్య ఈసందర్భంగాప్రకటించారు. ఈకార్యక్రమంలో ఢిల్లీ పెద్దలు, సిఎంతోపాటు డిప్యూటిసిఎం డికె శివకుమార్‌కూడా పాల్గొన్నారు. మైసూరులోని మహారాజా కళాశాల మైదానంలో వేలాదిమంది హాజరయిన ఈకార్యక్రమంలో గృహలక్ష్మిపథకంప్రారంభించారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ఐదు హామీల్లో ఇప్పటికే మూడు అమలుచేసామని, శక్తి, గృహజ్యోతి, అన్నభాగ్య పథకాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, గృహలక్ష్మిని నాగులోపథకం కింద అమలుచేస్తున్నట్లుసిఎం సిద్ధరామయ్య వెల్లడించారు. గృహలక్ష్మి పథకానికిగాను రాష్ట్రప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 17,500 కోట్లు కేటాయించింది. ఇక ఐదో హామీ గా యువనిధిని కూడాప్రకటిస్తామని, ఇందుకోసం ఈపథకంలో డిగ్రీ నిరుద్యోగులకు మూడువేలు, డిప్లొమా హోల్డర్లకు 1500 నెలసరి ఆర్థికసాయం అందిస్తామన్నారు. ఒక విద్యాసంవత్సరంలో పరీక్షలు పూర్తిచేసి ఉద్యోగం లభించని విద్యార్థులకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఆరునెలలు పూర్తి అయినా ఉపాధిలేని వారికే ఈపథకం అందుతుందని కర్ణాటక ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ స్కీం అమలుచేస్తే ఎన్నికల్లో ప్రకటించిన ఐదు హామీలను కర్ణాటక కాంగ్రెస్ నెరవేర్చినట్లవుతుంది.

# ఒబిసిలకు గుజరాత్ స్థానిక సంస్థల్లో 27% రిజర్వేషన్




**అహ్మదాబాద్, ఆగస్టు 30:** స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపరంగా ఒబిసి కులాలకు 27శాతం కేటాయిస్తున్నట్లు గుజరాత్‌ప్రభుత్వంప్రకటించింది. ఇతర వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన ఔత్సాహిక అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుక్నుట్లు గుజరాత్ ప్రభుత్వంప్రకటించింది. పంచాయతీలు ఇతర సంస్థలు పేసా చట్టంపరిదిలోయధావిధిగా పదిశాతం రిజర్వేషన్లు అందుకుంటారు. గిరిజన జనాభా అధికంగా ఉన్న గ్రామీణప్రాంతాల్లో ఈ రిజర్వేషన్ అమలవుతుంది. గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేష్‌పటేల్ ప్రభుత్వ ప్రతినిధిగా రిజర్వేషన్ల వివరాలనుప్రకటించారు. 27శాతం ప్రకటించకముందు ఒబిసి కులాలకు పదిశాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలయ్యేది. ఒబిసి రిజర్వేషన్లప్రక్రియ ఖరారుచేసేందుకు అధికారికంగా ఎలాంటి కమిషన్ ఏర్పాటుకాకపోవడంతో ఒబిసిల్లో నిరసన ఆగ్రహం అసహనం పెరిగింది.

అలాగే ఝవేరి కమిషన్‌నివేదికను కూడా ప్రభుత్వం అమలుచేయలేదు. దీనివల్లనే వేలాదిగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలు గుజరాత్‌లో వాయిదాపడుతూ వచ్చాయి. ఈ రిజర్వేషన్లప్రకటనతో ఇపుడు ఎన్నికలకు మార్గం ఏర్పడుతోంది. రెండు జిల్లా పంచాయత్‌లు, 17 తాలూకా పంచాయత్‌లు 74 నగరపాలికలు, ఆరువేల గ్రామపంచాయతీల ఎన్నికలు ఇప్పటివరకూ పెండింగ్‌లోఉన్నాయని వాటన్నింటికీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం బుధవారం ఈ కీలక నిర్ణయానికి ఆమోదం తెలిపింది. ఈ రిజర్వేషన్ల అమలువల్ల ఎస్సీఎస్టీ వర్గాలకు అమలవుతున్న రిజర్వేషన్లకు ఎలాంటి విఘాతం కలుగదని అన్నారు. అలాగేఎస్సీఎస్టీ జనాభా అత్యధికంగా ఉన్న గ్రామాల్లో అంటే వారి జనాభా 50శాతం కంటే ఎక్కువ ఉంటే ఒబిసిలకు ఎలాంటిరిజర్వేషన్ రాదు. ఇలాంటి జిల్లాలు తొమ్మిది ఉన్నాయి. 51 తాలూకాలు కూడా ఉన్నట్లు తేలింది.

# రష్యా నుంచి కాలు బయటపెట్టనున్న పుతిన్..

## అరెస్టు వారెంట్ తర్వాత తొలిసారి!



**మాస్కో, ఆగస్టు 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎట్టకేలకు విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ యేడాది అక్టోబరులో ఆయన చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. బీజింగ్‌లో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు ఆయన హాజరుకానున్నట్లు తెలిసింది. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై ఐసిసి అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేయనున్న తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. ఈ యేడాది అక్టోబరులో జరిగే బెల్ట్ అండ్ రోడ్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పుతిన్‌ను ఆహ్వానించారు. ఇందుకు రష్యా అధ్యక్షుడు అంగీకరించినట్లు కూడా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇప్పటికే పుతిన్ చైనా పర్యటన కోసం క్రెమ్లిన్ షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. గత యేడాదికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులో నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లోని పిల్లలను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేసింది. అంటే ఐసిసిలో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కన్పిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో అప్పటి నుంచి ఆయన రష్యా అంతర్జాతీయ సరిహద్దులు దాటలేదు. అరెస్టు ముప్పు నేపథ్యంలో ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరుకాలేదు. ఇక సెప్టెంబరులో భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే జి-20 దేశాధినేతల సమావేశానికి హాజరుకాబోనని ఇప్పటికే వెల్లడించారు. ఐసిసి నిబంధనలను భారత్ అమలు చేయాల్సిన అవసరం లేనప్పటికీ, పుతిన్ ఆ సదస్సుకు వచ్చేందుకు విముఖత చూపించారు. అలాంటిది ఇప్పుడు అక్టోబరులో చైనా వెళ్లేందుకు సిద్ధమవడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఇక 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన నాటి నుంచి పుతిన్ అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియెట్ యూనియన్ దేశాలు, ఇరాన్ మినహా ఇప్పటి వరకు మరే దేశానికి ఆయన వెళ్లలేదు. ఇక కీవ్‌పై యుద్ధానికి కొద్ది రోజుల ముందు గతేడాది ఫిబ్రవరిలో పుతిన్ చైనాలో పర్యటించారు.

### ఫ్యాక్టరీ విషవాయువు పీల్చి ఐదుగురు మృతి

**మోరేనా(ఎంపి), ఆగస్టు 30:** మధ్యప్రదేశ్‌లోని మోరేనా జిల్లాలో విషవాయువు పీల్చడం వల్ల ఐదుగురు కార్మికులు చనిపోయారు. ఒకఫ్యాక్టరీలోని ట్యాంకునుంచి ఈ వాయువు వెలువడిందని, బుధవారం ఉదయం 11 గంటలకు ఈసంఘటన చోటుచేసుకన్నట్లు తేలింది. ఇద్దరు కార్మికులు ఈ ట్యాంకుపైకి ఎక్కి తనిఖీ చేసేందుకుప్రయత్నించారని, వారికి విషవాయువు సోకడం వల్ల మృతి చెందినట్లు మోరేనా ఎస్డీఎం భూపేంద్రసింగ్‌కు స్వాహ్ తెలిపారు. అలాగే ఫ్యాక్టరీ లోనే ఉన్న మరో ముగ్గురు కార్మికులు కూడా ఈ విషవాయువు పీల్చడం వల్ల మృతిచెందారని తేలింది. వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించామని, అప్పటికే వారు చనిపోయినట్లు సివిల్‌సర్జన్‌గజేంద్రసింగ్ తోమర్ చెప్పారని ఎస్డీఎం తెలిపారు. ఈసంఘటనకు సంబంధించి పూర్తి విచారణకు ఆదేశించామని, దర్యాప్తుకోసం కేసు నమోదుచేస్తున్నట్లు కూడా తెలిపారు.

## శిక్ష నిలిపివేసినా ఇమ్రాన్‌కు దక్కని ఊరట..

# మరో కేసులో జైలుకే వచ్చి విచారించిన జడ్జి



**ఇస్లామాబాద్, ఆగస్టు 30:** తోషాఖానా అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను అక్కడి హైకోర్టు నిలిపివేసిన విషయం విదితమే. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని భావించినప్పటికీ మాజీ ప్రధానికి మాత్రం ఊరట లభించలేదు. అధికారిక రహస్యాలను బహిరంగ పరిచారన్న ఆరోపణలపై నమోదైన మరో కేసుకు సంబంధించి జైల్లోనే విచారణ జరిపిన ప్రత్యేక న్యాయమూర్తి ఇమ్రాన్‌కు సెప్టెంబరు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. దీంతో ఇమ్రాన్ జైలుకే పరిమితమయ్యారు. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైల్లో ఉన్నారు. తోషాఖానా కేసులో హైకోర్టు శిక్షను నిలిపివేయడం మరో కేసులో ఆయన విచారణ ఎదుర్కోవాల్సి రావడంతో ఇమ్రాన్‌ను బయటకు తరలిస్తే భద్రతా సమస్యలు ఏర్పడతాయని అంతర్గత వ్యవహారాల శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సైఫర్ కేసుపై జైల్లోనే విచారణ జరపాలని పాక్ న్యాయశాఖ నిర్ణయించింది. దీంతో న్యాయమూర్తి అబ్దుల్ హసన్నత్ జుల్కర్నియన్ అటక్ జైలుకే వచ్చి విచారణ జరిపారు. అనంతరం ఇమ్రాన్‌కు సెప్టెంబరు 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. మరోవైపు తోషాఖానా అవినీతి కేసులో ఆయనకు జిల్లాకోర్టు ఈ నెల 5న విధించిన మూడేళ్ల జైలు శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు సస్పెండ్ చేసింది. రూ.లక్ష పూచీకత్తుపై ఖాన్‌ను విడుదలచేయాలని ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ అధినేత కు ఉపశమనం దొరికిందని పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ భావించినప్పటికీ, వారి ఆశలు

# పుణేలో ఘోర అగ్నిప్రమాదం: నలుగురు కుటుంబసభ్యులు మృతి

**పుణె, ఆగస్టు 30:** ఎలక్ట్రిక్ హార్డ్‌వేర్ షాపులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ విషాద సంఘటన మహారాష్ట్రలోని పుణె జిల్లాలోని పింప్రి చించ్‌వాడ్ పట్టణంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పంప్రి చించ్వాడ్‌లోని చిఖ్లీ ప్రాంతంలోని పూర్ణా నగర్‌లోని పూజా హైట్స్ భవనంలో ఉన్న దుకాణంలో ఉదయం 5:30 గంటలకు ఈ సంఘటన జరిగింది. దీంతో భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న హార్డ్‌వేర్ షాప్ మెజ్జనైన్‌పై నిద్రిస్తున్న ఇద్దరు మైనర్లు సహా నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మంటలను ఆర్పి మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని చిమ్నారం చౌదరి (48), నమ్రతా చిమ్నారం చౌదరి (40), భవేష్ చౌదరి (15), సచిన్ చౌదరి (13)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా ఈ ప్రమాదం షార్ట్-సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## సమ్మక్క, సారక్క జాతరకు జాతీయ పండుగ హోదాకై చర్యలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కుంభమేళాగాపేరుగాంచిన తెలంగాణలోని సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జాతీయ హోదా కల్పన, జాతర నిర్వహణకు నిధుల అవసరం వంటి వివరాలను పంపాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు లేఖ రాసింది. ఈ నేపథ్యంలో జాతర, దాని వైభవం తదితర అంశాలతో పాటు, నిధుల వాటా, ఖర్చు తదితర అంచనాలను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. అలాగే జాతర జరిగే ప్రాంతంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన, అందుకు చేపట్టాల్సిన నిర్మాణాల వివరాలను కూడా రూపొందిస్తున్నారు. కాగా సమక్క, సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్రాన్ని కోరింది. వీటికి సంబంధించిన లేఖలు సైతం రాసింది.



ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు

## నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరి అరెస్టు

**నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట అటవీ ప్రాంతంలో జంతువుల కొరకు రాత్రి సమయంలో అటవీ ప్రాంతంలో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నారాయణఖేడ్ ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు తెలిపారు. బుధవారం నారాయణఖేడ్ ఫారెస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో జంతువులను నాటు తుపాకులతో వేటాడుతున్నట్లు తమకు ఆయా గ్రామాలకు చెందిన కొందరు రైతులు సమాచారం ఇచ్చారన్నారు.

విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు అటవీ ప్రాంతానికి చేరుకుని నాటు తుపాకులతో తిరుగు తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మెట్టుకుంట తండాకు చెందిన రాములునాయక్, జయదేవునాయక్‌లను అదుపులోకి తీసుకుని వారి ఇద్ద ఉన్న నాటు తూపాకీలను స్వాదీనం చేసుకున్నమ న్నారు. లైసెన్సు లేకుండా నాటు తూపాకీలు ఉండటం చట్టరిత్యా నేరమన్నారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు తెలిపారు.

## దేశాన్ని దోచుకోవడానికే బిఆర్ఎస్‌గా రూపాంతరం

సిఎం కెసిఆర్‌పై మాజీమంత్రి పుష్పలీల ఆరోపణ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కెసిఆర్ దేశాన్ని దోచుకోవడానికె టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా రూపాంతరం చేశారని మాజీ మంత్రి పుష్పలీల ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ బిజెపి కాళ్ళు పట్టుకోవడం వల్లే లిక్కర్ స్కామ్‌లో నిందితురాలైన కవిత అరెస్టు కాలదేని ఆమె వివరించారు. బిఆర్ఎస్ బిజెపి రెండూ ఒకటేనని ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. కవిత ఒక పిట్ట అని ఆమె మాటలు ఎవరు పెద్దగా పరిగణలోకి తీసుకోరని కాంగ్రెస్ చరిత్ర ముందు ఆమె బ్రతుకెంతా అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ గుంజుకున్న దళితగిరజన వర్గాలభూములు తిరిగి వారికి అప్పగిస్తామని ఆమె తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణలేదు అని ఆమె అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చేసమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఆమె కోరారు.

## కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌కు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య రాక

మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**షాద్‌నగర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సబండ వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశాన్ని ఐక్యం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు చూడలేకనే కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ గతంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. షాద్‌నగర్‌లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చాటిచెపుతామని ఆయన అన్నారు. ఈ బీసీ డిక్లరేషన్ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వస్తున్నారని, సెప్టెంబర్ మొదటి వారంలో జరుగనున్న ఈ సభకు అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని ఆయన వివరించారు.

**హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లెడ్ చౌదరిగూడ మండలానికి చెందిన రావిరాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, జగన్, ఎం.డి.యూసుఫ్, మెరుగు రాజు తదితరులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## తండ్రీకొడుకుల తోపులాటాలో తండ్రి మృతి


తిరుపతి (ఫైల్)

**దుబ్బాక, ఆగస్టు 30, ప్రభాతవార్త :** వేరే మహిళతో తండ్రి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని తండ్రీకొడుకుల మధ్య జరిగిన గొడవలో కుమారుడు తండ్రిని నెట్టడంతో తండ్రి మృతి చెందిన సంఘటన దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన చింతల తిరుపతి (50) వీరికి నలుగురు కుమారులు ఉన్నారు. ఇదే గ్రామంలో ఉన్న ఒక వివాహితతో గత మూడు సంవత్సరాలుగా అక్రమ సంబంధం పెట్టుకోవడం జరిగిందాన్నారు. పలుసార్లు గొడవలు జరిగిన తిరుపతి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. తిరుపతి ఆ మహిళతో సిద్దిపేట నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో తమ కుమారుడు అడ్డుకోవడం జరిగింది. అక్కడి నుండి తిమ్మాపూర్ కు రావడం జరిగింది. రాత్రి సమయంలో తిరుపతి ఇంటి వద్ద తమ కుమారుడు అయిన గణేష్, శివాజి, ఐలమ్మ లు గొడవకుదిగారు. గొడవ జరుగుతున్న క్రమంలో ప్రమాదవశత్తు మూడవ కుమారుడైన గణేష్ తన తండ్రి తిరుపతిని నెట్టడంతో తలకు తీవ్ర గాయం కావడం జరిగింది. ఇట్టి విషయం గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతిని సోదరుడైన చింతల రాజలింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు దుబ్బాక ఎస్ఐ గంగారాజు తెలిపారు.

# మెగా డిఎస్సీ దగా డిఎస్సీ

- చేసి చూపించడమే చేతిగుర్తు
- టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం వంట గ్యాస్ సిలెండర్ పై రూ.200 ధర తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఒక గజదొంగ దారిదోపిడి చేసి సర్వం దోచుకున్న తరువాత దారి ఖర్చుల కోసం రూ.200 ఉంచుకోమని ఇచ్చినట్లు గా వుందని టిపిసిసి ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో గ్యాస్ సిలెండర్ ధర రూ.410 వుంటే దాని ఖర్చును 1200కు పెంచారని దుయ్యబట్టారు. ఇన్నాళ్ళు ధర పేద, మధ్యతరగతి ప్రజలను ఎందుకు గ్యాస్ ధర తగ్గించకుండాఎందుకు వేధించారని ఆయన కేంద్ర పాలకులను ప్రశ్నించారు. డిఎస్సీపై మరో ట్వీట్‌నలో చేస్తూ మెగా డీఎస్సీ కాదు దగా డిస్సీ అని రేవంత్ విమర్శించారు. మెగా డిఎస్సీ ప్రకటించాలని అభ్యర్థులుచేస్తున్న పోరాటానికి మద్దతుగాటిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బుధవారం సామాజిక మాధ్యం ఎక్ వేదికగా స్పందిస్తూ ఇది కేవలం ఎన్నికల కోసం ప్రకటించిన నోటిఫికేషన్ అని అన్నారు. విద్యాశాఖ గణాంకాల ప్రకారం21వేల ఖాళీలు వున్నాయి. అసెంబ్లీలో 13వేల ఖాళీలు అని ముఖ్యమంత్రి ప్రకటించారు. మరి ఇప్పుడు 5వేలకు మాత్రమే ఎలా నోటిఫికేషన్ ఇచ్చారని ఆయన దుయ్యబట్టారు. మూడో ట్వీట్ కర్నాటకలో గృహలక్ష్మీ పథకాన్ని మైసూర్‌లో రాహుల్ గాంధీ సమక్షంలో బుధవారం కర్నాటక ప్రభుత్వం ప్రారంభించిన అంశంపై ఆయన న వేదికపై స్పందించారు. చేతిగర్తు చిహ్నంచేసి చూసించడమే మా నైజం-కారు కూతలు రావు జూటా మాటలులేవు - మాట శిలాశాసనం మా బాట ప్రజా సంక్షేమం" వస్తున్నాం ఇక తెలంగాణలోనూ ఇచ్చిన హామీలను అమలుచేయబోతున్నాం మోసుకొస్తున్నాం చిరునవ్వులను అంటూ ఆయన ట్వీట్‌లో అధికారం కాంగ్రెస్‌దే అనే ఆశాభావం వ్యక్తం చేశారు. కర్నాటకలో వంద రోజుల్లో ఇచ్చిన హామిల్లో నాలుగింటిని అమలు చేసి చరిత్ర సృష్టించామని రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికపై అన్నారు..

## కళారంగ నిష్ణాతులకు సత్కారం తెలుగు వర్సిటీ ఔచిత్యానికి నిదర్శనం

- కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్
- వైభవంగా పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ 2021 ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 30, ప్రభాతవార్త :** తెలుగుభాష, సాహి త్యం, కళల అభ్యున్న తికి, పోషణకై ప్రత్యేకంగా ఏర్పాటైన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బోధన, పరిశోధనలతోపాటు సంగీత, సాహిత్యం, నృత్య శిల్పాలు, నాట్య నాటకాల్లోనూ ప్రసిద్ధులైన ప్రముఖులను వెలికితీసి మరుగునపడిన మాణి క్యాలను సమాజానికి పరిచయం చేస్తూ ఆయా రంగాల్లో వారి విశేష కృషికి గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తుండడం విశవిద్యాలయ ఔచిత్యానికి నిలువెత్తు నిదర్శనమని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన ప్రత్యేక ఉత్సవంలో ముఖ్యఅతిథి ఆచార్య కొలకలూరి ఇనాక్ విశిష్ట అతిథులు రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి తదితరలతో కలిసి తెలుగు విశ్వవిద్యాలయం 2021 సంవత్సరానికిగాను ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వారిలో గింజల నరసింహారెడ్డి కవిత; తేరాల సత్య నారాయణశర్మ పరిశోధన; బి.నరహరి చిత్రలేఖనం; డా. ఈమని శివనాగిరెడ్డి శిల్పం; మేలట్టూరు ఎస్.కుమార్ నృత్యం; పి.పూర్ణచందర్ సంగీతం; జి.వల్లీశ్వర్ పత్రికారంగం; దెంచనాల శ్రీనివాస్ నాటకరంగం; వెద్మ శంకర్ జానపద కళారంగం;; డా. ముదిగొండ అమరనాథశర్మ అవధానం; డా. కొండపల్లి నీహారిణి ఉత్తమ రచయిత్రి; డా. జి.అమృతలత నవల/ కథ లను ఘనంగా సత్కరించి ప్రతిభా పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 20,116 రూపాయల నగదు బహుమతిని అందజేసి ఎంతగానో అభినందించారు. ముందుగా సభకు భట్టురమేష్ స్వాగతం పలుకగా, ఈ కార్యక్రమానికి రింగు రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. చివరిగా పురస్కార స్వీకర్తలు తమ స్పందనను తెలిపారు.


ప్రతిభా పురస్కార స్వీకర్తలతో కొలకలూరి ఇనాక్, కిషన్‌రావు, రమేష్, రామమూర్తి తదితరులు

## రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలి

పొన్నాల ఇంటికి వెళ్లిన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాజ్యాధికారంలో బిసిలకు న్యాయమైన వాటా ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు బిసి సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. బుధవారం టిపిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య నివాసంకు మర్యాదపూర్వకంగా కలవాడనికి బిసి వర్గాల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.

రానున్న ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని కృష్ణయ్య కోరారు. కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తెలంగాణ అమలు చేయాలని ఆయన కోరారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తే మిగితా పార్టీలు కూడా అదే బాటలలో నడుస్తుందని 130 ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ బిసిలనువిస్మరించకూడదని కృష్ణయ్య కోరారు. కృష్ణయ్య డిమాండ్లను అదిష్టానం దృష్టికి తీసుకొని పోతానని పొన్నాల లక్ష్మయ్య తెలిపారు.

## సమాచార మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డి



**హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త :** సమాచార శాఖ మంత్రిగా పి మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సచివాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ కె అశోక్‌రెడ్డి, డైరక్టర్ రాజమౌళి మంత్రికి అభినందనలు తెలిపారు. అలాగే అదనపు సంచాలకులు నాగయ్య, సిఐ రాధాకృష్ణ, జెడి డిఎస్ జగన్, ఆర్ఐ రాములు, ఉప సంచాలకులు మధుసూధన్, వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, హాస్మి, ప్రసాదరావు, సురేశ్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరావు తదితరులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**సెప్టెంబరు 2, 3 తేదీల్లో ఓటరు నమోదుకు**

## ప్రత్యేక క్యాంపెయిన్

హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రెండవ స్పెసల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా అర్హులైన వారందరూ ఓటరు నమోదు చేసుకోవడానికి సెప్టెంబరు 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు పోలింగ్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక క్యాంపేయిన్‌ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. స్వచ్ఛమైన, పటిష్టమైన ఓటరు జాబితా తయారీలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటరు జాబితాలో పేరు లేని వారిలో పాటు అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండబోయే వారు ముందస్తుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. 21.08.2023న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో ముందుగా పరిశీలన చేసుకోవాలన్నారు. పేరులో ఏదైనా తప్పుల ఉన్నచో సవరించుకునే అవకాశం ఉందన్నారు.

ప్రత్యేక క్యాంపేయిన్ సందర్భంగా మీ బూత్ లెవల్ అధికారి పోలింగ్ స్టేషన్‌లో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో చెక్ చేసుకునేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ceotelangana.nic.inలో కూడా పరిశీలన చేసుకోవచ్చునన్నారు. నూతన ఓటరు నమోదుకు ఫారం.6 ద్వారా ఆధార్ అనుసంధానంను ఫారం.6బి, ఓటరు జాబితాలో అభ్యంతరాలు, ఓటరు తొలగింపుకు ఫారం.7, మార్పులు చేర్పులకు ఫారం.8 ద్వారా సెప్టెంబరు 19, 2023 వరకు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఓటరు జాబితాలో మొబైల్ నెంబర్ అప్‌డేషన్, అక్షర దోషాలు, ఇంటి నెంబరు, అడ్రస్ మార్పు, మిస్‌మ్యాచ్ ఫోటోలు, ఫోటో స్థానంలో ఏదైనా ఇతర సర్టిఫికెట్లు మార్పులు, చేర్పులకు ఓటరు నమోదు పాటు ఓటరు జాబితా చెకింగ్ కోసం ఈసిఐ వెబ్‌సైట్, https://voters.eci.gov.in గానీ ఓటరు హెల్ప్‌లైన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సవరణ చేసుకోవాలని తెలిపారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు.

# కాంగ్రెస్ ఉప్పెనలో కొట్టుకుపోనున్న బిఆర్ఎస్

- 50వేల మెజార్టీ రాకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- పిఇసి సమావేశంలో ఎలాంటి గొడవ జరగలేదు
- తెలంగాణలో పాత పెన్షన్ విధానం అమలు చేస్తాం
- టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఉప్పెనలో బిఆర్ఎస్ కొట్టుకుపోతుంది అంతే కాదు హుజూర్‌నగర్, కోదాడలో కాంగ్రెస్‌పార్టీకి 50వేల కంటటే తక్కువ మెజార్టీ వస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలంగాణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సవాల్ చేశారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నేను, నా భార్య కోదాడ, హుజూర్‌నగర్ మకాం మార్చాం అని చెప్పారు.నేనూ హుజూర్ నుంచి పద్మావతిరెడ్డి కోదాడ నుంచి ఎన్నికల బరిలో వుంటామని స్పష్టం చేశారు. ఈసారి గవర్నమెంట్ ఏర్పాటు చేస్తాం బిఆర్ఎస్‌పై ప్రజలకు విపరీతమైన కోపం వుంది అని ఆయన భాష్యం చెప్పారు. అహంకారం అనేది బిఆర్ఎస్‌కు పెద్ద శత్రవు అదే వారిని గద్దె దించబోతుంది అని ఆయన జోస్యం చెప్పారు. అవినీతి విషయంలో కెసిఆర్ తన ఎమ్మెల్యేలకు పర్మిషన్ ఇచ్చినట్లు ఉంది అని ఉత్తమ్ ఆరోపించారు. టికెట్లు తొందరగా ప్రకటిస్తే మేము ప్రచార వేగం పెంచుతాం. మంగళవారం పి ఇ సి సమావేశంలో ఎలాంటి గొడవలు జరగలేదని ఏదో గొడవ జరిగిందనే ప్రచారం అంతా తప్పు అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.. లెఫ్ట్ పార్టీలతో చర్చలు ఏ స్టేజిలో ఉన్నాయో తెలియదని పార్టీ ఒక వేళ పోటీ చేయవద్దని అంటే చేయని ఎంపి ప్రతిపాదన వస్తే అపడు చూద్దాం. హుజూర్‌నగర్, కోదాడలో 50వేల మెజార్టీ తగ్గితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఒక్క అంశంపైనే ఎన్నికలు జరుగవని పార్టీ మ్యానిఫెస్టో అభ్యర్థుల గుణగణాలను కూడా లెక్కలోకి తీసుకొంటారని ఆయన తెలిపారు. గత ఆరునెలలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలపడిందని అంగ బలం అర్థబలం తో ఉన్న బిఆర్ఎస్‌ను ప్రజాబలంతో ఎదుర్కొంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం అమలు చేస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామి ఇచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో గెలిచిన వెంటనే పాత పెన్షన్ విధానం అమలు చేశామని తెలిపారు. కర్నాటకలో గృహలక్ష్మీపథకం ద్వారా కోటి మంది మహిళలకు నెలకు 2వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైందని ఉత్తమ్ తెలిపారు. ఉచిత విద్యుత్ ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నభాగ్య పథకంకింద 5 కిలోల బియ్యం లేదంటే 170 రూపాయలు ఇచ్చే పథకాలు అమలుచేస్తున్నామని తెలిపారు. వచ్చేనెలలో యువనిధిస్కీం కూడా అమలు చేస్తారని తెలిపారు.

తెలంగాణలో కెసిఆర్ ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, ముస్లిం12శాతం రిజర్వేషణ్,దళితగిరిజనులకు మూడెకరాల భూమి, ఉచిత ఎరువుల పథకంఅమలు చేయలేదని ఆయన వివరించారు. ఇంతటి దిగాజారుడు ప్రభుత్వంనేను ఎప్పుడు చూడలేదని ఆయన అన్నారు. ఏఐసిసి నిబంధనలమేరకు ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌మేరకుటికెట్ల కెటాయింపు వుంటుంది అని ఆయనఅన్నారు.మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి

- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**సికిందరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కేంద్రంలో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉన్న బీజేపీ ఇంకా ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును వెంటనే ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. పార్సీగుట్టలోని జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సాధారణ కార్యాకర్త నుంచి దేశ ప్రధాని నరేంద్రమోడీ వరకు అనుకూలమని చెబుతున్నా అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి ఉన్న అడ్డంకి మాత్రం ఏముందో వారికే తెలియాలన్నారు. బిల్లును ప్రవేశపెట్టి ఆమోదిస్తే తెలంగాణలో బేశరతుగా బీజేపీకి మా మద్దతు ఉంటుందని మందకృష్ణ తెలిపారు.

**కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్..**

కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీఎస్టీ డిక్లరేషన్‌లో 12 అంశాలు ఉన్నప్పటికి అదికారంలోకి వస్తే వాటిని అమలు జరుపుతారనే నమ్మకం లేదన్నారు. మల్లికార్జున్ ఖర్గే నుండి స్పష్టమైన వివరణ కావాలన్నారు. తాను పుట్టకముందు దళితులకు న్యాయం చేయాలని లోకుర్ కమిషన్ వేసిందని, దళితుల మధ్య అసమానతలను తొలగించడం కోసం లాల్‌బహుదూర్ శాస్త్రి ప్రధానిగా ఉన్నప్పుడే ఈ కమిషన్ వేశారని తెలిపారు. ఇప్పటి వరకు అమలు జరుపుకుండా తొక్కిపెట్టారని చెప్పారు. దీనికి కారణం కూడా కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. 2007లో ఉషామెహ్రా కమిషన్ కాంగ్రెస్ వేసిందని, కాని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో పది సంవత్సరాల పాటు ఉండికూడా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ హయంలోనే కమిషన్‌లు వేయడం, అ తరువాత అమలు చేయకఉండా మరిచిపోవడం పరిపాటిగా మారిందన్నారు. ఇలాంటి తరుణంలో ఖర్గే డిక్లరేషన్‌ను ఎలా నమ్మాలని ప్రశ్నించారు. వర్గీకరణ విషయంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, రాహుల్‌గాంధీని కలవడం జరిగిందని, అనుకూలంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికి అమలుకు నోచుకోలేదన్నారు. కాబట్టి ఎవరు వర్గీకరణకు అంగీకరిస్తే వారికి రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో గోవిందు నరేష్, రాగటి సత్యం మాదిగ, జాతీయ ఇంచార్జి తిప్పరపు లక్ష్మణ్ మాదిగ, రాగల్ల ఉపేందర్, సామెల్ మాదిగ, డప్పు మల్లికార్జున్ నర్సయ్య మాదిగ ఇతర నేతలు పాల్గొన్నారు.


వివరాలను వెల్లడిస్తున్న మియాపూర్ ఎసిపి నరసింహారావు

## కొల్లూర్‌లో నిషేధిత 10 లక్షల డ్రగ్స్ పట్టివేత

ఇద్దరు నిందితుల అరెస్టు

**రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిషేదించిన ఇంజక్షన్లు, మాత్రలను అక్రమంగా తరలిస్తూ పోలీసుల చేతికి చిక్కి కటకటాలపాలైన సంఘటన బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో రామచంద్రాపురం మండలం కొల్లూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. రామచంద్రాపురం పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హైదరాబాద్ డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ కమీషనర్ రాజమౌళి, కొల్లూర్ సిఐ సంయయ్‌కుమార్‌లతో కలసి మియాపూర్ ఏసిపి నరసింహారావు ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మండలంలోని కొల్లూర్ నుంచి హైద్రాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న బాడీ బిల్డింగ్ కోసం నిషేదించిన ఇంజక్షన్లు, మాత్ర లను రవాణా చేస్తుండగా కొల్లూర్ పోలీసులు, ఎస్‌ఓటి మాదాపూర్ యాంటీ డ్రగ్స్ స్క్వాడ్‌లు సంయుక్తగా నిర్వహించిన దాడిలో అక్రమంగా రవాణా అవుతున్న డ్రగ్స్‌ను, హైద్రాబాద్‌లోని చాంద్రాయన్‌గుట్టకు చెందిన ఆహ్మద్ బిన్ అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ ఇబ్రహింఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారన్నారు. నిషేదిత పదార్థాలను (ఇంజక్షన్లు, టాబ్లెట్లు) ప్రతి బాటిల్‌ను 3 వందకు కొని 1వేయి నుంచి 14వందల రూపాయలను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నార న్నారు. డ్రగ్స్‌ను చాంద్రాయణగుట్టలోని జిమ్‌కు తరలించినట్లు నిందితులు ఒప్పుకున్నారన్నారు. నిందితులు తెలిపిన వివరాల మేరకు జిమ్‌కు వెళ్లి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని నరసింహారావు అన్నారు.

## మోడీ నాయకత్వంపై భిన్నస్వరాలు

### భారత్ పట్ల 46% సానుకూల స్పందన

### అమెరికా 'ప్యూ' సెంటర్ సర్వే నివేదిక



**న్యూయార్క్, ఆగస్టు 30:** భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోడీ నాయకత్వంపై 23 దేశాల ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలతో సర్వే నిర్వహించిన అమెరికా సంస్థ వెల్ల డించిన అభిప్రాయాలు ఆసక్తికరంగా ఉన్నా యి. సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మందిలో భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వస్తే ప్రధాని మోడీపై భిన్నస్వరాలు వినిపించాయి. అమెరికా మేధోమధన సంస్థ ప్యూ నిర్వహించిన సర్వేలో మోడీ నాయకత్వంపై అభిప్రాయాన్ని కూడా అంచనా వేసారు. సర్వేలోపాల్గొన్న వారిలో 46 శాతం మంది భారత్‌పట్ల సానుకూల అభిప్రాయం వ్యక్తంచేసారు. ప్రధాని మోడీపై 12 దేశాల్లోనిప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తమకు మోడీ నాయకత్వంపై నమ్మకం ఉందని 37శాతం మంది పేర్కొంటే 40శాతం మంది మాత్రం పెదవివిరిచారు. ఈ సర్వేలోఇజ్రాయిల్ దేశవస్తులు అత్యధికంగా భారత్‌పట్ల సానుకూలంగా స్పందించారు. ఆదేశంలోని 71శాతం మంది మనదేశంపై అనుకూలంగా ఉన్నారు. ఇక కెన్యా, నైజీరియా, బ్రిటన్‌దేశాల్లోని ప్రతి పదిమందిలో ఆరుగురికి భారత్‌పై మంచి అభిప్రాయం ఉంది. దక్షిణాఫ్రికా ప్రజలు మాత్రం భారత్‌పరంగా కొంత విమర్శనాత్మక వైఖరితో ఉన్నారు. ఇండియాపై తమకు సదభిప్రాయం లేదని దాదాపు సగంమంది పేర్కొన్నారు. నెదర్లాండ్స్, స్పెయిన్ దేశాల్లోకూడా భారత్‌పై వ్యతిరేకత వచ్చింది. మోడీ నాయకత్వంపైనా దాదాపు ఇదే తరహా ఫలితాలు కనిపించాయి. జపాన్, కెన్యా, నైజీరియా దేశాల్లోప్రజలు మోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తంచేసారు. కెన్యాలో మోడీ అనుకూలురు ఏకంగా 60శాతం మంది ఉన్నారు.

# ఆసియాకప్ తొలి మ్యాచ్‌లో పాక్ విక్టరీ

## ● 238 పరుగుల తేడాతో పసికూన నేపాల్ ఓటమి

**ముల్తాన్ (పాక్), ఆగస్టు 30:** ఆసియాకప్‌లో పాకిస్థాన్ బోణీకొట్టింది. పసికూన నేపాల్‌ను గ్రూప్‌ఏ లో జరిగిన మ్యాచ్‌లో 238 పరుగుల తేడాతో భారీ విజయం అందుకుంది. 343 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిననేపాల్ 23.4 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయింది. షాదాబ్‌ఖాన్ 4 వికెట్లతో నేపాల్‌ను తిప్పేసాడు. షాహీన్‌అఫ్రిది, హారీస్ రవూఫ్‌లు చెరో రెండు వికెట్లు సాధించారు. నేపాల్ తరపున సోంపాల్‌కామి 28 పరుగులుచేసి టాప్ పస్కోరర్‌గా నిలిచాడు. ఆరిఫ్‌షేక్ 26 పరుగులతో ఫర్వాలేద నిపించాడు. వీరిద్దరుమినహా ఇతర ప్లేయర్లుఘోరంగా దెబ్బతిన్నారు. నేపాల్ బ్యాటింగ్‌లో ఏకంగా ఎనిమిది మంది సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు. భారీలక్ష్యంతో బరిలోకి దిగిననేపాల్‌ను పాక్‌బౌలర్లు ఒక ఆట ఆడుకున్నారు. తొలి ఓవర్‌వేసిన షాహీన్‌అఫ్రిది ఆ ఓవర్ చివరి రెండు బంతులకు 8పరుగులకే కుశాల్, పరుగులే లేకుండా రోహిత్‌లను ఔట్‌చేసాడు.

ఆసిఫ్‌షేక్‌ను ఐదు పరుగులవద్ద నసీమ్‌షా పెవిలియన్‌కు చేర్చాడు. ఈ సమయంలోక్రీజులో జతకలిసిన ఆరిఫ్, సోంపాల్‌లు జట్టును ఆదుకునే ప్రయత్నంచేసారు. వీరిద్దరు పాక్‌బౌలింగ్‌ణు కాసేపు ప్రతిఘటించారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 59 పరుగులుజోడించారు. ఈ దశలో బౌలింగ్‌కు వచ్చిన హ్యారీస్ రవూఫ్‌తన వరుస ఓవర్లలో ఇద్దరినీ ఔట్‌చేసాడు. అనంతరం షాదాబ్‌ఖాన్‌తన స్పిన్ మాయాజాలాన్ని చూపించాడు. దాంతో నేపాల్‌పేకమేడలా కుప్పకూలింది. పాకిస్థాన్ తన తదుపరి మ్యాచ్‌ను సెప్టెంబరు రెండున భారత్‌తో ఆడనునంది. నేపాల్ సెప్టెంబరు 4వ తేదీ టీమిండియాతో ఆడుతుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 50 ఓవర్లలో ఆరువికెట్లకు 343 పరుగుల భారీ స్కోరు సాధించింది. బాబర్ ఆజమ్ 130 బంతుల్లో 151, 14 ఫోర్లు నాలుగు సిక్సర్లతో చెలరేగాడు. ఇఫ్తికర్ అహ్మద్ 71 బంతుల్లో 109 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆతడు సైతం 11ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు.

మహ్మద్ రిజ్వాన్ 44 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఫ్లాట్‌పిచ్‌పై పాకిస్థాన్ తమ ఇన్నింగ్స్‌ను నెమ్మదిగాప్రారంభించింది. ఓపెనర్లు ఫకర్‌జమాన్ 14, ఇమాముల్‌హక్ ఐదు పరుగులతో నెమ్మదిగా బ్యాటింగ్‌చేసారు. వీరిద్దరూ స్వల్పతేడాతో పెవిలియన్‌కు చేరుకున్నారు. దాంతో పాకిస్థాన్ 25 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో క్రీజులో జతకలిసిన బాబర్ ఆజమ్ మహ్మద్ టిజ్వాన్ 44లు జట్టును ఆదుకున్నారు. మొదట నెమ్మదిగా ఆడిన వీరు



ఆ తర్వాత వేగంపెంచారు. ఊహించని విధంగా రిజ్వాన్‌రనౌట్ అయ్యాడు. దాంతో 86 పరుగులతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇక్కడే ఇఫ్తికర్ అహ్మద్ క్రీజులోకి రావడంతో మ్యాచ్ ఒక్కసారిగా మారింది. అప్పటివరకూ నెమ్మదిగా బ్యాటింగ్‌చేస్తున్న బాబర్ ఆజమ్ ఒక్కసారిగా రెచ్చిపోయాడు. దాంతో పాకిస్థాన్ స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బాబర్ ఆజమ్ సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న ఇఫ్తికర్ అహ్మద్‌కూడా వేగంగా బ్యాటింగ్‌చేసాడు. దాంతోస్కోరుబోర్డు ర్యాలీ తీసింది. బాబర్, ఇఫ్తికర్‌లు సిక్సర్లమోతమోగించారు. సెంచరీ కాసేపటికే బాబర్ ఆజమ్ 150 మార్కును అందుకున్నాడు. మరో ఎండ్‌లో ఇఫ్తికర్ అహ్మద్‌కూడా సెంచరీ చేసాడు. ఇద్దరూ ఐదో వికెట్‌కు 214 పరుగుల భారీ భాగస్వామ్యం సాధించారు. దాంతో పాకిస్థాన్ భారీ స్కోరును అందుకుంది.

## ఎలిగేడులో విషాదం..

## గుండెపోటుతో అన్న మృతి

### మృతదేహానికి రాఖీ కట్టిన సోదరి



**ఎలిగేడు, ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలో విషాదం చోటుచేసుకుంది. గుండె పోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందిన అన్న మృతదేహానికి సోదరి రాఖీ కట్టింది. మండలంలోని ధూళికట్టకు చెందన చౌదరి కనకయ్య అనే వ్యక్తి గుండెపోటుతో హఠాన్మ రణం చెందాడు. దీంతో అన్నకు రాఖీ కట్టేందుకు వచ్చిన అతడి సోదరి గౌరమ్మ పుట్టెడు దు:ఖంలో మునిగిపోయింది. అప్పటిదాకా సంతోషంగా ఉన్న సోదరుడు ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో గుండెలవిసేలా రోదించింది. తీవ్ర దు:ఖంతోనే కనకయ్య మృతదేహానికి రాఖీ కట్టింది. సోదరి అనురాగాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

### గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ దాష్టీకంపై

## విద్యార్థినుల రాస్తారోకో.. కలెక్టరేట్ ముట్టడి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాకళా ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి విద్యార్థులపై వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు. పాఠశాల నుండి అంబేద్కర్ చౌక్ వరకు ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌక్ వద్ద దాదాపు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రిన్సిపాలన తమకు సరిగ్గా భోజనం పెట్టడం లేదన్నారు. నైట్ వాచ్ మెన్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లినప్పటికి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డార్మెటరీలు శుభ్రంగా లేవని గత రెండు రోజులుగా నీళ్లు రావడం లేదన్నారు. గతంలో ఉన్న ప్రిన్సిపల్ యొక్క నిర్వహణ ఎంతో బాగుండేదని, ఆరోతరగతి నుండి గురుకులంలో ఉన్న విద్యార్థినులు తెలిపారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ తమను ఇష్టం వచ్చినట్లు తిడుతుందని అనవసరంగా భయపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ విషయం ఆర్సిఓకు చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్య ఎవరు తీరుస్తారో తెలియక రోడ్డెక్కినట్లు వివరించారు. తల్లిదండ్రులు దూరంగా ఉన్న తమ బాధను ప్రిన్సిపాల్ పట్టించుకోకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రిన్సిపాల్‌ను తొలగించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. ఉదయం ఎనిమిది గంలకు అల్పాహారం కూడా తినకుండా రోడ్డెక్కామని అన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయం ముట్టడిలో భాగంగా గేట్లు నెట్టుకొని రూమ్ ఎదురుగా బైఠాయించారు. అదే సమయంలో ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి అక్కడికి చేరుకోవడంతో ఆమెకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యారినులు నినాదలు చేశారు. విషయం తెలుసుకున్న డిఎస్‌ఫి శ్రీనివాస్ అక్కడికి చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకపోవడంతో క్యాంపు కార్యాలయం లోపల ఆందోళన చేయవద్దని హెచ్చరించడంతో విద్యార్థినులు కలెక్టరేట్ కార్యాలయంకు చేరుకొని గేటు వద్ద మధ్యాహ్నం వరకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మధ్యాహ్నం వరకు కూడా కనీసం అధికారులు విద్యార్థులు ఆవేదన వినకపోవడం పై పలువురు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రిన్సిపాల్‌ను తొలగించే వరకు పాఠశాలలోనికి వచ్చేది లేదని పాఠశాల గేటు వద్ద భీష్మించుకు కూర్చోవడంతో పోలీసులు వారిని బెదిరించి లోపలికి పంపించారు. అయితే ప్రిన్సిపలన తమపై ఎప్పటి నుండో వేధింపులకు గురి చేస్తుందని తమకు ఏమైనా జరిగితే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని విదార్థినులు ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. ఇంత జరుగుతున్నప్పటికి జిల్లా స్థాయి అధికారులు ఆ వైపు కూడా తొంగి చూడకపోవడం జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం చర్చనీయాంశమైంది. గిరిజన విద్యార్థుల సమస్యలను కూడా పట్టించుకోకపోవడం పై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## ఇసి నిబంధనలకు లోబడి 700 మంది పోలీసుల బదలీ

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌తో డిజిసి అంజనీకుమార్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 30:** కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) నిబందనలకు లోబడి తెలంగాణలో 700 మంది పోలీసులను బదిలీ చేసినట్లు డిజిపి అంజనీకుమార్ తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దుల్లో 80 నుంచి 85 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాసనసభ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా పోలీసు అధికారులకు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఆర్ఆర్ భవన్‌లో జరిగిన శిక్షణకు అన్ని జిల్లాల ఎస్పీలు,పోలీసు కమిషనర్లు హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్,డిజిపి అంజనీకుమార్,పశ్చిమ బెంగాల్,తమిళనాడు సీఈఓలు వివిధ అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.

### నిశ్చితార్థం స్టేజ్‌లో ఉంది.. పొత్తులపై సిపిఐ నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 30:** పొత్తులపై సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్,క్రామేడ్ల కూటమి నిశ్చితార్థం స్టేజ్‌లో ఉందంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'ఎంఐఎంతో కలిసి కెసిఆర్ మూడో ఫ్రంట్ ఏర్పాటు చేస్తారట. కెసిఆర్ నుంచి మేం ఇంకొంచెం ముందు బయటపడాలి. తెలంగాణలో కాంగ్రెస్, సిపిఐ కూటమిగా కలిస్తే కెసిఆర్‌కు డిపాజిట్లు రావు' అని పేర్కొన్నారు. బిజెపి ఊగిసలాట నుంచి చంద్రబాబు బయటపడాలి, ఏపీలో ఒక ఫ్రంట్ ఏర్పాటు చేస్తే బెటర్' అంటూ నారాయణ వ్యాఖ్యానించారు.

## 40వేల టీచర్ పోస్టులు భర్తీ చేయండి

### టిపిసిసి అధికార ప్రతినిధి హార్షవర్ధన్, ఎన్ఎస్‌యుఐ వెంకట్

**హైదరబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా వున్న 40వేల టీచర్‌పోస్టులు భర్తీ చేయాలని టిపిసిసి అధికారప్రతినిధి గాల్‌రెడ్డి హార్షవర్ధన్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కేవలం 5089 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయడం విద్యారంగంను నిర్లక్ష్యం చేయడమేనని ఆయన అన్నారు. హెడ్‌మాస్టర్ పోస్టులు,గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు, పిటిఇ, భాషాపండితలుఅన్ని కలిపి 42వవేల ఖాళీలు వున్నాయని వారు సూచించారు.

### పాక్ యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 30, ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్ పాతబస్తీలో అక్రమంగా నివాసం ఉంటున్న పాకిస్తాన్‌కు చెందిన ఓ యువకుడిని బహదూర్‌పుర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ కథనం ప్రకారం.. పాకిస్తాన్‌కు చెందిన ఫయాజ్ మహ్మద్ (24) అనే యువకుడు కొంతకాలంగా పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని నంది ముస్లాయిగూడలో నిబంధనలకు విరుద్ధంగా ఉంటున్నాడు.పాతబస్తీకి చెందిన ఫాతిమా అనే మహిళతో పాకిస్తాన్ యువకుడు ఫయాజ్ మహ్మద్ వివాహం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫయాజ్ మహ్మద్‌ను అదపులోకీ తీసుకుని అన్ని కోణాలు నుంచి విచారిస్తున్నారు.ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**ఘట్‌కేసర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పెద్దఎత్తున కాంగ్రెస్, బిజెపిల నుంచి బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మగుట్ట వద్ద బుధవారం మర్రిపల్లిగూడకు చెందిన వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వెంకటేశ్ తన అనుచరులు, వడ్డెల కులస్థులతో ఘట్‌కేసర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి మైసమ్మగుట్ట వరకు ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా వెంకటేశ్ దాదాపు 500 మందితో పాటు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగాగులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఘణాపూర్ గ్రామ కాంగ్రెస్ ఎస్‌సీ సెల్ అధ్యక్షులు చిలుగూరి మల్లేశ్ కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా మర్రిపల్లిగూడలోని సర్వేనంబర్ 21లో ని ప్రభుత్వభూమిని వడ్డెరలకు జీవనోపాధికి కేటాయించాలని కోరగా మంత్రి స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వెంకటేశ్‌తో పాటు వడ్డెర సంఘం నాయకులు ప్రసాద్, గురువయ్య, శంకర్, తిమ్మయ్య, శ్రీరాములు, జ్యోతి తదితరులు చేరారు.



ఘట్‌కేసర్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్న వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాత్రి వెంకటేశ్ తదితరులు


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-09-23): వనపర్తి; PU55GOL4978925, 5013875. వరంగల్; P592GOL4932394, 4937818, 4960599, 4993200, 5031548, 5050854, 5063461. వరంగల్ జిఎల్; P04IGOL4887753, 5049109, 5052701. (14-09-23): నర్సంపేట; P23DGOL4914335, 5014813. నిర్మల్; PU60GOL4883313, 4946862, 4966163, 5014514, 5024539. నిజామాబాద్; P561GOL4902004, 4911557, 4911380, 4929489, 4966652, 5007368. నిజామాబాద్ జిఎల్; PB94GOL4911062, 4923278, 4931746, 4977192, 4987421, 5035965, 5035355. పటాన్‌చెరు; PY29GOL4987198. పెద్దపల్లె; PZ33GOL4895033, 4986794, 5004802, 5051613. రామగుండం; P6W4GOL4983270, 5016115, 5049172, 5066009, 5061188. సదాశివపేట్; P91HGOL4894304, 4949293, 4983354, 5013842, 5049335. సహదేనగర్; P22DGOL5042374. సంగారెడ్డి; P4D3GOL5031525, 5061463. సతుపల్లి; P94HGOL4897825, 4957556, 5025573. శంషాబాద్; PY30GOL4923583, 4924017, 4937111, 4983640. సిద్ధిపేట్; PU57GOL4895367, 4911116. (15-09-23) ఆదిలాబాద్; PV97GOL4883188, 4887809, 4887447, 4903478, 4974092, 5022711. ఆర్మూర్ జిఎల్; PB56GOL4947201, 4957177, 5024688, 5042457. (16-09-23): భద్రాచలం; PX73GOL4895345, 4920916, 5016674, 5025595, 5043791. భోధన్; P90HGOL4923601, 4950160, 5023976, 5034222, 5050390. భోంగీర్; P93HGOL4950152. భూపాలపల్లి; PZ34GOL4993536, 5013435, 5031140, 5043298, 5063554. చౌటుప్పల్; P56MGOL4928095, 5062287. గద్వాల్; P4J7GOL4888513, 4907204, 4947416, 5064486. గజ్వేల్; P99CGOL5022974. హాలియా; P96UGOL4903200, 4919955, 5048641, 5062280. ఇబ్రహీంపట్నం; P19WGOL4895735, 4994185. జగిత్యాల; PU61GOL4883079, 4887417, 4923515. జమ్మికుంట; P6V1GOL4975889. జనగాం; PZ29GOL5043589. కాగజ్‌నగర్; P71MGOL4887165, 4903049, 5006937, 5058167. మహబూబాబాద్ టీఎల్; P89HGOL4977283. (20-09-23); కామారెడ్డి జిఎల్; P86QGOL4883532, 4904907, 4938013, 4939444, 4952716, 4951256, 4948918, 4957661, 4979096, 4976587, 4975271, 4984651, 4991781, 5003468, 5004769, 5018223, 5021922, 5027267, 5023058, 5033215, 5053023, 5062978. కరీంనగర్; P565GOL4975719. ఖమ్మం; P546GOL4918843, 4948803, 4949007, 4957649, 4993412, 5006608, 5005391, 5031943, 5048945. ఖమ్మం జిఎల్; PB54GOL4886686, 4903958, 4921371, 5040159, 5061270, 5061715. కోరుట్ల; PV44GOL4979495, 4984898. కొత్తగూడెం; P7B6GOL4975228, 5061253. మంచిర్యాల; P544GOL4957460, 4993775. మణుగూరు; P21QGOL4950853, 5026616, 5032205, 5061723. మెదక్ టిఎల్; P92HGOL5006864, 5032050. మిర్యాలగూడ; P7B7GOL4893664, 4984603, 5022134, 5044238. నాగర్‌కర్నూల్; P21DGOL5040853, 5051397. నల్గొండ; P558GOL4968163, 4993072, 5023108, 5034289, 5063122.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


### డ్రగ్స్‌దందాలో ఉన్న నైజీరియన్లతో

# మరికొందరు పోలీసుల దోస్తీ

### కూపీ లాగుతున్న టి.నాబ్ అధికారులు.. ఎస్ఐ రాజేంద్ర బృందంపైనా ఆరా!

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సైబరాబాద్ సైబర్ క్రైం ఎస్ఐగా వున్న రాజేంద్ర నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ నుంచి 1.750 గ్రాముల మాదకద్రవ్యాన్ని కాజేసి దా నిని బహిరంగ మార్కెట్లో విక్రయించేందుకు యత్నించి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)కు పట్టుబడడం సంచలనం రేపడం తెలిసిందే. రాజేంద్ర తరహా లో మరికొందరు పోలీసు అధికారులు డ్రగ్స్ దందాలో వున్న నైజీరియ న్లతో దోస్తీ చేస్తూ మాదక ద్రవ్యాల స్మగ్లింగ్‌లో వారికి సహకరిస్తూ దండిగా సంపాదిస్తున్నారని టి. నాబ్ అధికారులు అనుమానిస్తు న్నారు. దీనిపై టి.నాబ్ అధికారులు భిన్న కోణాల్లో విచారించసాగారు. దీంతో పాటు మాదకద్రవ్యాలతో పట్టుబడ్డ ఎస్ఐ రాజేంద్ర బృంద ంలో వున్న కానిస్టేబుళ్ల వ్యవహారశైలిపైనా టి.నాబ్ అధికారులు ఆరా తీయసాగారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎస్ఐ రాజేంద్ర బృందంలో ఒకరిద్దరు జవాన్లకు డ్రగ్స్ స్మగ్లర్లతో సంబంధాలున్నాయని టి.నాబ్ అధికారులు విశ్వసి స్తున్నారు. ఈ నేపథ్యంలో వారి సెల్‌ఫోన్ కాల్ డేటాను పరిశీలించసాగారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్ దందాలు ఈనాటిది కాదు. రెండు దశాబ్దాలుగా మాదకద్రవ్యాల క్రయ విక్రయాలు హైదరాబాద్‌లో జరుగుతుండడం తెలిసిందే. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక మంది విదేశీ, స్వదేశీ నేరగాళ్లు ఇందులో పట్టుబడ్డా మొదటి నుంచి ఈ వ్యాపరంలో రింగ్ లీడర్లుగా, కింగ్ పిన్‌లుగా వుంటున్నది మాత్రం నైజీరియ న్లే కావడం గమనార్హం. ఈ క్రమంలో ఇప్పటి వరకు డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లు 400 మందికి పైగానే అరెస్టయి వుంటారు. ఇదే సమయంలో అనేక రకాల డ్ర గ్స్ పెద్ద ఎత్తున జప్తు కూడా అయ్యింది. డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లు పదుల సంఖ్యలో జైలు శిక్షకు గురై అనంతరం దేశం నుంచి బహిష్కరించబడ్డారు. డ్రగ్స్ ద ందాలో వున్న నైజీరియన్లకు లోకల్ నేరగాళ్లు అనేక మంది సహకరించడం తెలిసిందే. ఈ క్రమంలో ఈ నేరగాళ్లు కూడా అనేక మంది దొరికిపోయి జైలు శిక్షలకు గుర య్యారు. అయితే డ్రగ్స్ దందాలో వున్న నైజీరియన్లతో పోలీసుల దోస్తీపై చాలాకాలంగా అభియోగాలు వున్నా వీటిపై పక్కా ఆధారాలు లేక పోవడంతో వీటి గురించి పో లీసు అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. తాజాగా సైబరాబాద్ సైబర్ క్రైం ఎస్ఐ రాజేంద్ర మహారాష్ట్రలో అక్రమంగా వుంటున్న నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ కం సైబర్ క్రై ం చీటర్‌ను పట్టుకునేందుకు వెళ్లి అతని వద్ద నుంచి 1.750 గ్రాముల మాదకద్రవ్యాన్ని కాజేయడం, దానిని బహిరంగ మార్కెట్లో తనకు తెలిసిన నైజీరియన్ స్మగ్లర్ల ద్వా రా అమ్మేందుకు యత్నించి టి.నాబ్ అధికారులకు దొరికిపోవడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నైజీరియన్‌ను పట్టుకునేందుకు మహారాష్ట్రకు వెళ్లిన సైబ రాబాద్ పోలీసుల బృందంలో ఎస్ఐ రాజేంద్రతో పాటు ఇంకొందరు జవాన్లు వున్నారు. ఈ బృందంలో ఇప్పటి వరకు వెల్లడయిన సమాచారం ప్రకారం ఎస్ఐ రాజేంద్ర మాత్రమే నిందితుడుగా తేలింది.

అయితే అతని వెంట వున్న జవాన్ల పాత్రపై టి.నాబ్ అధికారులు ఇప్పుడు దృష్టి సారించారు. వాస్తవానికి నైజీరియన్‌ను పట్టుకునేందు కు వెళ్లిన సమయంలో సదరు స్మగ్లర్ వద్ద ఐదు కిలోల మాదకద్రవ్యం వుందని టి.నాబ్ అధికారులకు ఆధారాలు లభించాయి. ఇందులో కొంత మొత్తాన్ని మహారాష్ట్రపోలీసులు కొంత జప్తు చేయగా మిగతా దానిని సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్ర పోలీసుల తనిఖీలో మొత్తం ఐదు కిలోలు దొరకలేదా...? లేకుంటే దొరికితే కావాలనే కొంత భాగాన్ని వదిలివేశారా...? అనేది తేలలేదు. ఒకవేళ నైజీరియన్ కావాలనే ఐదు కిలోల మాదకద్రవ్యాన్ని రెండు భాగాలు చేసి వేరు వేరు చోట్ల దాచివుంచాడా...? అనేది కూడా తేలాల్సి వుంది. దీనిపై టి.నాబ్ అధికారులు దృష్టి సారించారు. దీంతో పాటు ఎస్ఐ రాజేంద్ర బృందంలో వున్న జవాన్ల గత చరిత్ర వారు రాజేంద్రతో ఎంతకాలంగా కలిసి పనిచేస్తున్నారు...? ఏడాది కాలంగా వారు వాడిన ఫోన్ల వివరాలు, వీటి నుంచి ఇప్పటి వరకు వారు ఎవరెవరికి ఫోన్లు చేశారు ...? అనే అంశాలపై టి.నాబ్ అధికారులు వివరాలు సేకరించసాగారు. ఎస్ఐ రాజేంద్ర బృందంలో ఒకరిద్దరు నైజీరియన్లతో సంబంధాలు కలిగివున్నట్లు వార్తలు రావడం తో ఇందులోని నిజానిజాలను టి.నాబ్ అధికారులు వెలికితీయసాగారు.

#### డ్రగ్స్ దందాలోని నైజీరియన్లతో ఇంకొందరు పోలీసుల దోస్తీ?

ఇదిలావుండగా ఎస్ఐ రాజేంద్ర డ్రగ్స్ దందా టి. పోలీసు విభాగంలో కలకలం రేపగా ఇతని తరహాలోనే మరికొందరు పోలీసులు కూడా మాదకద్రవ్యాల స్మగ్లర్లతో లాలూచి పడివుంటారని టి.నాబ్ అధికారులు అనుమానిస్తున్నారు. గడచిన రెండేళ్ల కాలంలో మాదకద్రవ్యాల స్మగ్లర్ల ఏరివేతలో పాలుపంచుకున్న పోలీసులపై టి.నాబ్ అధికారులు దృష్టి సారించారు. వీరి వ్యక్తిగత ప్రవర్తనతో పాటు విధి నిర్వహణలో వ్యవహరించిన తీరు గురించి టి.నాబ్ అధికారులు ఆరా తీయసాగారు.

ఇప్పటి వరకు వీరు వాడిన సెల్‌ఫోన్ల నంబర్లలో నమోదైన నంబర్లను పరిశీలించేందుకు టి.నాబ్ అధికారులు నిర్ణయించారని సమాచారం. ఇదే సమయంలో గడచిన కొంతకాలంగా ప ట్టుబడ్డ డ్రగ్స్ స్మగర్ల సెల్‌ఫోన్లలో వున్న నంబర్లను సైతం టి.నాబ్ అధికారులు విశ్లేషించసాగారు.



# 'భగవంత్ కేసరి' గణేష్ సాంగ్ ప్రోమో..

ప్రీ-గణేష్ చతుర్ది వేడుకలు ప్రారంభమయ్యాయి.. భగవంత్ కేసరి మేకర్స్ గణేష్ సాంగ్ పాట ప్రోమోను విడుదల చేశారు. మాస్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, శ్రీలీల -బాబాయ్, అమ్మాయిగా కన్పించారు. అనిల్ రావిపూడి ప్రతిసినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది.. భతవంత్ కేసరిలో బాలకృష్ణ, శ్రీలీల బాబాయ్, అమ్మాయిగా కన్పించనున్నారు.. వీరిద్దరి అనుబంధం గణేష్ సాంగ్ ప్రోమో ద్వారా రివీల్ అయ్యింది.. బాలకృష్ణ, శ్రీలీల వారి మధ్య అందమైన కెమిస్ట్రీని చూడటం కనులపండువగా ఉంది.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. మాస్, తీన్మార్ నంబర్‌తో మ్యూజిక్ ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి..ఈ పాట సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలోకాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంలో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. దసరాకానుకగా అక్టోబర్ 19న ఈచిత్రం విడుదల కానుంది..

# గ్లోబల్ లెవల్‌లోనూ దూసుకెళ్తున్న ఐకాన్‌స్టార్

జాతీయ అవార్డు గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా అల్లు అర్జున్ చరిత్ర సృష్టించారు.. ప్రాంతీయ సరిహద్దులను దాటి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించారు.. గంగోత్రి నుంచి పుష్ప వరకు తనదై నటనతోప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్నారు.. పుష్ప ది రైజ్ చిత్రంతో వరల్డ్‌వైడ్‌గా గుర్తింపు అందుకున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆయనకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అల్లు అర్జున్‌తో ఇన్‌స్టాగ్రామ్ చేసిన ఓస్పెషల్ వీడియో అదుర్స్ అన్పించేలా ఉంది. ఇన్‌స్టాగ్రామ్ టీం ఒక రోజు అంతా ఈ ఐకాన్‌స్టార్‌తోనే ఉంది.. ఫస్ట్‌టైం అమెరికాలోఉన్న ఇన్‌స్టాగ్రామ్ టీం స్వయంగా హైదరాబాద్ వచ్చి ఓరోజంతా అల్లు అర్జున్‌తో గడపటం విశేషం..



ఈ వీడియోలు బన్నీ దినచర్యను వీరు చూపించారు.. ఉదయం లేచినప్పటి నుంచి షూటింగ్ ముగిసేవారకూ తాను ఏయే పనులు చేస్తారో ఈ వీడియోలో వివరించారు.. సెట్స్‌లోకి తీసుకెళ్లే ముందు తన ఇంట్లోనూ అర్జున్ ఓ టూర్ వేసి చూపించారు.. ఇక రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతున్న పుష్ప2 షూటింగ్‌కు తీసుకెళ్లటంతో పాటు అక్కడ మూవీ కోసం వేసిన సెట్స్, తన కాస్ట్యూమ్స్, డైరెక్టర్ సుకుమార్, మూవీ షూటింగ్ .ఇలా ఈ వీడియోలో చూపించారు.. పుష్ప2 సెట్‌కు వెళ్లే ముందు అల్లు అర్జున్ ఉదయాన్నే కాస్త చిల్ అవుతారు.. అంటూ ఈ వీడియోను ఇన్‌స్టా పోస్ట్‌చేసింది.. అంతేకాదు ఈ వీడియోలో బన్నీ చేసిన కామెంట్స్‌ను కూడ క్యాప్షన్ రూపంలో చెప్పింది.. ఇండియాలో అభిమానులు చాలా భిన్నం.. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటిది కన్పించదు.. మీరు చూడాల్సిందే..దీనిని వర్ణించలేం.. అంటూ చెప్పటం అల్లు అర్జున్ గ్లోబల్ లెవల్‌లో ఏ రేంజ్‌లో దూసుకుపోతున్నరో అర్థమవుతుంది.. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీ ఇది. ప్రపంచంలోని అతిపెద్ద స్టూడియోల్లో ఇదీ ఒకటి.. పుష్ప2 ది రూల్ షూటింగ్ ఇక్కడే జరుగుతుంది.. అని ఫిల్మ్‌సిటీ గురించి బన్నీ వివరించారు.. అభిమానులే తనకు మోటివేషన్ అని, వాళ్ల ప్రేమే తాను తన సరిహద్దులను చెరిపేస్తూ ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తోందని

# 'స్కంద' నుంచి మరో సాంగ్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద..విడుదలకు ముందే మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మారుతోంది.. మొదటి పాట ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్ అయితే, రెండోపాట మాస్ ఫోక్ నంబర్.. బుధవారం మేకర్స్ చిత్రంలోని మూడవ సింగిల్ .డుమ్మరే డుమ్మాసాంగ్‌ను విడుదల చేశారు.. తమన్ డిఫరెంట్



సిట్యువేషన్స్‌కు డిఫరెంట్ ట్రాక్‌లను స్కోర్ చేశారు.. ఇపుడు సెలబ్రేషన్స్, వైబల్‌తో డుమ్మరే డుమ్మా పాటను నింపారు.. ఇది పల్లె అందాన్ని కుటుంబ సభ్యుల మధ్య గొప్పబంధాన్ని చూపిస్తోంది.. ప్రతి భావోద్వేగాన్ని, ప్రతి సందర్భాన్ని జరుపుకోవటం ప్రాముఖ్యతనుప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ కూడ ఆకట్టుకునేటా ఉన్నాయి.. కల్యాణచక్రవర్తి త్రిపురనేని సాహిత్యం అందించారు. ఆర్మాన్ మాలిక్, అయ్యాన్ ప్రణతి ఆలపించారు.. రామ్, సాయిమంజ్రేకర్‌తోపాటు శ్రీకాంత్, గౌతమి కుటుంబ సభ్యులు కూడ సందడి చేశారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు ,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది

# దయచేసి విరాళాలు పంపొద్దు: రాఘవ లారెన్స్




రాఘవ లారెన్స్ అందరికీ పరిచయం ఉన్న నటుడు, దర్శకుడు..వరుస విజయాలతో సత్తా చాటుకున్నారు. తన సంపాదన కేవలం తనకు, తనవాళ్లకు మాత్రమే ఖర్చుచేయాలని కాకుండా సమాజంలో పేదల కోసం ఓ ట్రస్టు స్థాపించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు.. 60 మంది పిల్లలను పెంచటంతోపాటు వికలాంగులకు డ్యాన్స్ నేర్పించటం ,కరోనా సమయంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. గుండె ఆపరేషన్లు చేయించటం కూడ చేశారు.. ఈ క్రమంలో తన చారిటీకి ఎవరూ విరాళాలు ఇవ్వొద్దని ఆయన రిక్వెస్ట్‌చేశారు.. దీనికి సంబంధించి ఓ వీడియోను విడుదల చేశారు. నా ట్రస్టుకు ఎవరూ డబ్బులు పంపొద్దని, నా పిల్లల్ని నేనే చూసుకుంటానని అన్నారు. మేరకు ఆయన ట్వీట్ కూడ చేశారు. నాకు ఇచ్చే డబ్బులను మీకు దగ్గరలోని డబ్బుల్లేక కష్టపడే ట్రస్టులు చాలానే ఉన్నాయని,.అలాంటి వారికి సాయం చేయండి అని కోరారు.

# కార్తికేయ పెద్దహిట్ అందుకున్నాడు: శ్రీవిష్ణు

కార్తికేయ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈచిత్రానికి క్లాక్స్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం గత వారం విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతోంది.. ఈసందర్భంగా చిత్రం యూనిట్ బుధవారం విజయోత్సవ సభను నిర్వహించింది.. యువ హీరో శ్రీవిష్ణు, దర్శకుడు అజయ్ భూపతి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఇపుడు కొత్తకథలను




ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్తికేయ కొత్త ప్రాజెక్టులు చేస్తూనే ఉన్నారన్నారు.. ఈచిత్రంతో ఆయన పెద్ద హిట్ అందుకున్నారన్నారు. కార్యక్రమంలో కార్తికేయ, బివిఎస్ రవి, అజయ్ భూపతి, నేహాశెట్టి, తదితరులు మాట్లాడారు.




లేటెస్ట్ ఫొటోషూట్: మృణాల్ ఠాకూర్

# ప్రియాంకా అరుళ్‌మోహన్ పోర్షన్ కంప్లీట్



నేషనల్ అవార్డు విన్నర్ ధనుష్ తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌మూవీ.. 2023లో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్ 1930-40ల నేపథ్యంలో తెరకెక్కుతుంది.. ధనుష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుణ్‌మోహన్ కథానాయికగా నటిస్తోంది. తాజాగా ఆమె పోర్షన్ షూటింగ్‌ను పూర్తిచేశారు. ఈసందర్భంగా వర్కింగ్ పోస్టర్‌లో దర్శకుడు పాయింట్ బ్లాంక్‌లో గన్ గురి పెట్టినట్టు కన్పించింది. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.

# 'మా ఊరి పొలిమేర-2' రిలీజ్‌కు రెడీ



శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరి కృష్ణ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం మా ఊరి పొలిమేర-2. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని నవంబర్ 2న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడారు.. మా ఊరి పొలిమేర.. మొదటి పార్ట్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే అన్నారు. సెకండ్ పార్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయన్నారు. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పకుండా భారీ బడ్జెట్‌తో చేశామన్నారు.. ఇటీవల మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ చేతులమీదుగా టీజర్ విడుదలై మంచి స్పందన రాబట్టిందన్నారు.. నవంబర్ 2న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# 'రాజా రమ్యం' నుంచి సాంగ్ రిలీజ్



విగ్నేష్‌రెడ్డి గవి, శ్రీ అశ్రిత జంటగా నటిస్తున్న సినిమా రాజా రమ్యం.. విలేజ్ డ్రామా కథతో ఈ చిత్రాన్ని దర్శకుడు ప్రవీణ్ గౌవరి పాత రూపొందిస్తున్నారు. గావి ఫిలిమ్స్, సిల్లీ మాంక్స్ స్టూడి యో స్‌పై కోకొండ జయ చందర్‌రెడ్డి ,సంజయ్ రెడ్డి అనిల్ పల్లాల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజా గా ఏమి పాపం.. అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు.. సినిమా లో బాధాకరమైన సంరద్భ ంలో ఈ పాట చిత్రీకరిం చినట్టు తెలు స్తోంది. ప్రస్తుతం షూటింగ్ తుది దశలో ఉంది. త్వరలోప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నా హాలు చేస్తున్నారు.

# 'సైంధవ్' నుంచి మానస్‌గా ఆర్య పరిచయం



విక్టరీ వెంకటేష్ 75వ మైల్‌స్టోన్ మూవీ సైంధవ్ ను మెమరబుల్‌గా చేయటానికి భారీ తారాగణం., అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. హిట్‌వర్స్ ఫేమ్ శైలేష్ కొలను ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటంటైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 8 మంది కీలక నటీనటులు చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది.. ఇప్పటవరకు 7 పాత్రలను పరిచయం చేశారు. బుధవారం సినిమాలోని మరో కీలకపాత్రను పరిచయం చేశారు.. తెలుగుప్రేక్షకులకు సుపరిచితుడైన కోలీవుడ్ స్టార్ ఆర్య ఈచిత్రంలో మరోముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈపాత్రను మానస్‌గా పరిచయం చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఫార్మల్ దుస్తుల్లో స్లిక్, స్టైలిష్ లుక్‌తోచేతిలో మెషీన్ గన్‌తో ఫెరోషియస్‌గా ఆర్య కన్పిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేకర్స్ నిఘా లోని ఇతర ప్రధానపాత్రలను పరిచయం చేయటానికి ఒక గ్లింప్స్ విడుదల చేశారు.. వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధఖి, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ వీడియోలో కన్పించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీ సైంధవ్ అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.

# శ్రీకాంత్‌చే 'అంతిమ తీర్పు' ట్రైలర్

కబాలి ఫేం సాయిధన్సిక, విమలా రామన, గణేష్ వెంట్రామన్ ముఖ్యపాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం అంతిమ తీర్పు.. శ్రీసిద్ధి వినాయక మూవీ మేకర్స్ పతాకంపై డిరాజేశ్వరరావు నిర్మిస్తున్నారు.. ఎ.అభిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ తదితర కార్యక్రమాలు



పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమైంది.. అంతిమ తీర్పు సినిమా ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా సక్సెస్‌కావాలని ఆకాంక్షించారు. నిర్మాత డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ, వినూత్న కథాంశాలతో రూపొందిన చిత్రమన్నారు. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఈచిత్రంలో ఉన్నాయన్నారు. సాయిధన్సిక నటన సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందన్నారు. అతి త్వరలో చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంల నటుడు దీపు, బండి రమేష్ తదితరులు ట్రైలర్‌ను విడుదల చేసిన శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్లో సరికొత్త రాఖీలు

ఏటా రాఖీ పండగొస్తుందనగానే.. కొన్ని వారాల ముందు నుంచే మార్కెట్లో విభిన్న రాఖీలు దర్శనమిస్తుంటాయి. అయితే ఒకప్పుడు రాఖీ అంటే మణికట్టు నిండుగా ఉన్న డిజైన్‌ని ఎంచుకోవడానికే ఆసక్తి చూపేవారు. కానీ ప్రతి అంశంలోనూ వైవిధ్యానికి ప్రాధాన్యమిచ్చే ఈ కాలపు అమ్మాయిల రాఖీల విషయంలోనూ వెరైటీగా ఉండాలనే ఆలోచిస్తున్నారు. అందుకు



అనుగుణంగానే ఏటికేడు సరికొత్త రాఖీలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇక పర్యావరణ హితాన్ని కోరుకునే వాళ్ల కోసం ఎకో-ఫ్రెండ్లీ రాఖీలు సైతం మార్కెట్లో కొలువుదీరాయి.




ఈ క్రమంలో వెదురు, ఆవు పేడ, చెక్క.. వంటి వస్తువులు ఉపయోగించి విభిన్న ఆకృతులు, డిజైన్లలో రూపుదిద్దుకున్న రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. ఇక కాస్త ఓపిక ఉన్న గృహిణులైతే.. ఇంట్లో మిగిలిపోయిన రంగు రంగుల కట్‌పీసెస్, కుందన్లు, రాళ్లు, ప్లాస్టిక్ పూలు, రంగురంగుల దారాలతో అల్లిన అందమైన రాఖీలు తయారుచేసి తాము



ఉపయోగించుకోవడం, మార్కెట్లో విక్రయించడం పరిపాటే! ఇలా పెద్దవారికే కాదు.. చిన్న పిల్లల మనసు దోచుకునే బొమ్మల రాఖీలు, చాక్లెట్ రాఖీలు సైతం మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇవన్నీ వద్దు.. మాకంటూ ప్రత్యేకంగా



కావాలనుకుంటే.. వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, అభిరుచుల మేరకు, ఫొటోఫ్రేమ్, పేర్లతోనూ స్పెషల్‌గా రాఖీలు



తయారుచేయించుకోవచ్చు. మరి, ఈ ఏడాది రాఖీ పండక్కి సరికొత్తగా ముస్తాబై మన ముందుకొచ్చిన అలాంటి కొన్ని



రాఖీల్ని ఇక్కడ చూసేయండి. ❑

## సోదర ప్రేమకు ప్రతిరూపం రాఖీ



మన భారతదేశం పండగలకి పుట్టినిల్లు అని చెప్పాలి. మన భారతదేశంలో ఉన్నన్ని పండుగలు మరి ఏ దేశంలోను లేవనే చెప్పాలి. మన సనాతన భారతీయ సంస్కృతి ఎప్పుడు నిత్య నూతనంగా, విజ్ఞానదాయకంగా ఉంటుంది. పండగ చిన్నదైనా, పెద్దదైన కుటుంబ సభ్యులంతా కలిసిమెలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉరకలు వేస్తూ ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. అసలు ఈ పండుగలే మనకి చక్కని ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. మనకున్న పండుగలలో రక్షాబంధన్ అంటే రాఖీపూర్ణిమ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. అసలు ఈ పండుగ అంటే చాలు ఒకలాంటి ఉత్సాహం ఉరకలు వేస్తుంది. ఆగస్టు నెల వచ్చిందంటే చాలు ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఉన్న సోదర సోదరీమణులంతా ఎంతో ఆనందోత్సాహాలతో గోదారమ్మ, కృష్ణమ్మల అలల సవ్వడిలా, ప్రకృతిమాత నుంచి వీచే పిల్లగాలుల వింజమరల్లా, తళుకు బెళుకులీనే నక్షత్రాల్లా మెరిసిపోతూ చిరునవ్వుల దరహాసాలు చిందిస్తూ సోదర సోదరీమణులంతా రాఖీ పండగ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటారు. రక్తసంబంధం ఉన్నా లేకున్నా అక్కా తమ్ముళ్లుగా, అన్నా చెల్లెళ్లుగా బంధాలని పంచి పెంచే పండుగ ఈ రాఖీపూర్ణిమ. ఇది కులమతాలకతీతంగా చేసుకునే ఏకైక పండుగ. నువ్వే నాకు శ్రీరామరక్ష అంటూ ఎల్లలు ఎరుగని నీ అనురాగం ఆప్యాయత మమకారం వాత్సల్యంతో నేను కలకాలం చల్లగా ఉండాలని కోరుకుంటూ ప్రతి సోదరీ తన సోదరుడి రక్తసంబంధాన్ని రక్షాబంధనంతో ముడి వేస్తుంది. ఈ రాఖీ పండుగ ఈనాటిది కాదు. పురాణ ఇతిహాసాల కాలం నుంచి ఆచారంగా, సంప్రదాయరకంగా ఆచరిస్తున్నారు. పురాణాలు ఏమంటున్నాయో చూద్దాం. పూర్వం రాక్షసులకు, దేవతలకు మధ్య 12 సంవత్సరాల పాటు యుద్ధం జరిగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిరాశతో కుటుంబంతో వెళ్లి అమరావతిలో తల దాచుకున్నాడు. రాజు బాధను చూసిన సచీదేవి తరణోపాయం ఆలోచించ సాగింది. ఈలోపు రాక్షసుడు అమరావతిని దిగ్బంధం చేస్తున్నాడని తెలుసుకొని రాజుని ప్రోత్సహించింది యుద్ధంలో తప్పక విజయం సాధిస్తాడని. అదే రోజు శ్రావణ పూర్ణిమ కావడంతో సచీదేవి పార్వతి పరమేశ్వరులకు, లక్ష్మీనారాయణడిని పూజించి ఆశీస్సులు అందుకొని ఒక రక్షణ దేవేంద్రుని చేతికి కట్టింది. ఇది గమనించిన దేవాది దేవతలందరూ కలిసి తాము పూజించిన రక్షను తీసుకొని వెళ్లి ఇంద్రునికి కట్టి సమరానికి పంపుతారు. వీరందరి శుభాశీస్సులతో సమరంలో గెలిచిన ఇంద్రుడు మరల త్రిలోకాధిపత్యాన్ని పొందుతాడు. సచీదేవి ప్రారంభించిన ఈ రక్షాబంధనం ఈ రోజు రాఖీ పండుగగా వినతికెక్కింది. ఇతిహాసాల ప్రకారం మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేర అతనితో పాటు పాతాళంలోకి వెళ్లిపోతాడు. దాంతో శ్రీ మహాలక్ష్మి రక్షాబంధన్ తీసుకుని వెళ్లి బలి చక్రవర్తికి కట్టి తన భర్తని వైకుంఠానికి తీసుకువెళుతుంది. అందుకే రక్షాబంధన్‌కి అంతటి ప్రాధాన్యత ఉంది. ఈ పండుగని వినాయకుల వారి తనయులు కూడా జరుపుకున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఒకసారి మానసాదేవి వినాయకుల వారికి రాఖీ కట్టింది. అది చూసి విగ్నేశ్వరుని పుత్రులు శుభం, లాభం తమకు కూడా రాఖీ కట్టించుకునేందుకు ఓ చెల్లెలు కావాలని అడిగారు. అప్పుడు గణాధిపతి సంతోషి మాతను సృష్టించాడు. వెంటనే గణేశ తనయులిద్దరూ సోదరిచేత రాఖీ కట్టించుకున్నారు.






ఇలా ఈ రక్షాబంధన్ అనేది ఆత్మీయత-అనురాగాలకు ప్రతీక. ప్రేమ, మమతానురాగాలకి నిలువెత్తు నిదర్శనాలైన 'అమ్మ'లో 'అ' 'నాన్న'లో నా తీసుకుంటే అమ్మానాన్నలు కలిపి 'అన్నా' అయ్యాడు. కష్టమొచ్చినా, బాధ కలిగిన ఆడపిల్లలకి అండగా ఉండేది అన్నా తమ్ముళ్లే. ఈ శ్రావణ పూర్ణిమనే రాఖీ పూర్ణిమని, పూర్ణిమ అని, జంధ్యాల పూర్ణిమ అని, రికరీసాల్నో, సారధి పూర్ణిమ నారికేళ పూర్ణిమ, నార్లి పూర్ణిమ ఇలా



వివిధ రాష్ట్రాల్లో అనేక రకాల పేర్లతో పిలుస్తారు. ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాలలో గజనీపూర్ణిమ పేరుతో ఈ రోజు గోధుమ నాట్లను వేస్తారు. ఇక మహారాష్ట్ర, కేరళలో అయితే నరాళి పూర్ణిమ పేరుతో సముద్ర దేవతకి పూజలు చేస్తారు. శ్రావణ పూర్ణిమ రోజు మరో మహత్తరమైన పండుగ కూడా ఇమిడి ఉంది. అదే జంధ్యాల పూర్ణిమ. ఈ రోజున పురుషులంతా కొత్త జంధ్యాలని వేసుకుంటారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ఈ రాఖీని రాజులు యుద్ధానికి వెళ్లే ముందు ఏదైనా కార్యం తలపెట్టేముందు రక్ష కట్టుకొని ఆ తర్వాత ఏదైనా కార్యాలను మొదలుపెట్టి విజయం సాధించేవారు. అందుకే ఈ రాఖీ పూర్ణిమ రోజున కట్టే రక్షలో అసామాన్యమైన శక్తి ఉంటుందనేది ప్రజల నమ్మకం, విశ్వాసం. కానీ ఏ రాష్ట్రంలో ఎలాంటి ఆదారాలు ఉన్నా దేశమంతా ఉల్లాసంగా. ఉత్సాహంగా ఆత్మీయతనురాల మధ్య జరుపుకొనే గొప్పపండుగ ఈ శ్రావణపూర్ణిమ. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం ఉదయాన్నే లేచి తలస్నానం చేసి రాఖీని పూజమందిరంలో పెట్టి పూజిస్తారు. ఏదైనా తీపి పదార్థాన్ని నివేదన చేస్తారు. ఆపై సోదరులకు నుదుట తిలకం పెట్టాలి. శ్రావణ పూర్ణిమ రోజున మధ్యాహ్న సమయంలో రాఖీ కడితే చాలామంచిది. మనం చేసే పనులకు కర్మ సాక్షి ఆ సూర్యనారాయణుడు. మధ్యాహ్న సమయంలో సూర్యకిరణాలకే శక్తి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ తేజస్సు, శక్తి రాఖీలో కూడా నిగూఢమై ఉంటుంది. ఆ సమయంలో రాఖీ కడితే ఆ తేజస్సు అంతా కూడా మనలో ప్రవేశిస్తుంది. ఇలా రాఖీ కట్టిన వెంటనే చక్కని తీపి పదార్థాన్ని సోదరుకలు తినిపించాలి. ఆ తర్వాత హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారు. సోదరులు తమ సోదరి జీవితానికి ఎల్లవేళలా రక్షణగా ఉంటామని మాట ఇచ్చి వారికి మంచి బహుమతులు ఇస్తారు. మనం రక్షాబంధనం కట్టేటప్పుడు 'యోన బద్దో బలి రాఖి దానవేంద్రవో మహాబలహా/తేనత్యమది బద్నామి రక్షే మా చల మా చల' అని మంత్రం జపిస్తూ రాఖీ కడితే అన్ని శుభాలు కలుగుతాయి. దీని అర్థం ఓ రక్షాబంధమా బలవంతుడు రాక్షస రాజు అయిన బలి చక్రవర్తిని బంధించావు. అదేవిధంగా రక్షని మా అన్నదమ్ములకు కడుతున్నాను. కాపాడుము అని అర్థం. ఇంతటి పవిత్రమైనటువంటి ప్రేమ. అనురాగాలకు సోదర సోదరీమణుల మధ్య ఉన్నటువంటి అవ్యాజమైనటువంటి ఆత్మీయతకు ప్రత్యేకమైన ఈ రక్షాబంధన్ పండుగ అందరికీ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలగజేయాలని కోరుకుంటూ.. సోదర సోదరీమణులందరికీ రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

## ముఖవర్చస్సుకు మీగడ



**మీగడ రుచిగా ఉండటమే కాదు, అందానికీ ఆరోగ్యానికీ కూడా మంచిది**

- మీగడ రాయడం వల్ల రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, మృతకణాలు తొలగి చర్మం ఆరోగ్యవంతంగా, మృదువుగా తయారవుతుంది.
- మీగడలో ఓట్స్ కానీ బ్రెడ్డు పొడి కానీ కలిపి కాళ్లూ చేతులకు రాసి చల్లటినీళ్లతో కడిగేస్తే మంచి ఫలితాల్నిస్తాయి. మోకాళ్లు, మోచేతులు, మెడ భాగాలు ఛాయ తక్కువగా, బరకగా ఉండటం మామూలే. మీగడ పట్టిస్తే ఆ భాగాలు యకూడా చక్కగా అవుతాయి.
- ఏ కాస్త ఎండ సోకినా ట్యాన్ అయిపోయామంటూ బాధపడతారు కాలేజీ పిల్లలు. అలా చర్మం నల్లబడినా, కమిలినా మీగడతో తగ్గించుకోవచ్చు.
- డ్రై స్కిన్ ఉన్న వారు వారానికి ఓసారి ముఖానికిమీగడ రాసి పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయండి. చర్మం తేజోవంతంగా మారుతుంది.
- మీగడ, శనగపిండి సమపాళ్లలో కలిపి ప్యాక్‌గా వేసుకుంటే ముఖం తేటగా ఉంటుంది. పసుపు కలిపి రాసినా అంతే ప్రయోజనం వారానికి రెండుసార్లు ఇలా చేస్తే ముఖం ప్రకాశవంతమౌతుంది.
- చర్మం ముడతలు పడట, కంటి కింది వలయాలు, జుట్టు రాలడం లాంటి వాటిని మీగడ నివారిస్తుంది. ❑

## బాదం పేడా



**కావలసినవి :** బాదం పప్పు- రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి- అరకప్పు చొప్పున, కుంకుమ పువ్వు-కొద్దిగా

**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి. పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసి కలియతిప్పుతూ దగ్గరపడేలా చేయాలి చల్లారాక.. చిన్న ఉండలుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదం పప్పు అలంకరిస్తే సరి. మధురమైన బాదం పేడా రెడీ. ❑

## ఎత్తుచూసి కొనండి



ఇష్టపడి కొనుకున్న పాద రక్షకులు వేసు కున్నప్పుడు మాత్రం పాదాల నొప్పులను భరించ లేకపోతోంది. ఈ సమస్యను అధిమించాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. మనసుకు నచ్చిన చెప్పులను ధరించి అందంగా అడుగులేయొచ్చు. అవేంటంటే..

- ఎత్తు చెప్పుల్ని కొనే ముందు ఓ సారి వేసుకుని అటూ ఇటూ నడిచి చూడండి. సౌకర్యంగా ఉన్నాయనిపిస్తేనే తీసుకోండి. అలాగే ఫుట్‌వేర్‌ని ఎప్పుడూ సాయంత్రం వేళల్లో కొనడం వల్ల పాదానికి సరిగ్గా సరిపోతాయంటారు ఫ్యాషన్ నిపుణులు.
- పాదం, పరిమాణం ఆకారానికి తగ్గట్లుగా చెప్పుల ఎంపిక ఉండాలి. కొందరి పాదాలు చిన్నగా, మరికొందరివి పెద్దగా ఉంటాయి. అలానే కాలివేళ్లలోనూ తేడాలు కనిపిస్తాయి. సైజు ఒక్కటే అయినా.. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పదే. పొడవైన పాదం, వేళ్లూ ఉన్నవారు ముందువైపు మైపి ఉన్నట్లుగా అనిపించే బూట్లను ఎంపిక చేయకూడదు. ఇవి ఇరుగ్గా అనిపిస్తాయి. పాదం చిన్న ఉండే వారికి క్లోజ్డ్ బూట్లు నప్పుతాయి అందుకే కొనేటప్పుడే ఇవన్నీ గమనించుకోవాలి.
- ఎత్తు చెప్పులంటే ఆసక్తి ఉన్నవారు పాయింటెడ్, పెన్సిల్ హీల్స్‌కన్నా, ప్లాట్‌ఫార్మ్ వంటి వాటిని ఎంచుకుంటే మంచిది. నడిచేటప్పుడు సౌకర్యంగా ఉంటుంది. ఇక, బయట కెళ్లేటప్పుడు ముందుగా పాదాలను మాయిశ్చరైజర్‌తో మర్దన చేసుకోవాలి. ఇలా చేస్తే ఎత్తు మడమలుండే చెప్పులు వేసుకున్నప్పుడు ఆ ఒత్తడితో వచ్చే అరికాళ్ల మంటలు తగ్గు తాయి. కొత్త చెప్పుల కారణంగా వచ్చే బొబ్బలు రావు.
- ఎత్తు మడమలుండే బూట్లు తీసుకోవాలంటే వాటిలోపలి వైపు మెత్తని కుషన్‌లాంటి అమరిక ఉండేలా ఎంపిక చేసుకోవాలి. అలా కాకుండా షూ లోపలి సోల్ పలుచగా ఉంటే నడిచేటప్పుడు పాదంపై ఒత్తిడి పడే ప్రమాదం ఉంది. ఇది తీవ్రమైన పాదాలనొప్పి దారి తీస్తుంది. అలాగే చెప్పులకు అటాచ్‌గా వెనుకవైపు ఉండే స్ట్రాప్ పాదానికి సౌకర్యంగా అనిపించేలా ఉంటే చాలు. చకచకా ముందుకి అడుగులేసేయొచ్చు. ❑

## గులాబీ వన్నె పెదాలిలా!

- కాలం ఏదైనా.. పెదాలు పగలడం, పొడిబారడం సహజం. అలాంటి సమస్యలున్నప్పుడు తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.



- ఎప్పటికప్పుడు పెదాల మీద మృతకణాలను తొలగించు కోవాలి. అప్పుడే అవి తేమగా ఉంటాయి. దీనికోసం చెంచా పెట్రోలియం జెల్లీలో కాస్త చక్కెర కలిపి పెదాలకు రాసుకోవాలి. కాసేపయ్యాక గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకోవాలి. లేదంటే టూత్‌బ్రస్‌పై కొద్దిగా చక్కెర వేసిపెదాలపై రుద్దినా చాలు. ఇలా వారానికోసారి చేస్తే సరి.
- గుప్పెడు గులాబీరేకల్ని మెత్తగా చేసి.. దానికి కాస్త కొబ్బరి కోరు, బాదం నూనె చేర్చి.. పెదాలకు రాయండి. ఆపై మృదువుగా రుద్దండి. పావు గంటాగి చన్నీళ్లతో కడిగేయండి. ఇలా రోజు చేస్తుంటే వారం తిరిగే సరికి పెదాలనై నలుపు దనం పోతుంది.
- చెంచా పంచదారలో కాస్త నిమ్మ రసం, దాల్చినచెక్కపొడి కలిపి పెదాలకు పూత వేయండి. పావుగంటయ్యాక పాలతో తడుపుతూ, మృదువైన బ్రష్‌తో రుద్దుతూ కడగాలి. ఇలా తరచూ చేస్తుంటే మృతకణాలు తొలగి మృదువుగా మారతాయి.
- రెండు చెంచాల గులాబీ రేకల పొడిలో కొద్ది చాక్లెట్ పొడి, చక్కెర, కొబ్బరినూనె కలిపి పూతలా వేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటినీళ్లతో కడిగేసుకుంటే పెదాలు పగలకుండా ఉంటాయి. తాజాగా మారతాయి. ❑

## పరువు కంటే చికిత్స ముఖ్యం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మాకు ఒక్కతే అమ్మాయి కావడంతో అపురూపంగా పెంచాము. కాలు కింద పెట్టికుండా కంటికి రెప్పలా చూసుకున్నాము. మాది సాంప్రదాయ కుటుంబం కావడంతో ఎక్కువ పద్ధతిగా పెంచాము. ఎవరుబడితే వారితో కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నాము. ఇల్లు, స్కూలు, కాలేజీ తప్ప మరొక లోకం లేకుండా చదివించాము. 10వ తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించింది. పొరుగు రాష్ట్రంలో పేరున్న ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ చేర్పించాము. అయితే ఏడాది తిరక్కుండానే ఆమె ప్రవర్తనలో చాల మార్పు వచ్చింది. చదువు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రారంభించింది. మొదటి ఏడాది రెం డు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యింది. అవి తరువాత పాసయినా, తరువాత సరిగా చదవలేకపోయింది. ఎప్పుడు హాస్టల్లో కూర్చుని పబ్జీ ఆడుకోవడం అలవాటు చేసుకున్నది. తన గదిలో ఉన్న వారితో కూడ మాటలు తగ్గించి వేసింది. సెలవులలో మా ఇంటికి వచ్చినా ఒంటరిగా తనగదిలోనే ఉండేది. మొదట్లో చదువుకోవడంకోసం గదిలో ఉంటున్నదని భావించాము. రాను రాను ఆమె ప్రవర్తనలో తేడాలను గమనించి ఆరా తీశాము. చదువుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం గూర్చి ప్రశ్నిస్తే వితండవాదంగా మాట్లాడింది. మాపై తిరగబడి మాట్లాడటంతో మందలించాము. దానితో రెచ్చిపోయింది. తీవ్ర స్థాయిలో గొడవ చేసింది. తన బతుకును తామే నాశనం చేశామని ఆరోపించింది. ఏదో ఒత్తిడిలో ఉందని భావించి ఇక వాదన మంచిది కాదని చాలించాము. నాలుగు రోజుల తరువాత కాలేజికి వెళ్లింది. వారం తరువాత ఒక రోజు తన గదిలో ఒంటరిగా కూర్చుని ఏడుస్తుంటే చూసిన స్నేహితురాలు విషయం వార్డెన్‌కు చెప్పింది. ఆమె పిలిపించి మాట్లాడితే పొంతన లేని మాటలు చెప్పింది. దీనితో ఆమెకు అనుమానం వచ్చి, మమ్మల్ని పిలిపించింది. మా అమ్మాయి మానసిక స్థితి బాగాలేదని సైకియాట్రిస్టుకు చూపమని సలహా ఇచ్చింది. వయసులో ఉన్న బిడ్డను సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్లడం ఇష్టంలేక ఇంటికి తీసుకొచ్చాము. పూజలు చేయించాము. పుణ్యక్షేత్రాలు తిప్పించాము. కొంత కుదుటపడిన తరువాత కాలేజికి పంపాము. పదిరోజుల తరువాత ఒక రోజు గదిలో కేకలు పెడుతుంటే సహ విద్యార్థులు భయపడి హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. ఆమె వెళ్లి చూసేటప్పటికి బ్లేడుతో ఎడమ చేయి మణికట్టు వద్ద గాట్లు పెట్టుకుని పెట్టుకుని ఏడుస్తున్నది. వెంటనే వారు ఆమెను బలవంతంగా సైకియాట్రిస్టు వద్దకు తీసుకుళ్ళారు. ఆయన ఆమె పరిస్థితి కొంత తీవ్రంగా ఉందని, వారం రోజులు ఆసుపత్రిలో ఉంచాలని చెప్పారు. ఆమెను ఆసుపత్రిలో ఉంచి మాకు ఫోన్ చేశారు. మేమువెళ్ళి అక్కడే ఉండి వారం తరువాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేసుకుని కాలేజికి తీసుకెళ్ళాము. అయితే వారు ఆ స్థితిలో ఆమెను కాలేజిలో పెట్టడం మంచిదికాదని ఇంటికి తీసుకెళ్ళమని సలహా ఇచ్చారు. కొద్ది రోజులు ఇంటిలో ఉంచుకుని తిరిగి కాలేజికి తీసెళ్ళాము. అయితే వారు హాస్టల్లో ఉంచుకోవడానికి సమ్మతించలేదు. ఆమె ఏదైనా అగాయిత్యం చేసుకుంటే తమకు చెడ్డపేరు వస్తుందని చెప్పారు. దీనితో విధిలేక కాలేజి సమీపంలో అద్దె ఇల్లు తీసుకుని ఆమెతోపాటు నేను కూడ అక్కడే ఉన్నాను. ఏడాదిగా సైకియాట్రిస్టు మందులు వాడుతున్నా ఆమెలో మార్పు రాలేదు. చదువు సరిగా సాగడం లేదు. ఇంటికి తీసుకుని వచ్చేస్తే నలుగురిలో పరువు పోతుంది. అక్కడే ఉంచితే ఖర్చు తప్ప ప్రయోజనం కనిపించడం లేదు. ఈ దశలో మాకు సరైన మార్గం చూపండి.

**- ఒక సోదరి చిత్తూరు.**



**జావాబు:** అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. మీ అమ్మాయి సమస్య వల్ల మీరు కూడ మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. మీరు తొలినుంచి పరువు మర్యాద అంటూ సమస్యను జడిలం చేసుకున్నారు. ఆమె ప్రవర్తనలో తేడా వచ్చినప్పుడే జాగ్రత్త పడి ఉంటే బాగుండేది. ఆమె డిప్రెషన్ లేదా సైకోసిస్‌తో బాధపడుతున్నదని భావించాలి. అయితే సైకియాట్రిస్టు పూర్తి పరీక్షలు చేస్తే కాని సరైన రుగ్మతను గుర్తించలేరు. ఒక సారి చికిత్స చేస్తున్న సైకియాట్రిస్టుతో అన్ని విషయాలు మాట్లాడండి. అయితే మీ అవగాహన కోసం నా అభిప్రాయం రాస్తున్నాను. మీరు అమ్మాయికి ఒంటరిగా, అపురూపంగా పెంచామంటున్నారు. అలాగే ఇల్లు, కాలేజి తప్ప మరొక లోకం తెలియకుండా చదివించారు. దీనివల్ల ఆమెలో ఒత్తిడి పెరిగి ఉంటుంది. అది దీర్ఘకాలం కొనసాగడం వల్ల రుగ్మతలకు దారితీసి ఉంటుంది. అలాగే చదువు ధ్యాసలో పడి నిద్ర లేమికి గురయి ఉంటుందని భావిస్తున్నాను. నిద్రలేమి వల్ల కూడ రుగ్మతలు తలెత్తే అవకాశం ఉంది. బాల్యం, యవ్వనంలో నలుగురితో కలవకుండా ఒంటరి తనం అనుభవించడం వల్ల కూడ మానసిక, సమస్యలు తలెత్తుతాయని సర్వేలలో తేలింది. ఇప్పటికి మీ ఆలోచనాధోరణి మారలేదు. ఇంటికి తీసుకుని వస్తే నలుగురి మధ్య పరువు పోతుందని భావించడం మంచిదికాదు. మానసిక సమస్యలు వచ్చినంత మాత్రాన పరువు పోతుందనే భావన సరికాదు. ఆమె పరిస్థితిని బట్టి, డాక్టర్ సలహా ప్రకారం నిర్ణయం తీసుకోండి. ఏ మాత్రం శ్రద్ధ ఏకాగ్రత చూపలేని ఆమెను కాలేజికి పంపడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇంటికి తీసుకుని వచ్చి క్రమం తప్పకుండా మందులు వాడండి ఒక వేళ చదువు ఒక ఏడాది వృధా అయినా నష్టంలేదు. పరువు పేరుతో మరింత జఠిలం చేసుకోకండి. ❑

వ్యధ



## ప్రజ్ఞానందకు సిఎం స్టాలిన్ రూ.30 లక్షల ప్రోత్సాహకం

**చెన్నై:** ప్రపంచకప్‌లో తన సంచలనప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్న భారత గ్రాండ్‌మాస్టర్‌ప్రజ్ఞానందకు చెన్నైలో ఘనస్వాగతం లభించింది. ఎయిర్‌పోర్టులో ప్రజ్ఞానంద అంటూ గట్టిగా అరుస్తూజేజేలు పలికారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్‌ను ఆయన నివాసంలో తన కుటుంబసభ్యులతో కలిసాడు. ప్రజ్ఞానందను సిఎం స్టాలిన్ ప్రశంసలతో ముంచెత్తారు. తమిళనాడుతోపాటు యావత్‌భారత్ గర్వించే గొప్పప్రదర్శన చేసాడని అన్నారు. ప్రోత్సాహకంగా రూ.30 లక్షల చెక్కును అందించి మెమోంటోను అందచేసారు. తమిళనాడు యువజనసంక్షేమం క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కూడా ప్రజ్ఞానందను శాలువాతో సత్కరించారు. ప్రజ్ఞానందను కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. గొప్ప విజయం సాధించిన తర్వాత తిరిగి చెన్నైకి వచ్చాడు. ఆతడు సాధించిన విజయాలు తమిళనాడుతోపాటు యావత్‌దేశానికి కీర్తిని తెస్తాయి, ముమ్ముందుకూడా ఆతడు ఇదే ఆటతీరుతో అద్భుత విజయాలు సాధించాలని సిఎం స్టాలిన్ ట్వీట్‌చేసారు.

## చెస్ లిటిల్‌మాస్టర్ ప్రజ్ఞానందకు మహీంద్ర విద్యుత్ ఎస్‌యువి



**చెన్నై:** ఫిడే వరల్డ్‌కప్‌లో భారతగ్రాండ్ మాస్టర్ 18 ఏళ్లప్రజ్ఞానంద్ అద్భుత ప్రతిభ కనుచూపిన సంగతి తెలిసిందే. ఫైనల్స్‌లో ఓడినా ప్రపంచనంబర్ వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్‌ను ముప్పుతిప్పలు పెట్టి అందరినీ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే చదరంగం అభిమానులు పారిశ్రామిక వేత్త ఆనంద్‌మహీంద్ర ఆయన ఉత్పత్తిచేసే థార్ జీప్‌ను బహుమతిగా ఇవ్వాలంటూ విజ్ఞప్తులు పంపించారు. క్రీడల్లో మంచి ట్యాలెంట్ చూపించినవారికి మహీంద్ర స్పెషల్ ఎడిషన్ వాహనాలు ఇవ్వడం ఆనంద్‌కు అలవాటు. ప్రజ్ఞానందను చిన్నప్పటి నుంచి వారి తల్లితండ్రులు చదరంగంలో ఎంతోప్రోత్సహించారని,అందుకు ప్రతిగా మహీంద్ర ఎక్స్‌యువి400 ఈవీ గిఫ్ట్‌గా ఇవ్వాలని భావిస్తున్నట్లు మహీంద్ర ట్వీట్‌చేసారు. తన సూచనను పరిశీలించాలని కంపెనీకి చెందిన రాజేష్‌కు ట్యాగ్‌చేసారు. తక్షణమే స్పందించిన రాజేష్ ప్రజ్ఞానంద తల్లితండ్రులకు ఆల్ ఎలక్ట్రిక్ ఎస్యూవీ ఎక్స్‌యువి400 ప్రత్యేక ఎడిషన్ అందించనున్నట్లు తేలింది. మీరు అమేజింగ్ సార్ అంటూ నెటిజన్లు ఆనంద్‌మహీంద్రను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అలాగే ప్రజ్ఞానంద తల్లితండ్రులు నాగలక్ష్మి, రమేష్‌బాబులను గౌరవిస్తున్నట్లుఆనంద్ మహీంద్ర తెలిపారు. చెస్ ఆడటం వల్ల చిన్నపిల్లల్లో మేధస్సు ఎదుగుదలకు తోడ్పడుతుందని కూడా మహీంద్ర ట్వీట్‌చేసారు.


### ఆసియాకప్ ఆరంభ మ్యాచ్‌కు

# ప్రేక్షకులు కరవు!



**ముల్తాన్(పాక్):** ఆసియాకప్ 2023 ప్రారంభ మ్యాచ్ పాకిస్థాన్‌లోని ముల్తాన్‌లో జరుగుతోంది. పాక్‌నేపాల్‌జట్లమధ్య జరిగే ఈమ్యాచ్ కోసం భారీ సంఖ్యలో ఫ్యాన్స్ వస్తారని అంచనావేసారు. అయితే ప్రేక్షకులు లేక స్టేడియం వెలవెలబోయిందిఇ. బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌ఆఫ్రిది లాంటి లోకల్‌స్టార్లు ఉన్నా వారిని చూసేందుకు కూడా జనం స్టేడియంకు రాలేదు. 30వేల కెపాసిటీ ఉన్న స్టేడియంలో కేవలం వందలసంఖ్యలోనేప్రేక్షకులు కనిపించారు. మ్యాచ్‌కు భారీగా జనం వస్తారని పిసిబి పలువురు లోకల్ సెలబ్రిటీలతో ఓపెనింగ్ వేడుక కూడా నిర్వహించింది. కనీసం వారిని చూసేందుకుకూడా జనం రాలేదు. మెగా ఈవెంట్ ఆరంభ వేడుకలుకు స్థానిక జాతీయ జట్టు ఆడుతున్న మ్యాచ్‌చూసేందుకు జనం రాకపోవడంతో టోర్నీ నిర్వహించిన పీసిబిపై క్రికెట్‌ఫ్యాన్స్ నిప్పులు చెరిగారు. తమ దేశ స్టార్‌క్రికెటర్లు మ్యాచ్ ఆడుతున్నా జనాలను స్టేడియంకు రప్పించలేకపోయారని పిసిబిని ఛీకొడుతున్నారు. జింబాబ్వే లాంటి చిన్న స్టేడియంలో వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌జరిగితే స్టేడియానికి భారీగా జనం వచ్చాని గుర్తుచేస్తున్నారు. ఆసియాకప్ 2023 పాకిస్థాన్ లెగ్ అట్టర్‌ఫ్లాప్ అని సోషల్‌మీడియాలో నెటిజన్లు తెగ ట్రోల్‌చేసారు.

## గంటలోపే హాట్‌కేకుల్లా అమ్ముడైపోయిన భారత్ పాక్ మ్యాచ్ టికెట్లు




**న్యూఢిల్లీ:** చిరకాలప్రత్యర్థులుగా క్రికెట్‌లోకొనసాగుతున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.వచ్చే అక్టోబరు 14న అహ్మదాబాద్‌లోజరిగే ప్రపంచకప్ మ్యాచ్ టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. తొలి విడతగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన టికెట్లు అన్నీ కూడా గంటలోపే అమ్ముడయిపోయాయి. సాయంత్రం ఆరుగంటలకు బుక్‌మైషో వెబ్‌లో టికెట్ల అమ్మకాలుప్రారంభిస్తే 60 నిమిషాలకే సోల్డ్ ఔట్ అనే సందేశం వచ్చింది. సెప్టెంబరు మూడో తేదీ మరోసారి భారత్ పాక్ మ్యాచ్ టికెట్లను విక్రయిస్తారు. మాస్టర్‌కార్డు, క్రెడిట్, డెబిట్‌కార్డు ఉన్నవారికోసం మాత్రమే తొలివిడత టికెట్లు విక్రయించామని, మనిషికి రెండు టికెట్లే ఇచ్చామని, కానీ అమ్మకం వేగంగా ముగసిందని, సెప్టెంబరు 3న మరో సేల్ ఉంటుందని బిసిసిఐ అధికారులు తెలిపారు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ పాక్ మ్యాచ్ ఎంతో కీలకంగా మారుతోంది. భారత్‌పాక్ మ్యాచ్‌కు టికెట్‌ధర రూ.2వేలుగా ఉంటే గరిష్టంగా రూ.లక్షవరకూ ఉంది. ఆన్‌లైన్ టికెట్ల అమ్మకం పూర్తికాగానేఆఫ్‌లైన్‌లోకూడా టికెట్లు అమ్మకాలుంటాయి. కానీ ఇవి చాలా తక్కువగా ఉంటాయని వినికిడి. ఇపుడు లక్షరూపాయల టికెట్ అందుబాటులో ఉంది. ప్రెసిడెన్షియల్‌సూట్ లెవల్ ఫోర్ టికెట్లని వీటికి పేరు. ప్రీమియం సూట్స్ అయితే రిలయన్స్‌ఎండ్ బాక్స్ టికెట్‌ధర అయినా 75 వేలు ఉంటుంది.

## యూఎస్ ఓపెన్‌లో జకోవిచ్ బోణీ




**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ బోణీచేసాడు. ఏడాది తర్వాతయు ఎస్ ఓపెన్ బరిలోకి దిగిన రెండోసీడ్ జకోవిచ్ 6-0, 6-2, 6-3తో ఫ్రాన్స్‌కు చెందినముల్లర్‌ను ఓడించాడు. తొలి సెట్లో ఫ్రాన్స్ ఆటగాడికి ఒక్కగేమ్‌కూడా కోల్పో కుండా ఆడిన జకోవిచ్‌కు రెండుమూడు సెట్లలో కాస్తప్రతిఘటన వచ్చింది. అయినా జకోవిచ్ సులువుగా విజయంసాధించాడు. ఈ క్రమంలో జకోవిచ్ ఆరు ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టాడు. ఈ విజయంతో జకోవిచ్ మళ్లీ నంబర్‌వన్ ర్యాంకును కూడా సాధించుకోగలడు. కరోనా వ్యాక్సిన్ వేసుకోనని జకోవిచ్‌ను గత ఏడాది యుఎస్ ఓపెన్‌కు అనుమతించలేదు. ఈసారి ఆనిబంధనలు సడలించడంతో ఛాన్స్ వచ్చింది. రష్యా స్టార్ డానియల్ మెద్వెదేవ్ 6-1, 6-1, 6-0తో హంగేరికి చెందిన బలాజ్స్‌ను ఓడించాడు. ఓడోసీడ్ గ్రీస్ సిట్సిపాస్‌కూడా 6-2, 6-3, 6-4తేడాతో కెనడాకు చెందిన రోనిచ్‌పై విజయం సాధించాడు. నాలుగో సీడ్‌డెన్మార్క్ రూన్‌మాత్రం ఓటమి పాలయ్యాడు.స్పెయిన్‌కు చెందిన కార్‌బెల్లాస్ 6-3, 4-6, 6-3, 6-2తో రూన్‌కు షాకిచ్చాడు. అమెరికాకు చెందిన టియాఫో, ఫ్రాన్స్‌మనారియో, స్పెఇయన్ దేవిడోవిచ్, అమెరికాకు చెందిన ఫ్రిట్జ్‌లు కూడా ముందంజలో ఉన్నారు.

మహిళల సింగిల్స్‌లో ట్యూనీసియా స్టార్ ఆన్స్ జాబెర్ బోణీచేసింది. ఐదోసీడ్ జాబెర్ 7-5, 7-6 స్కోరతో కొలంబియాకు చెందిన కమిలా ఒసోరియోను ఓడించింది. తరమ్యాచ్‌ల్లో బౌల్టర్‌ను 6-4, 6-0 స్కోరతోఒ ఫ్రాన్స్‌కు చెందిన పారీ ఓటమి పాలయింది. ఆరోసీడ్ అమెరికా క్రీడాకారిణి కోకోగాఫ్ జర్మనీకి చెకందిన సిగ్మాండ్‌పై 3-6, 6-2, 6-4 స్కోకరతో విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో గాఫ్ ఏడు ఏస్‌లు సంధించి 34 విన్నర్లు కొట్టింది. డెన్మార్క్ వోజ్నియాకి, చెక్ క్రీడాకారిణి క్విటోవా, లాత్వియాకు చెందిన ఒస్టాపెంకోలు కూడా మందంజలో ఉన్నారు.

### ఆసియాకప్ రెండుమ్యాచ్‌లకు

## రాహుల్ దూరం

**బెంగళూరు:** వన్డేప్రపంచకప్‌కు ఎంపికయిన జట్టులో రాహుల్ ఆడే పరిస్థితులు లేవు. ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమస్యలు ఇప్పటికీజట్టును వెంటాడుతున్నాయి. వికెట్‌కీపర్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆసియాకప్‌లో తొలిరెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని ప్రధానకోచ్ రాహుల్‌రదవిడ్ వెల్లడించడం ఆందోళనను పెంచుతోంది. సెప్టెంబరు ఐదులోపు 15 మంది సభ్యుల ప్రపంచకప్ జట్టునుప్రకటించాలి. సెప్టెంబరు రెండున పాకిస్థాన్, నాలుగు ననేపాల్‌తో జబారత్ తలపడే మ్యాచ్‌లకు ఆతడు అందుబాటులో ఉండే వీలులేదు. సూపర్‌ఫోర్‌దశలోనే జట్టులోకి వస్తాడు. వారం రోజులు రాహుల్ మాతో ఉన్నాడని, బాగా ఆడుతున్నాడని, పురోగతి బాగానే ఉన్నా మొదటిదశ టోర్నీకి రాహుల్ అందుబాటులోకి రాలేదని



ద్రావిడ్‌చెప్పాడు. తొలి రెండుమ్యాచ్‌లు రాహుల్ ఆడబోడన్నాడు. ఎన్సీఏ పర్యవేక్షణలో రాహుల్ ఆటతీరు ఉంటుందన్నాడు. సెప్టెంబరునాలుగున మరోసారి సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సంకేతాలు మాత్రం సానుకూలంగా ఉన్నాయన్నాడు. రాహుల్‌గైర్హాజరీలో ఇషాన్‌కిషన్ వికెట్ కీపింగ్‌చేస్తాడు.సంజుశాంసన్ రిజర్వు ఆటగాడిగా జట్టుతో వెళతాడు. ప్రపంచకప్‌కు పోటీపడే అన్ని టీమ్‌లకు సెప్టెంబరు 27వరకూ జట్టులోమార్పులుచేసుకునే వీలుంది.ఇదిలా ఉంటే ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టులో నాలుగు,ఐదు స్థానాలను 18 నెలలక్రితమే నిర్ణయించామని రాహుల్‌ద్రవిడ్ చెప్పారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్;రిషబ్‌పంత్ ఊహించనివిధంగాజట్టుకు దూరం కావడంతో ఇతర ఆటగాళ్లతోప్రయోగాలుచేయడం అనివార్యమైందన్నాడు. ఎప్పటినుంచో ఆ స్థానాలు రాహుల్; శ్రేయస్, పంత్‌మధ్యనే ఉన్నాయని, వాటిలో ఎలాంటి అనుమానం లేదని ద్రవిడ్‌స్పష్టత ఇచ్చాడు.

## ఆ దేశానికి బియ్యం ఎగుమతులకు కేంద్రం ఓకే

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** భారత్-సింగపూర్ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేలా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆహార భద్రత అవసరాలను తీర్చేలా భారత్ నుంచి సింగపూర్‌కు బియ్యాన్ని ఎగుమతి చేసుకునేలా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుమతులు జారీచేసింది. భారత్, సింగపూర్ దేశాల మధ్య వ్యూహాత్మక ఒప్పందాలు, ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కొనసాగుతున్న సన్నిహిత సంబంధాల్ని దృష్టిలో పెట్టుకుని, ఆహార భద్రత అవసరాలకు అనుగుణంగా బియ్యం ఎగుమతిని అనుమతించాలని భారత్ నిర్ణయించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. ఆగస్టు 27న దేశీయంగా బియ్యం ధరల్ని అదుపులో ఉంచేలా ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 25 నుంచే ఈ సుంకం అమల్లోకి రాగా, ఈ యేడాది అక్టోబరు 16వరకు ఈ నిబంధన కొనసాగుతుందని పేర్కొంది. ప్రపంచంలోని బియ్యం ఎగుమతులలో భారత్ వాటా సుమారు 40శాతం. భారత్ నుంచి సుమారు 140దేశాలకు బియ్యం ఎగుమతి అవుతుంది. భారత్ తర్వాత అత్యధికంగా థాయిలాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా బియ్యం ఎగుమతి చేస్తున్నాయి. అయితే ఉత్తర భారతదేశంలో వరి పండించే రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడం, దేశంలోని మరి కొన్ని రాష్ట్రాల్లో వర్షాభావం



కారణంగా ఈ యేడాది వరి ఉత్పత్తి తగ్గనుందన్న అంచనాలున్నాయి. దాని వల్ల బియ్యం ధరలు పెరగకుండా ఉరుములేని పిడుగులా బాస్మతి బియ్యం మినహా మిగతా రకాల తెల్ల బియ్యం ఎగుమతుల్ని తక్షణమే నిషేధిస్తూ, 'ఆహారం, వినియోగదారుల వ్యవహారాల' మంత్రిత్వ శాఖ జులై 20న ఉత్తర్వులు జారీచేసింది. అమెరికాలో ఆసియా ప్రజల ప్రధాన ఆహారం బియ్యమే. ఎక్కువగా భారత్ నుంచే అక్కడకు ఎగుమతి అవుతుంది. బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆంక్షలతో అమెరికాలోని భారతీయులు అప్రమత్తమయ్యారు. దాంతో కొన్ని సూపర్ మార్కెట్లలో రైస్ బ్యాగ్‌లు కొద్ది నిమిషాలలోనే అమ్ముడు పోవడం, బియ్యం లభ్యం కాక పోవడంతో క్యూ లైన్‌లలో నిలబడి ఎదురుచూపులు చూస్తున్న ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## పాతికేళ్లలో 'రియాల్టీ' భారీ వృద్ధి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రస్తుతం దేశ జిడిపిలో రియల్ ఎస్టేట్ మార్కెట్ 7.3 శాతం వాటా కలిగి ఉండగా, 2047 నాటికి 15.5 శాతానికి చేరుకుంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నూరేళ్లకు అంటే 2047 నాటికి దేశ జిడిపి 33 లక్షల కోట్ల డాలర్ల నుంచి 40 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొంది. నివాస గృహాల మార్కెట్ 299 బిలియన్ డాలర్ల నుంచి 3.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని తెలిపింది. ఆఫీస్ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 40 బిలియన్ డాలర్ల నుంచి 473బిలియన్ డాలర్లకు, వేర్ హౌసింగ్ మార్కెట్ విలువ 2.9 బిలియన్ డాలర్ల నుంచి 34 బిలియన్ డాలర్లకు విస్తరిస్తుందని వెల్లడించింది. 2023 సంవత్సరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్లోకి ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు క్రితం



యేడాదితో పోలిస్తే 5శాతం పెరిగి 5.6 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేసింది. '2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా విస్తరించడానికి రియల్ ఎస్టేట్ రంగం చేదోడుగా నిలవనుంది. ఆర్థిక వ్యవస్థ ఎన్నో రెట్లు విస్తరించడంతో అది రియల్ ఎస్టేట్‌లోని అన్ని విభాగాల్లోనూ డిమాండ్‌కు ఊతమిస్తుంది. పెరుగుతున్న అవసరాలు, వినియోగానికి అనుగుణంగా ఎన్నో రెట్లు వృద్ధిని చూస్తుంది' అని కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థలో అనుకూల వాతావరణం, మౌలిక రంగ వృద్ధి ప్రణాళికలు ఇవన్నీ రియల్ ఎస్టేట్ రంగం వృద్ధికి దోహదపడతాయని కూడా తెలిపింది. 'వచ్చే 25 యేళ్లలో భారతఆర్థిక వ్యవస్థ, రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో రూపాంతరం చూడనున్నాం. అధికజనాభా, మెరుగైన వ్యాపారం పెట్టుబడుల వాతావరణం, తయారీ,ఇన్‌ఫ్రాకు ప్రభుత్వం నుంచి విధానపర మైన మద్దతు అనుకూలతలు అని కూడా తెలిపింది. 'కరోనా తర్వాత హౌసింగ్ రంగం మరింత బలంగా, ఆరోగ్యంగా మారింది. విక్రయాలు బలంగా నమోదవు తున్నాయి. ధరలు పెరగడమే కాకుండా, అదే సమయంలో విక్రయం కానీ యూనిట్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.

## టెక్స్‌టైల్ స్టార్టప్‌లకు కేంద్రం రూ.50లక్షల గ్రాంట్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రపంచంలో ఇండియాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే మ్యానుఫాక్చరింగ్ ఇండస్ట్రీని డెవలప్ చేసేందుకు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం అమలు చేస్తోంది. తాజాగా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో ఇన్నొవేషన్, డెవలప్‌మెంట్ లక్ష్యంగా కీలక చర్యలు తీసుకుంది. ఈ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లు, వ్యక్తులకు రూ.50 లక్షల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ అందించనున్నట్లు పేర్కొంది.

ఇందులో గ్రాంట్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అక్రాస్ యాస్పైరింగ్ఇన్నొవేటర్స్ ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ (జిఆర్‌ఇఎటి) పేరిట స్టార్టప్ గైడ్‌లైన్స్ పేర్కొంది. టెక్స్‌టైల్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అత్యాధునిక సాంకేతికతలు, ఉత్పత్తుల అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. జిఆర్‌ఇఎటి ఇనిషియేటివ్‌కి అధికారిక ఆమోదం లభించిందని జౌళి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ వెల్లడించారు. రాయల్టీలు లేదా ఈక్విటీ రిక్వైర్‌మెంట్స్ మాదిరిగా కాకుండా స్టార్టప్స్‌కు పూర్తి మద్దతు అందించడానికి ఈ ఇనిషియేటివ్‌ని రూపొందించినట్లు సక్సేనా చెప్పారు. ఐఐటిలు, ఎన్‌ఐటిలు టెక్స్‌టైల్స్ రీసెర్చ్ అసోసియేషన్‌లు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ వంటి ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూషన్‌లు ఈ కార్యక్రమంలో కీలకంగా పనిచేస్తాయి. ఈ ప్రోగ్రామ్‌కి అప్లై చేసుకునేందుకు త్వరలోనే ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. 100-150 స్టార్టప్‌లకు సహాయం చేసే లక్ష్యంతో జిఆర్‌ఇఎటి పనిచేస్తుంది. స్టార్టప్‌ల నిబద్ధతను నిర్ధారించడానికి, ఇంక్యుబేషన్ స్థాయి నుంచి కనీసం 10 శాతం పెట్టుబడిని తప్పనిసరిగా రెండు సమాన వాయిదాలుగా పెట్టుబి పెట్టాలని కూడా వెల్లడించారు. జిఆర్‌ఇఎటి పథకం ప్రధాన లక్ష్యం భారతదేశంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడం. ఇది సస్టైనబుల్ టెక్స్‌టైల్స్, అధిక పనితీరు గల ఫైబర్లు, స్మార్ట్ టెక్స్‌టైల్స్ వంటి ఇతర స్పెషలైజ్డ్ సెక్టార్స్‌ను కలిగి ఉంటుంది. సెలక్టెడ్ స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్ల మధ్య కొలాబరేషన్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ద్వారా ఒప్పందం జరుగుతుందని సక్సేనా వివరించారు.

## స్టాక్ సూచీలు చివర్లో లాభాల స్వీకరణ

**ముంబై, ఆగస్టు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు ఆఖరి గంటన్నర వరకు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 11 పాయింట్లు పెరిగి 65,087.25 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 4.80 పాయింట్లు పెరిగి 19,347.45 పాయింట్ల వద్ద నిలిచింది. జియోఫిన్, టాటా స్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. రూ.4వేల కోట్ల నిధు సమీకరణకు డైరెక్టర్ల కమిటీ అనుమతి లభించినట్లు ఇండియన్ బ్యాంకు తెలిపింది. దీంతో ఈ షేరు 2.54శాతం క్షీణించి రూ.381.80వద్ద నిలిచింది. టిటాగఢ్ రైల్‌సిస్టమ్స్ షేరు 1.91శాతం పెరిగి రూ.745.40 వద్ద నిలిచింది. జిఎస్‌టి ఇన్వాయిస్ ఆధారంగా త్వరితగతిన రుణాలు పొందేలా ఎంఎస్‌ఎంఇల కోసం పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రత్యేక యాప్‌ను లాంఛ్ చేసింది. బ్యాంకు షేరు ఇంట్రాడేలో ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి రూ.63.30 వద్ద నిలిచింది.

## వాణిజ్యం

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఆగస్టు 30:** బంగారం రేట్లు విరామం లేకుండా పెరుగుతూ పోతున్నాయి. దీంతో కనీసం కాసు బంగారం కొనుక్కోవాలనే సామాన్యుల కోరికలు ఆవిరైపోతున్నాయి. బుధవారం రిటైల్ మార్కెట్లో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.300 మేర పెరిగింది. దీంతో వివిధ నగరాల్లో మారిన ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 55,300, ముంబైలో రూ.55,000, ఢిల్లీలో రూ.55,150, కోల్‌కతాలో రూ.55,000, బెంగళూరులో రూ.55,000, కేరళలో రూ.55,000, వడోదరలో రూ.55,050, జైపూర్‌లో రూ.55,150, మధురైలో రూ.55,300, సూరత్‌లో రూ.55,050, నాసిక్‌లో రూ.55,030, వెల్లూరులో రూ.55,300గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో బుధవారం 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.330 మేర పెరిగింది. దీంతో దేశవ్యాప్తంగా రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో 60,330, ముంబైలో రూ.60,000, ఢిల్లీలో రూ.60,150, కోల్‌కతాలో రూ.60,000, బెంగళూరులో రూ.60,000, కేరళలో రూ.60,000, వడోదరలో రూ.60,050, జైపూర్‌లో రూ.60,150, మధురైలో రూ.60,330, సూరత్‌లో రూ.60,050, నాసిక్‌లో రూ.60,000, వెల్లూరులో రూ.60,300గా ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం 10 గ్రాములకు 22 క్యారెట్ల పసిడి రూ.55,000గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ రేటు ధర రూ.60,000 వద్ద ఉంది. వెండి ధర కిలోకి రూ.500 పెరిగి ఎపి, తెలంగాణలో రూ.80,700గా రిటైల్ విక్రయ ధరలు కొనసాగుతున్నాయి.

## అగ్ర రాజ్యాలతో పోలిస్తే భారత్ భేష్: ఆర్బీఐ రిపోర్టు

**ముంబై, ఆగస్టు 30:** పలు రంగాల్లో దేశం దినదినాభివృద్ధి చెందుతోంది. 77యేళ్ల స్వతంత్ర భారతావనిలో పెను మార్పులు సంభవించాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు టెక్నాలజీ, వైద్యం, ఎలక్ట్రికల్ సహా వివిధ రంగాలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. ఆయా రంగాల పనితీరుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల డేటా విడుదల చేసింది. అగ్రరాజ్యాలు పేరుగాంచిన దేశాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ఐటి, వ్యవసాయం సహా వివిధ విభాగాల్లో భారత్ ముందడుగు వేస్తోంది. ఎదురొస్తున్న అడ్డంకులను ధీటుగా ఎదుర్కొంటూ, పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా ఆటోమొబైల్, సెమీకండక్టర్, ఫార్మా, విమానయానం, టెలికం, సోలార్ రంగాల్లో ముందంజలో ఉంది. దేశంలో సుమారు 144 కోట్ల జనాభా ఉండగా, వారిలో 120 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. 114 కోట్ల మందికి సెల్‌ఫోన్స్ ఉన్నాయి. 65 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్స్ వాడుతున్నారు. ఈ విభాగాలకు సంబంధించి




గత దశాబ్దకాలంలో వచ్చిన గ్లోబలైజేషన్, కనెక్టివిటీ కారణంగా అంతర్జాతీయ విపణిలో ఇండియా ధీటుగా ముందడుగు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇతర విషయాలను పరిశీలిస్తే, ఇండియాలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇదే ట్రెండ్ మరో 50 యేళ్లు కొనసాగుతుందని ఆర్‌బిఐ అంచనా వేసింది. 25యేళ్లలోపు వారు 40శాతం పైగా ఉండగా, వృద్ధులు కేవలం 7శాతం మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. ఇక యుపిఐ వినియోగదారులు 30కోట్ల మంది ఉన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ యూజర్స్ 51 కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్స్ 3.5 కోట్ల మంది ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదించింది.

## రాబడి వనరులపై యువతకు 5 టిప్స్

**ముంబై, ఆగస్టు 30:** కాలం ఎంతో విలువైనది. సంపద సమకూర్చుకోవడంలో కాలం అన్నింటికంటే ముఖ్యమైనది. ఎందుకంటే ముందుగా పెట్టుబడులు ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో అది ఎక్కువ పిల్లలు పెట్టే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. 20ల్లో ప్రారంభిస్తే రెండు నుంచి మూడు దశాబ్దాల పాటు అవి గణనీయంగా వృద్ధి చెందడానికి వీలుంటుంది. ఉద్యోగం/కెరీర్ ఆరంభించిన వెంటనే ఆచరణలో పెట్టాల్సిన ఐదు డబ్బు చిట్కాలను ఎడెల్వీస్ సూచించింది. పెట్టుబడులు ప్రారంభించడమే లక్ష్యం కావాలి కానీ, రాబడులు కాదు. అంటే ఆ పెట్టుబడి ఎంతమేర పెరుగుతుంది, ఎన్ని రెట్లు అవుతుందన్న లెక్కలకు దూరంగా ఉండాలి. ఉద్యోగం మొదలుపెట్టిన రెండేళ్ల తర్వాత పొదుపు, మదుపు ఆరంభించడాన్ని చెడ్డ ఆలోచనగా ఆమె పేర్కొన్నారు. ముందుగా ఆరంభించడం వల్ల తర్వాత కాలంలో బలమైన నిర్ణయాలు తీసుకునే ఆర్థిక స్వేచ్ఛ ఏర్పడుతుంది. ఆలస్యం చేయడం వల్ల ఆ తర్వాత తొందరపాటు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటుంది. 20యేళ్ల ఆరంభంలో ఉన్న వారు అయినా 100 శాతం పెట్టుబడులు తీసుకెళ్లి ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయడం సరికాదు. అత్యవసరాల కోసం కొంత మొత్తాన్ని డెట్ రూపంలో ఇన్వెస్ట్ చేసుకోవాలి. ఇలా ఒకటికి మించి సాధనాలకు కేటాయింపులు చేయడాన్ని అస్సెట్ అలోకేషన్‌గా చెబుతారు. పెట్టుబడులు అనేవి సరళతరంగా ఉండాలి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపంలో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్, మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేసుకుంటూ వెళ్లాలి. ముందుగా పెట్టుబడులు ఆరంభించే వారు తమ లక్ష్యాలు, సూత్రాల గురించి పేపర్‌పై రాసుకోవాలి. ఎందులో ఇన్వెస్ట్ చేయాలి? ఎందుకు? అన్నది కూడా రాసుకోవాలి. అలాగే ఎందులో ఇన్వెస్ట్ చేయకూడదు? ఎందుకు అనే వివరాలు కూడా ఉండాలి. చెడు పనితీరు మధ్య తేడా తెలుసుకోవాలి. పొదుపు, మదుపు చేయడం ముఖ్యమే. అలాగే ఆ డబ్బుతో ఆనందించడం కూడా అవసరమే. నచ్చిన వాటి కోసం ఖర్చు పెట్టడం అవసరమే అంటున్నారు నిపుణులు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.